ఆంధ్రసచిత్రవారపత్రిక



కొత్త సీరియల్

సి. విమలా గణేశ్

12-18. సెప్టెంబర్, '86



గ్లూకోన్-డి సూపర్‌హీరో.
ఉక్క పోస్తూ అలుపు
పుట్టించే రోజున కూడా
ఉరకలు వేసే శక్తి.
Glaxo
Glucon-D®
Glucose-D
GL
High-grade, finely powdered glucose enriched with vitamin D and calcium phosphates.
200 GRAMS NET
GLAXO LABORATORIES (INDIA) LTD.
Dr. Annie Besant Road, Bombay 400 025, India
® Trade Mark
Maximum Price Rs.
Local Taxes Extra
LOT
MONTH
అసలైన, కొత్త, రంగురంగుల ప్యాక్ కోసం చూడండి.
అలుపు తెచ్చే వేసవి రోజున మీ అబ్బాయికి
కావలసింది గ్లూకోన్-డి: గ్లూకోజు, విటమిన్ డి,
కాల్షియం ఫాస్ఫేట్లు గల తక్షణ శక్తినిచ్చే పానీయం.
గ్లూకోన్-డిని పళ్లరసం, పాలు, టీ, కాఫీ,
లేదా నీళ్లలో కలిపారంటే కుటుంబం మొత్తానికి
ఒక ఉల్లాస పానీయంగా తయారైపోతుంది.
100, 200, 500 గ్రాముల ప్యాకులలో లభిస్తుంది.
గ్లాక్సో వారి గ్లూకోన్-డి.
గ్లూకోన్-డి (T)
సూపర్‌హీరో అమితంగా ఇష్టపడే శక్తినిచ్చే పానీయం.
GLL-2389



ఇతర్లు గుర్తించేలాంటి మెరుగైన వంటి చాయను షీలాకి సహజంగా, మృదువుగా సమకూర్చింది ఫెయిర్ అండ్ లవ్లీ... అదెలాగో చదవండి.


పెళ్లి కూతురయ్యేది ఒక్క రోజే, కాని భార్యగా వుండేది జీవితాంతం! ఇది అర్థం చేసుకునే, షీలా, పెళ్లయ్యాక కూడా ఫెయిర్ అండ్ లవ్లీ ప్రతి ఉదయం, రాత్రీ ఉపయోగిస్తూనే వుంది. ఎందుకంటే, వికసించిన వంటి చాయ అనే ఓ అమూల్య కానుకని షీలాకి ఇచ్చింది ఫెయిర్ అండ్ లవ్లీ—దాన్ని జీవితాంతం నేస్తంగా ఉంచుకోవాలని ఆమె కోరిక. పెళ్లయి ఎన్నో పౌర్ణమి రోజులు గడిచినా, మీ ఆయన ఇప్పటికీ హనీమూన్ మోహంలోనే మునిగి వుంటే, మీరు మాత్రం ఆ సౌందర్య నిధిని వదులుకుంటారా? షీలా లాగే మీరు కూడా 'తెల్లని వంటి చాయ' అనే కలని నిజం చేసుకోవచ్చు—ఫెయిర్ అండ్ లవ్లీతో.

ఓ ముఖ్యమైన వైజ్ఞానిక విజయం

ఫెయిర్ అండ్ లవ్లీ. మీ వంటికి సహజమైన రీతిలో మెరుగైన చాయ నివ్వడానికి దీనిలో వుంది ఓ సాటిలేని ఫార్ములా—ఇది ముఖ్యంగా రెండు విధాల పనిచేస్తుంది. ఒకటి, ఇది చర్మం అడుగున పనిచేసి శరీరం స్వతహాగా లోలోనే నల్లబడటాన్ని




ఫెయిర్ అండ్ లవ్లీ వాడక ముందు



ఫెయిర్ అండ్ లవ్లీ వాడిన తర్వాత

అరికడుతుంది— ఇంకే క్రీమూ చెయ్యలేని తీరులో.



రెండు, దీని డబల్ సన్‌స్క్రీన్ చర్మం, లోనికి చొచ్చుకుపోయి నల్లబరిచే సూర్య కిరణాల నుంచి చర్మాన్ని కాపాడుతుంది. అంచేత 6 నుంచి 8 వారాల్లో పైకొచ్చే కొత్తచర్మ పొరలు మరింత మెరుగైన చాయ కలిగి వుంటాయి. మీరు ఫెయిర్ అండ్ లవ్లీని నియమానుసారంగా రోజుకు రెండుసార్లు ఉపయోగిస్తూంటే, మీ వంటి చాయ ఎంతో అందంగా, మృదువుగా, తెల్లగా అలాగే నిలిచి వుండటం ఖాయం.

ఉపయోగించే పద్ధతి

ముఖం, మెడ, చేతులు కడుక్కున్నాక, వాటి మీద ఫెయిర్ అండ్ లవ్లీ క్రీము చుక్కచుక్కలుగా రాయండి. ఇప్పుడు వేళ్లను ఎగువకు రుద్దుతూ నెమ్మదిగా మాలిష్ చేయండి. ఫెయిర్ అండ్ లవ్లీ పనిచేయడం ప్రారంభించగానే మీకు కొద్దిగా జిమజిమలాడవచ్చు. భయపడకండి, అది తొందరగా తగ్గిపోతుంది.

సులభంగా లోనికి ఇంకుతుంది

ఫెయిర్ అండ్ లవ్లీ ఇంతకు ముందుకన్న ఇప్పుడు మృదువుగా, నేవళంగా ఉంటుంది. అది చర్మం అంతటా మరింత సమానంగా పరుచుకొని, మరింత సులభంగా లోనికి ఇంకుతుంది. త్వరలోనే ఆ తేడాని మీరు అనుభూతి చెందుతారు...కంటితో చూస్తారు కూడా! మీరు ఫెయిర్ అండ్ లవ్లీ గురించి ఇంకా ఏమైనా అడిగి తెలుసుకోవాలనుకుంటే, ఈ చిరునామాకు వ్రాయండి: శ్రీమతి కవితా కుమార్, ఫెయిర్ అండ్ లవ్లీ అడ్వయిజర్, పి.ఓ. బాక్స్ 758, బొంబాయి-400 021.

కొత్తదనంగంత మృదువైన

ఫెయిర్ అండ్ లవ్లీ
వంటి చాయ మెరుగుపరిచే క్రీమ్



వంటి చాయను మెరుగుపరుస్తుంది సహజంగా, మృదువుగా... ఇతర్లు గుర్తించేలాగ!

LINTAS FAL 51 2720 TL

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

పాలితులకి దూరమవుతున్న పాలకులు

ఒక సాయుధ సైనిక శిబిరంగాఉండవలసినటువంటి నగరం కాదు న్యూఢిల్లీ. ఇంతకుముందు నేను చెప్పినట్లు సిపాయిల తిరుగుబాటు సమయంలో ఉన్న వాటి కన్నా ఇప్పుడు ఎక్కువ ఆయుధాలే ఉండవచ్చు. కొత్త ఢిల్లీ నగరం ఇప్పుడు అన్నిరకాల ఆయుధాలతో నిండి ఉన్నది. అంతే కాకుండా ఎవరు దేనిని ఎక్కడికి తీసుకు వెళ్తున్నారో మాకు తెలియదు. సెమినార్‌లలో స్టెన్‌గన్స్, మంత్రుల కోసం వేచి ఉండే గదులలో తేలికరకం మెషీన్‌గన్స్ మాకు కనిపిస్తాయి. ఇంతవరకూ టాంక్‌లు కనిపించలేదు. కానీ ఏదో ఒకరోజు గురి పెట్టబడి ఉన్న పెద్ద గన్‌తో ఒక టాంక్ నడిబజార్లో నన్ను నిలవేసినా నేనేమీ ఆశ్చర్యపోను.

ప్రధానమంత్రి నివాసానికి దాదాపు 3 కిలో మీటర్ల దూరంలో నేను ఉంటున్నాను కాబట్టి నా భద్రత కేమీ ఢోకా లేదని మీరనుకోవచ్చు. శ్రీమతి గాంధీ హత్య జరిగిన మర్నాడు చెలరేగిన అల్లర్లలో మా ఇల్లు, నిజం చెప్పాలంటే మా వాడ అంతా వాటిలో చిక్కుకున్నది. అంతవరకూ నేను కూడా మీలాగే నా భద్రత కేమీ లోటు లేదనే అనుకునే వాడిని. ఆ అల్లర్లలో కనీసం ఓ డజను ఇళ్ళయినా నేలమట్టం అయి ఉంటాయి. అయితే ఎవరికీ ప్రాణహాని మాత్రం జరగలేదు. ఇప్పుడు మేమంతా ఒక మంచి రక్షణ ఉన్న సమాజానికి చెందిన వాళ్ళమే కానీ నేను మాత్రం అవేమీ పట్టించుకోను.

మీరు ఉదయం లేచి వార్తాపత్రిక అందుకోటానికి బయటికి వస్తే మొట్టమొదట మీకు కనిపించేది రోడ్డుకి అడ్డంగా నిలిపి ఉంచిన ఒక జీపు, అందులో కనీసం ముగ్గురు, తరచుగా అంతకన్నా ఎక్కువ మంది పోలీసులు మీ వైపు తుపాకి గురి పెట్టి ఉండటం. వాళ్ళు రాత్రి అంతా అక్కడే కాపలా కాస్తూ వచ్చే పోయే వారిని అదిలిస్తూ ఉండి ఉంటారు. అందువల్ల చాలా కొద్దిమంది మాత్రమే రాత్రిపూట బయట తిరిగే ధైర్యం చెయ్యగలరు. తర్వాత మీరు ఆఫీసుకి వెళ్ళేటప్పుడు మీ ముందు సాయుధులున్న ఒక జీపో, కారో తప్పకుండా ఉంటుంది. ఒక్కొక్కప్పుడు లోపల సాయుధులైన అంగరక్షకులు ఉన్న కార్లు కూడా ఉంటాయి. మాకు రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న అశోకా హాల్ వద్ద కూడా ఆయుధ పాణులైన పోలీసులు వచ్చేపోయే వారిపై తుపాకులు గురి పెట్టి ఉండటం అన్నది తప్పనిసరిగా కనిపించే మరో దృశ్యం. దానికి కొంచెం అవతల ప్రధానమంత్రి నివాసం ఉన్నది. అది సాయుధ శిబిరం కన్నా అట్టహాసంగా ఉంటుంది. ఒకప్పుడు సచివాలయానికి దక్షిణ ఢిల్లీని కలిపే ప్రధాన రహదారిగా ఉన్న ఆ మెయిన్ రోడ్డుకి సంబంధం లేకుండా ఉంటుంది. ఇప్పుడు ఆ రహదారి అన్నిరకాల రాకపోకలకి వీలు లేకుండా మూసి వేయబడింది. దానిని 40 లేదా 50 వాహనాలు కాపలా కాస్తూ ఉంటాయి. ఆ వాహనాలలో మోటారు సైకిళ్ళు, మారుతీ వాన్‌లు, జీపులు, ట్రక్కులు, కార్లు, ఒక అంబులెన్స్ కూడా ఉంటాయి. ప్రధానమంత్రి ఇంటిని మీరు చూడలేరు ఎందుకంటే దాని ముందు పెద్ద పెద్ద చెట్లు, చుట్టూ ఇనుప కంచె, దానిపై ముళ్ళతీగ ఉండటం వల్ల మెయిన్ రోడ్డు మీద నుంచి చూస్తే అది మీకు కనిపించదు. మీరు అటువైపు వెళ్ళినప్పుడల్లా ఒక విధమైన భీతిని కలిగించేలా ఉంటుంది ఆ వాతావరణం. నల్లటి దుస్తులు ధరించిన కమాండోలు కిందకీ పైకీ తిరుగుతూ ఉంటారు. ఒకప్పుడు శ్రీమతిగాంధీ నివాసం వద్ద కూడా ఇలాగే సాయుధులైన అంగరక్షకులు ఉండే వారు. కానీ కాపాడవలసిన వారే ఆమెని హత్య చేశారు.

మంత్రుల బంగళాలలో కూడా పరిస్థితులు ఇంతకంటే బాగా ఏమీలేవు. రాత్రింబగళ్ళు వాటిని సాయుధులైన వారు కాపలా కాస్తుంటారు. మంత్రుల ఇళ్ళగేట్లలో నించి ఒక సామాన్యుడు లోపలికి వెళ్ళటం కన్నా సూది బెజ్జంలో నుంచి ఒంటె దూరటం తేలిక అనవచ్చు. ప్రధాన మంత్రితో మాట్లాడే అవకాశం చివరికి అధికార పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులకి కూడా నెలల తరబడి లభించటం లేదని విన్నాను. దానికి కారణం ఆయనతో వారు నేరుగా మాట్లాడే వీలు లేక పోవటమే. నెహ్రూ హయాంలో వారికి అలాంటి వీలుండేది. కొంత వరకూ శ్రీమతిగాంధీ హయాంలో కూడా ఉండేదని చెప్పవచ్చు. ప్రధాన మంత్రిని చూడటానికి వారు రోజుల తరబడి, తరచు వారాల తరబడి వేచి ఉండాల్సి వస్తున్నది. నాకు తెలిసిన సహాయమంత్రి ఒకరు ఆయన శాఖకి సంబంధించిన ఎన్నో సమస్యలని గురించి ప్రధాన మంత్రితో మాట్లాడాలని మూడు నెలలుగా ప్రయత్నిస్తున్నా రాజీవ్ గాంధిని కలుసుకోటానికి ఆయనకి అవకాశం దొరకలేదు.

ఈ భద్రతా ఏర్పాట్లు, ఉద్రిక్తత పరిపాలనని అర్థరహితంగా చేస్తున్నాయి. పాలించే వారిని పాలితులకి నానాటికీ దూరం చేస్తూ ఉన్నాయి. ఇప్పుడు ఉన్న పరిస్థితిలో ఢిల్లీ ఒక అసహజమైనటువంటి నగరం. ప్రతి వర్గం ఇతరులతో సంబంధం లేకుండా జీవిస్తున్నది. సంబంధాలు పెంచుకునే అంశాలు కూడా దాదాపుగా లేవనే చెప్పవచ్చు. ఎంతో మంది సీనియర్ అధికారులు బస్సులలో ప్రయాణం చెయ్యరు. చేస్తే ఏమవుతుందో వారికి తెలుసు. చాలా మంది రైళ్ళలో, రోడ్డు మార్గం ద్వారా కూడా ప్రయాణం చెయ్యరు. ఒక ఊళ్ళో సమావేశానికి హాజరైన తర్వాత మరొక ఊరిలో సమావేశానికి వాళ్ళు విమానంలో వెళుతూ ఉంటారు. ఎప్పుడు ఎక్కడ ఉండేదీ తమకే తెలియనట్లు వాళ్ళు ఒక విమానాశ్రయం నించి మరో దానికి ప్రయాణం చేస్తూ ఉంటారు. మంత్రుల పరిస్థితి ఇంకా ఘోరంగా ఉన్నది. వాళ్ళు అరడజను మంది బృందంతో కలిసి సామాన్య మానవుడికి అందు బాటులో లేని విధంగా ప్రయాణాలు చేస్తూ ఉంటారు. ఇలా పాలకులకి పాలితులతో సంబంధం లేకుండా ఉన్నటువంటి దేశాలు చాలా కొద్దిగా ఉండి ఉంటాయి. స్వీడన్ ప్రధానమంత్రి కీ. శే. ఒలాఫ్ పాల్మె సినిమా చూసి నడిచి ఇంటికి తిరిగి వస్తూ ఉండగా చంపబడ్డారు. ఢిల్లీలోనే కాక మరెక్కడైనా మన సీనియర్ అధికారులు, మంత్రులు ఎక్కడికైనా నడిచి వెళ్ళారంటే ఆశ్చర్యం కలిగిస్తుంది. నాకు తెలిసిన మంత్రి ప్రక్కనే ఉన్న పొరుగింటి ఆయనని చూడటానికి కారుని ఉపయోగిస్తారు. ఇంగ్లాండులో అన్యూరిన్ బెవాన్ ఒక పుస్తకాన్ని ఆవిష్కరించేందుకు బస్సులో ఆ పుస్తకాల షాపుకి వెళ్ళటం నేను చూసాను. ఆ తర్వాత త్వరగా తమ అల్పాహారాన్ని ముగించు కోటానికి రోడ్డు దాటి ఒక హోటల్‌కి వెళ్ళి అక్కడ నుంచి పార్లమెంటుకి తిరిగి బస్సులో వెళ్ళారు. అప్పుడు ఆయన ఆరోగ్య శాఖామంత్రిగా ఉన్నారు.

సామాన్య ప్రజాజీవితంతో సంబంధం లేని విధంగా రాజీవ్ గాంధీ పరిపాలనా యంత్రాంగం దూరమై పోతున్న దంటే ఆశ్చర్య మేమీలేదు. దాని విధానాలు కొన్నిటిపై వస్తున్న విమర్శలు ఎలా ఉంటున్నా యన్నది కూడా ఊహించలేని విధంగా ఉన్నది. మెక్సికో నుంచి రాజీవ్ బృందం తిరిగి వస్తూ ఉండగా నేను ఆ రాత్రి ఒక క్లబ్‌లో కూర్చొని టి. వి. చూస్తున్నాను. ఆ విమానాన్ని మాస్కోకి మళ్ళించ వలసి వచ్చింది. అదే రాత్రి జనరల్ వైద్యని పూణెలో హత్య చేసారన్న వార్తతో నగరం అంతా దిగ్భ్రాంతిలో మునిగి ఉన్నది. టి. వి. తెరపై రాజీవ్ గాంధీకి సంబంధించిన వార్త రాగానే ఒక ముసలాయన లేచి వెళ్ళి ఆ టి. వి. ని కట్టేసాడు. అంతటితో ఆగకుండా అందరినీ ఉద్దేశించి "ఇక్కడ మనం ఈగల్లా చస్తూ ఉంటే ఆయన రష్యన్‌లని కలవ టానికి ఆదుర్దా పడుతున్నాడు!" అని పెద్దగా అరిచాడు. దేశాన్ని పరిపాలించే వారి గురించి రాజధానిలోని సామాన్యుని ఆలోచన ఎలా ఉన్నదో తెలుసుకోటానికి అది చాలు. □


Prem
సమృద్ధ పరిమళము
సరియైన ధరతో
ప్రేమ్ - తాజాతనము నందించు సబ్బు
"గులాబి మఱియు ఆకుపచ్చ రంగులలో లభించును"
జయలక్ష్మి
గుంటూరు వారి
తయారీ
Imageads-2106 Tel

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : (1938-1972)
12-18 సెప్టెంబర్, 1986
శ్రీ అక్షయ నామ సం. భాద్రపద శు. నవమి
సంపుటము 79 : సంచిక 2
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు. 2-50
పోస్టులో 6నెలల చందా	రు. 71.50
పోస్టులో 12నెలల చందా	రు. 143.00

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
నటి : అనూరాధ
(ఫొటో : పి. రవిచందర్)

కథలు :

పుత్రేషణ	... 16
నాన్నా! నన్ను క్షమించవూ?	... 29
చెలామణి	... 42
ఘటన	... 48
మహర్షి	... 58

సీరియల్ నవలలు:

పావని (ప్రారంభం!)	... 8
కరిగిన శిల	... 20
నిశ్శబ్ద సంగీతం	... 44
సంకెళ్ళెవరికి?	... 52

వ్యాసాలు, శీర్షికలు :

న్యాఢిల్లీలేఖ-4, ఉత్తరాలు-7, భైద్యనాథ్ ఆరోగ్యదీపిక -14, ధర్మపథం-18, ప్రశ్నావళి-26, శ్రీమారికాపుర లక్ష్మీ చెన్నకేశవస్వామి-27, సూపర్ హీరోయిన్ విజయశాంతి సమాధానాలు-33, సినిమా విశేషాలు-35, అభిమాన తారలపై అభిప్రాయం!-40, ఇ'వేమన' పద్యాలు-50, డాక్టర్ సలహాలు-55, , అవీ-ఇవీ-అన్నీ-61, వ్యక్తిగతం, వారఫలం-62, హైదరాబాద్ నోట్‌బుక్-64, సీక్రెట్ ఏజంట్ విక్రమ్-66.

ఉత్తరాలు

వ్యాసాలు

బ్యూటీక్వీన్ జయప్రద ముఖచిత్రంతో వెలువడిన మా పత్రిక ఎంతో ఆకర్షణీయంగా ఉంది. "నిషాలో కొట్టుకొని పోతున్న ఆక్స్‌ఫర్డ్" వ్యాసం విజ్ఞానదాయకంగా ఉంది. మంచి మంచి వ్యాసాలను ప్రచురిస్తున్న మీకు ధన్యవాదములు.

– కొండమూరి శ్యామ, గుత్తినదీవి

కథలు

అందాల తార జయప్రద ముఖచిత్రంతో వెలువడిన సంచికలోని ఎం. ఉమాలక్ష్మిగారి శ్వేతకథ, రాణీమాలిని గారి పరాత్పరుడి పెళ్ళి గోల కథలు చాల బాగున్నాయి. రచయిత్రులకు అభినందనలు.

– కస్తూరి అలివేలు మంగా పద్మావతి, చిట్టివలస

సీరియల్స్

కాకాని కమల గారి "జీవితం చేజారిందా?" సీరియల్ చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంది. రావి నూతల సువర్నాకన్నన్ గారి "కరిగిన శిల" మమ్మల్ని బాగా ఆకట్టుకొంది.

– దామోదర వరలక్ష్మి, చిట్టివలస

★ ★ ★

సూపర్ హీరోయిన్ విజయశాంతి ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాలా బాగుంది. కొత్తగా ప్రారంభించిన డాక్టర్ కొత్త రవీంద్ర బాబు గారి కొత్త సీరియల్ "సంకెళ్ళెవరికి?" ప్రారంభంలో నే మాకు బాగా నచ్చినది.

డాక్టర్ చోడాబత్తుల సత్యనారాయణ,
సరోజ, కుప్పనపూడి

విజయశాంతి ముఖచిత్రంలో వెలువడిన 8–14 ఆంధ్రసచిత్ర వారపత్రిక చాలా ఆకర్షనీయంగా ఉంది. సీరియల్స్ ఒకదాని కొకటి పోటీపడుతున్నాయి.

గరిగ నర్సయ్య, రామకృష్ణాపూర్,
ఆదిలాబాద్

★ ★ ★

"జీవితం చేజారిందా?" సీరియల్ చాల అద్భుతంగా వుంది. ప్రభాకర్ అహంభావం సీత సున్నిత మయిన మనస్తత్వం మమ్మల్నెంతో ఉత్సాహ పరుస్తున్నాయి. యింత చక్కని సీరియల్ అందిస్తున్న "కాకాని కమల" గారికి మా కృతజ్ఞతలు.

సరోజ, అమ్మపాలెం

★ ★ ★

విజయశాంతి ముఖ చిత్రంతో వెలువడిన వార పత్రిక చాలా ఆకర్షణీయంగా ఉంది. డాక్టర్ రవీంద్రబాబు రాసిన క్రొత్త సీరియల్ 'సంకెళ్ళెవరికి?' ప్రారంభంలో నే చాలా బాగుంది.


–నరసింహ కుమార్‌దాసు, ఇచ్ఛాపురము

విజ్ఞప్తి

ఈ సంవత్సరం శ్రీ దేవీ నవరాత్ర మహోత్సవాల సందర్భంగా శ్రీ సౌందర్యలహరి తాత్పర్య సహితంగా 9 వేల ప్రతులూ, కార్తీకమాస సందర్భంగా శ్రీ శివానందలహరి తాత్పర్య సహితంగా 11 వేల ప్రతులూ ప్రచురించి పార్వతీ పరమేశ్వర భక్తులకు అందజేయ నిశ్చయించినట్లు జ్ఞాన మహాయజ్ఞ కేంద్ర నిర్వాహకులు శ్రీ పురాణపండ రాధాకృష్ణమూర్తిగారు తెలియజేస్తున్నారు. ఈ ప్రచురణ నిమిత్తం సుమారు, రు 25,000–00 వ్యయం కాగలదనీ, శ్రీమంతులైన ఉదారులు వివరాలకై వ్రాసి తెలిసికోవచ్చు. ఈ మహోద్యమానికి రు. 10–00 నుండి విరాళాలు అందజేయవచ్చు.

వివరాలకు – పురాణపండ రాధాకృష్ణమూర్తి,
జ్ఞానమహాయజ్ఞ కేంద్రం,
రాజమండ్రి –4.

అనే చిరునామాకి రాయవచ్చు. ☐



సాహసి

—సి. విమలా గణేశ్


అది యూనివర్శిటీ కేంపస్.

అనేక రకాలయిన విద్యాబోధనలు జరుపుతున్నారక్కడ. ఆంధ్రదేశంలోనే ప్రముఖ ఎడ్యుకేషనల్ సెంటరు కావడంతో అనేక రకాలయిన చదువులు కొనసాగుతున్నాయా విశ్వవిద్యాలయంలో.

ఇప్పుడు మనకు కావలసినది ఎం. ఎస్. సి. చదువుతున్న సెక్షన్ గురించి.

ఆ సెక్షనులో కూడా అనేకమంది చదువుతున్నా మనకు కావలసిన వ్యక్తులను గురించి వివరంగా చెప్పాలి.

అందులో ప్రథమంగా గుర్తింపుకు వచ్చిన వ్యక్తి విజయ్. అతని పేరుకు తగ్గట్టుగానే కొన్ని విషయాలలో విజయాన్ని సాధించాడు.



కొత్త సీరియల్ ప్రారంభం!



ముఖ్యంగా చదువు విషయంలో ఆ యూనివర్శిటి ఫస్టుగా గోల్డు మెడల్ విద్యార్థిగా నిలిచి, ప్రొఫెసర్ దగ్గర నుండి రిసెర్చి స్కాలర్ వరకూ అనేక ప్రముఖుల మన్ననలను అందుకోగలిగాడు. ఇంత విజయాన్ని సాధించిన విజయ్‌ని తన జనన విషయంలో మాత్రం విధి ఘోరంగా దెబ్బ తీసింది. లక్షల కొలది ఆస్తి ఉన్న దంపతులకు లేకలేక కలిగిన గారాల సంతతి ఈ విజయ్. విధి వికటంగా నవ్వి విషం కక్కటంతో లేకలేక కలిగిన గారాల సంతతి విజయ్ అనాధగా లక్షల ఆస్తితో మేనమామ నరహరి చేజిక్కాడు. ఆస్తితో పాటు తన భావాలను ఆనందంగా పెంచుకోసాగాడు నరహరి. తన మేనల్లుడి చదువు పూర్తి కాగానే తనకురూపి కూతురు లతను విజయ్ కిచ్చి వివాహం జరిపించి ఆస్తినీ, అల్లుడినీ సొంతం చేసుకోవాలనే ఆరాటం తొందర చేస్తున్నా సమయం కోసం క్షణమొక యుగంగా వేచి ఉన్నాడు.

ఇక రెండవ స్థానాని కొస్తే అది అందాల రాసి యూనివర్శిటి బ్యూటి పావనికి చెందుతుంది. పావని అందం సామాన్యమయినది కాదు. ఒకసారి చూస్తే విచక్షణా జ్ఞానాన్ని మరచి మరోసారి చూడాలనిపించే అందం ఆమెది. ఆమె అందానికి మైమరచి ప్రేమలేఖలు వ్రాసిన అనేక ప్రముఖ చక్రవర్తుల లేఖలు ప్రొఫెసర్ చేతులు చేరగా యూనివర్శిటి మారిన విషయం చాల మందికి తెలుసు. అందుకే కోరికలకు బలంగా సమాధి కట్టి రసిక రాజులు నాలుక ఊరిస్తూ చూడడం తప్ప ఏమి చేయలేని నిస్సహాయులుగా నిలబడ్డారు. ఇక మార్కుల విషయానికి వస్తే ఫస్టుక్లాసు విద్యార్థినిగా మిగిలింది. ఇంత

అందచందాల నిచ్చిన భగవంతుడు ఆమెకూ ఓ అన్యాయం చేశాడు. తల్లిలేని పావని సవతి తల్లి ఆదుపాజ్ఞలలో పెరుగుతూ పని పాటల్లో కూడా ప్రావీణ్యం సంపాదించింది. పావన్ని చదివించటం సవతి తల్లికి ఇష్టం లేకపోయినా, నయాపైసా ఖర్చు తనకు లేకుండా స్కాలర్‌షిప్‌తో చదువుతోంది. భవిష్యత్తులో మంచి ఉద్యోగం వస్తే ఆ వచ్చే జీతంతో తన బిడ్డలకు బంగారు భవిష్యత్ నిర్మించాలనే ఆలోచన సంతోషం నింపగా పావని చదువుకు ఆమె కోరిక వారధిగా నిలిచింది.

ఇక మూడవ వ్యక్తి దగ్గర కొస్తే అది ఆంగ్లో ఇండియన్ రోజీకి

పావని

చెందుతుంది. రోజీ తెలుగు అందంగా మాట్లాడినా మధ్య మధ్య ఇంగ్లీషు పదాలనే ఎక్కువగా ఉపయోగిస్తుంది. అంతేకాక రోజీ అతి ఆధునికంగా అలంకరణ చేసుకుని చాల సెక్సీగా వస్తుంది. ఒక్క తమ డిపార్ట్‌మెంటే కాక దాదాపు యూనివర్శిటీలోని రసిక రాజులంతా రోజీ రాక కోసం వళ్ళంతా కళ్ళు చేసుకుని పడిగాపులు పడని రోజుండదు; ఎప్పుడూ చిరునవ్వు చిందిస్తూ అందంగా మాట్లాడుతుండే తప్ప ఎవరి వైపు కోపంగా చూడదు. రోజీ గారక్టరు గురించి పుకార్లు తప్ప డెఫినిట్‌గా ఎవరికీ ఏదీ తెలియదు. ఎవరు లిఫ్టు ఇస్తానన్నా చిరునవ్వు చిందిస్తూ స్కూటరు ఎక్కేస్తుంది. ఇక మార్కుల విషయానికి వస్తే ఫస్టుక్లాసు విద్యార్థిని.

మనం నాలుగో వ్యక్తి దగ్గర కొస్తే ఆ స్థానం దినేష్ కొస్తుంది. దినేష్ పుట్టుక రీత్యా బెంగాలీ, అతని బాల్యం నుంచి తల్లిదండ్రులు ఆంధ్రదేశంలో సెటిల్ కావడంతో తెలుగు అనర్గళంగా మాట్లాడగలడు. అతని తండ్రికి పొలిటికల్ లెవెల్లో మంచి పలుకుబడి ఉంది. కాబట్టే బి. ఎస్. సి. థార్డుక్లాసులో పాసయినా ఎం. ఎస్. సి. సీటు సంపాదించగలిగాడు, దినేష్ చాల మంచి స్వభావం కలవాడు. కష్టాలలో ఆదుకునే విశాల హృదయం కలవాడు.

ఇక అయిదవ వ్యక్తి దగ్గర కొస్తే ఆ స్థానం సంపాదించుకున్న వ్యక్తి మదన్. మదన్ గొప్ప అందగాడు కాకపోయినా అతని దృష్టిలో తానో గొప్ప అందగాడనని, సినిమా హీరోలంతా తన ముందు ఎందుకూ పనికిరారని భావన. అతి కృత్రిమ అలంకారంతో పాటు రకరకాల డ్రస్సులతో స్కూటర్లో వచ్చేవాడు యూనివర్శిటీకి. అన్ని విషయాలలోను అంత అడ్వాన్సుగా ఉన్న మదన్ చదువు విషయంలో మాత్రం చాలా వెనుకబడి ఉంటాడు. అతని నాలెడ్జి చూస్తే అతనికి ఎం. యస్. సి. సీటు ఎలా వచ్చిందో ఎవరికీ అర్థం కాని విషయంగా నిలిచింది. కేవలం తన ఆకర్షణతో ఆడ పిల్లలను లోబర్చుకోవాలనే ఉద్దేశంతోనే క్లాసులకు అటెండ్ అవుతున్నాడా అనే ఆలోచన వలపురి మనసులో తళుక్కున మెరిసింది అనేకసార్లు.

ఇక ఆరవ వాడు, చివరివాడు ఆనందరావు. పేరుకు తగ్గ స్వభావం అతనిది. ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ ఉంటాడు. గుండెల్లో నిండుగా అగ్ని దహించి వేస్తున్నా ఆ బాధను కొంచెమయినా పైకి కన్పించనివ్వని స్వభావం అతనిది. నవ్వుతూ నవ్విస్తూనే కాలాన్ని అందంగా గడిపేస్తున్నాడు ఆనందరావు.

ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులున్న ఆ జూ ఆలజీ డిపార్ట్‌మెంటులో వీరు మాత్రమే మనకు ముఖ్యం, మిగిలిన వారి గురించి మనకంతగా అవసరముండదు.

మన యూనివర్శిటీ స్టూడెంట్ అపర అందగాడు మదనుడు పౌర్ణమి నాటి చంద్రుని వలె ఆశ అధికం కాగా అతనికి కాలేజి బ్యూటీ పావని మీద కోరిక అధికం అయింది. కోరిక భయాన్ని జయించింది. అతనిలో దినదిన ప్రవర్ధమానమౌతున్న కోరికకు సమాధి కట్టలేకపోయాడు. ఏమయినా, వరవా లేదనే ధైర్యం అతని వెన్ను తట్టింది. అంతే. అతనిలోని ఆశ మెరుపులా మెరిసింది. తన భావాలన్ని కావ్యరూపంలో పెట్టి ఉత్తరాన్ని నానా కష్టపడి పావనికి అందచేసి ఆనందంగా గాలి పీల్చుకోలేదు. మనసులో ఏ మూలనుంచో భయం ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా, భయాన్ని కాస్త అదుపులో పెట్టుకుని మనసులో తోచిన ప్రతి దైవానికి తన కోర్కె నెరవేర్చమని మొక్కుకున్నాడు. అతని అదృష్టమో, దురదృష్టమో ఉత్తరం అందుకున్న పావని చివరి వరకు చదివింది. ఆమె ముఖంలో ఇదివరకటిలా ఎలాంటి కోపమూ ఉద్రిక్త రూపం దాల్చలేదు. దానికి కారణం ఆమె మనసులో అతనికో ప్రత్యేక స్థానం ఉండి మాత్రం కాదు. ఇది వరలో తన మూలంగా యూనివర్శిటీ వదలి మధ్యలో చదువు నాశనం కాగా, ఎందరో వెళ్ళిపోవడం పావని మనసును అధిక గాయం చేసింది. అదంతా ఒక్కసారిగా కళ్ళ ముందు నిలవగా కోపాన్ని శాంతం జయించింది. మంచితనంతో అతన్ని దారికి తేవాలనే ధైర్యం వెన్ను తట్టింది. అంతే. నిండు క్లాసులో పావని మదన్ని చూసి చిరునవ్వు నవ్వింది. చూస్తున్న మదన్‌కి అది నిజమా? కలా? అనే అనుమానం భూతంలా భయపెట్టినా తన కళ్ళు చెప్తున్న సౌఖ్యం కాదనలేక మనసులో దీపావళి నిండుగా నాట్యం చేసింది. కట్టు తప్పిన హృదయం ఏవేవో ఊహలతో పరుగులు తీసింది లేడిలా. ఆ యూనివర్శిటీ కంతటికి తానే రాజయినట్లు మిగిలిన వారంతా తన బానిస లయినట్లు భావం ఏర్పడింది మనసులో. పావని చిరునవ్వు, అందచందాలు అతన్ని నిద్ర పోనివ్వలేదు. ఆ అందంతో ఆటాడుకోవాలి. ఆమెను తన సొంతం చేసుకోవాలి, ఆ ఆలోచన రాగానే, తన కదివరకే పెళ్ళయిన సంగతి జ్ఞాపకం రాగా ఆ ... కాస్త చిరాకు. రిలీఫ్. వెర్రిది, అంతే. పెళ్ళి ప్రసక్తే లేదు. పావని తనకో ఆటవస్తువు. అంతే, అనుకొని నిండుగా నవ్వుకున్నాడు.

సినిమా హీరోల కన్నా అందగాడిననుకొనే మదన్ ఇప్పుడు మన్మధుడు తానే అయినట్లు, పావని అందానికంతా గుత్తాధికారి తానే అయినట్లు ప్రవర్తించసాగాడు. మంచిగా అతన్ని తీర్చిదిద్దాలనే పావని అతనితో స్నేహం ప్రారంభించింది.

"పావనీ మిమ్మల్నే" సెంటు వాసన గుబాళింపుతో పిలిచాడు మదన్.

"ఏమిటి?" మరో వైపుకు చూస్తూ అంది.

"జగదాంబలో మంచి సినిమా వచ్చింది."

"వస్తే?"

"అబ్బే! ఏంలేదు. వెళదామా అని."

"నేను దేనికి? వెళ్ళి రండి."

"ఏం, నాతో రాకూడదా?"

"ఇక్కడ మనం విద్యార్థులం."

"ఆ విషయం తెలుసు, స్నేహితులుగా వెళ్ళకూడదా?"

"చూడు మదన్. నువ్వు యూనివర్శిటీకి వచ్చేది చదువు పూర్తి చేసి, ఉద్యోగం చేసి కుటుంబాన్ని పోషించటానికేనా?"

"ఎందుకొచ్చింది అనుమానం?"

"రాదా మరి."

"ఎందుకో?"

"ఇలా సినిమాలకు షికార్లకు వెళితే ఎలా?"

"అంటే ఓ మూడు గంటలు సినిమా చూస్తే చదువు పాడౌతుందా?"

"అనేది అనేది. అంతేకాదు. బహుశా మీ మీద బాధ్యతలు అంతగా లేవనుకుంటాను. ఉంటే చదువుపై మీకంత దృష్టి ఉన్నట్లు నాకేం కన్పించలేదు. నాకు చాలా బరువు – బాధ్యతలున్నాయి. క్లాసు రావాలి. మంచి ఉద్యోగం వచ్చే అన్ని మార్కులు రావాలి."

"నీకు ఆ భయమేం వద్దు. తప్పక రాగలవు."

"ఏమిటో నమ్మకం."

"నమ్మకం కాదు, పచ్చి నిజం."

"మీరు ప్రొఫెసర్ కాదుగా."

"అయితే యూనివర్శిటీ ఫస్టు మీరే అయి ఉండేవారు."

"అందుకే కాలేదు," చక్కగా నవ్వింది. అబ్బా ఆ నవ్వు చూస్తే తన్ను తాను మైమరచిపోతాడు. ఇంకా ఎన్నాళ్ళీ నిరీక్షణ. ఇంతవరకు ఆమె మృదువయిన చేయి తాను తాకనే లేదు. మనసులోనే సతమతం కాసాగాడు.

"పావనీ నీతో ఓ విషయం చెప్పాలి."

"త్వరగా చెప్పు మదన్. చాలా టయిం అయింది."

"నేను....."

"నువ్వు."

"నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను." విన్న పావని అపర కాళి కాలేదు. కోపంతో ముఖం ఎరుపెక్కలేదు. చిన్నగా నవ్వింది.

"ప్రేమించి ఏం చేస్తావ్?" అతని ముఖంలోకి అదోలా చూసింది.

"అందేం ప్రశ్న పెళ్ళి చేసుకుంటా."

"అలాగా. మరి ముందు భార్యనేం చేస్తావు?" పావని నోట నించి వచ్చిన ఈ మాట విన్న మదన్ ఆశ్చర్య పోయాడు. "తనకు పెళ్ళయినట్లు ఎవరికీ తెలియదే! ఈమె కెలా తెలిసింది?" ఆశ్చర్యంగా చూశాడు.

"నాకెలా తెలుసని ఆశ్చర్య పోతున్నావా మదన్? నాకన్ని తెలుసు మదన్! అసలు విషయం నీకు తెలుసా?"

ఏమిటన్నట్టు చూశాడు.

"నా మూలంగా ఎందరో యూనివర్శిటీ వదలి వెళ్ళిపోవలసిన పరిస్థితి ఏర్పడింది. అది నా మనసును ఎంతగానో గాయ పర్చింది. ఈ చదువు వల్ల మీరు గొప్పవారు అయినా, కాకపోయినా, నా మూలంగా యూనివర్శిటీ వదిలి వెళ్ళడం ఇష్టంలేక మంచితనంతో మిమ్మల్ని ఎలాగయినా దారికి తేగలననే నమ్మకంతో మీకో చెల్లెలిలా స్నేహం చేశాను. అంతేకాని మరో ఉద్దేశం నాలో లేదు. రాదు."

"పావనీ!" అయోమయంగా చూశాడు.

"మదన్! దయచేసి మీ మనసును మీరే మోసం చేసుకోకండి. అన్నెం పుణ్యం ఎరుగని మీ భార్యకు అన్యాయం చేయకండి. జీవితంలో మంచి మార్గంలో నడవడానికి ప్రయత్నించండి. మీతో చదివే స్త్రీలు, బయట స్త్రీలు మీ తోబుట్టువులుగా భావించండి" అంటూనే లేబ్ నుంచి బైటకు నడచింది. వింటున్న మదన్ ముఖం సంధ్యా సమయపు భానుని రూపు దాల్చింది. అతని మనసు కోపంతో, ప్రతీకార వాంఛతో మూలిగింది. పళ్ళు పటపట లాడాయి.

* * * *

కాలేజిలో ఎక్కడ చూసినా రకరకాల పుకార్లు బయలు దేరాయి. పావని ముఖంలోకి అందరూ గుచ్చి గుచ్చి చూశారు. యూనివర్శిటీ గుప్పు మంది. ఎక్కడ చూసినా పావనికి, మదనుకు పరిచయం గురించి చాల అసహ ధోరణిలో మాట్లాడు కుంటున్నారు. క్లాసులో వారిద్దరి బొమ్మలూ బోర్డుపై నిలిచాయి. కళ్ళార చూసిన పావని కాళికయింది. తోక తొక్కిన తాచులా లేచింది. ముఖం అస్తమించే సూర్యుడిలా మెరిసింది. కన్నులలో బాధ కన్నీటి పొరగా నిలిచింది. ఆడదానిలో ఉండవలసిన కనీస సహనం, ఓర్పు నశించాయి. అందమయిన భావాలు ప్రకటిస్తూ చిరునవ్వు పెదాలపై చిందిస్తూ హీరో ఫోజులో స్కూటర్ దిగాడు మదన్. వెనుకా ముందూ ఆలోచించని పావని అతన్ని సమీపించింది. అనుకోని విధంగా అందరి కళ్ళూ అతని వైపే తిరిగాయి. మనసు కీడు శంకించినా భావం కన్పించకుండా....

"హలో పావని" అన్నాడు మదన్.

"మదన్ నీకు అక్కా చెల్లెళ్ళు లేరా?" సూటి ప్రశ్న.

"అంటే!"

"సరిఅయిన సమాధానం కావాలి!"

"ఏ విషయంలో ?" వ్యంగ్యం గోచరించింది.

"నీకు అక్కా చెల్లెళ్ళు లేరా?" మళ్ళీ అదే ప్రశ్న.

"ఉంటే?" తలబిరుసు సమాధానం.

"వాళ్ళని ఎవరయినా అల్లరి పెడితే ఏం చేస్తావు?"

"పిచ్చి ప్రశ్న!"

"ఏది పిచ్చి ప్రశ్న?" అదోలా చూసింది.

"నువ్వడిగింది."

"ఎందుకని?"

"వాళ్ళని ఎవరూ అల్లరి చెయ్యరు. చెయ్యలేరు."

"ఎందుకా ధైర్యం?"

"వాళ్ళ ప్రవర్తన చాలా గొప్పది"

"ప్రవర్తన గొప్పదయినంత మాత్రాన మేడి పండులాంటి చీడ పురుగులు అంత సులభంగా వదలుతారా?" కాస్త కోపం ఎక్కువయింది.

"మంచివాళ్ళ జోలికి ఎవరూ పోరు. కాలే నిప్పును చూస్తూ ఎవరూ పట్టుకోరు" కేర్లెస్‌గా అన్నాడు మదన్.

"అలాగా. మరి నా విషయంలో నువ్వెందు కింత అల్లరి చేశావ్?"

"నేనా?"

"మరి నేనా?"

"అల్లరా. నాకేం తెలియదే? అయినా, నిప్పు నువ్వయితే భయపడవలసిన అవసర మేముంది?"

"నేను ఉప్పో - కర్పూరమో, నిప్పో- బొగ్గో నీకు బాగా తెలుసు!" అతని ముఖంలోకి తీక్షణంగా చూసింది. ఆ చూపు మదన్ మనసులో కాస్త భయాన్ని చోటు చేసుకునేలా చేసింది.

"ఉప్పు- కర్పూరం డెఫినిషన్ బాగుంది" చిన్నగా నవ్వుతూ అన్నాడు.

"అంతేకాదు. గాడిదకు కర్పూరం వాసన కూడా తెలియదు." తీక్షణంగా చూస్తూ అంది.

"అంటే నేను గాడిదనా?"

"అంతకంటె తక్కువే అంటాను. ఆ గాడిదే నయం. అనవసరంగా ఎవరి జోలికీ పోదు."

"పావనీ! హద్దు మీరుతున్నావ్!"

"అదే నేనూ చెపుతున్నా. అనవసరంగా నాతో చెప్పు దెబ్బలు తినకు. చేసిన తప్పు ఒప్పుకో."

"తప్పు- చెప్పుదెబ్బ. ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా?"


"ఆ బాగా తెలుసు. చదువూ సంధ్యారాని బడుద్దాయితో. పోకిరి వేషాలేసే దరిద్రుడితో. ఆడపిల్లల్ని అల్లరిపెట్టే నీచుడితో."

"ఏం కూశావ్?" మదన్ చేయి పైకి లేచింది.

"నోర్ముయ్!" అంటూ చెప్పు విప్పింది పావని. పరిస్థితి తీవ్ర రూపం దాల్చకముందే, విజయ్ సమీపించి ఇద్దర్ని బలంగా ఆపాడు.

"పావనీ ఏమిటా తొందరపాటు?"

గడుసులోకం —బాబు



పావని

"తొందరపాటు కాదండి. ఇతను చేసిన దానికి తలవంచవలసి వచ్చింది" ఆమె కన్నులలో నీరు నిండింది.

"ఏదో పొరపాటు జరిగినంత మాత్రాన నిన్ను ఎవరూ చిన్నచూపుభావంతో చూడరు. అలా చూశారు అంటే అల్పులనే చెప్పాలి. నీ గురించి అందరికీ బాగా తెలుసు. నువ్వే బాధపడవలసిన అవసరం, అగాయిత్యం లేదు. రాదు" దృఢంగా పలికాడు విజయ్.

"నన్నే అవమాన పరచి చెప్పు విప్పావు కదూ. చూడు నిన్నేం చేస్తానో" అంటూ చరచరా స్కూటర్ ఎక్కి వెళ్ళిపోయిన మదన్ మళ్ళీ యూనివర్శిటీ గడప తొక్కలేదు. క్లాసులో అడుగు పెట్టలేదు.

* * * *

ప్రొఫెసర్ క్లాసుకు అందరూ అటెండ్ అవుతారు. దానికి ప్రత్యేక కారణం విద్యార్థినీ విద్యార్థుల జీవితాలు వారి చేతిలో ఉన్నాయి గనుక. రిసెర్చి స్కాలర్సు క్లాసులకు చాల మంది రారు. ఆడపిల్లలు మాత్రం దాదాపు అన్ని క్లాసులకు అటెండ్‌కాక మానరు. ఆ రోజు ఉదయం అనుకోని విధంగా ఓ క్లాసు కాన్సిల్ అయింది. దాదాపు అందరూ కేంటిన్‌కు, లైబ్రరీకి, మరి కొందరు యూనివర్శిటీ చుట్టి రావటంలో మునిగి తేలుతున్నారు. పావని మనసు మాత్రం ఎటూ వెళ్ళటం లేదు. మన్ను తిన్న పాములా ఏదో ఆలోచన. మదన్ తన్ను చేసిన అల్లరి అంత త్వరగా మర్చిపోలేక పోతోంది. తప్పుచేయక పోయినా చేసిన దానిలా తలవంచుకోవలసి వచ్చింది. లైబ్రరీకి వెళ్ళ బుద్ధి కాలేదు. రోజీ కేంటినుకు రమ్మని పిలిస్తే వెళ్ళ లేదు. నెమ్మదిగా నడుస్తూ యూనివర్శిటీ గార్డెన్ సమీపించింది. ఎండ బాగా వేస్తోంది. సాయంత్రం సమయంలో గార్డెన్ చాలా అందంగా కన్పిస్తుంది. రకరకాల పూల చెట్లతో వింత వింత పరిమళాలు విరజల్లుతుంది. చెట్ల నీడలో కూర్చుని కొందరు దీక్షగా చదువు కుంటున్నారు. మరి కొందరు కబుర్లు చెప్పుకుంటున్నారు. పావని నెమ్మదిగా వెళ్ళి ఓ చెట్టు నీడన ఏకాంతంగా కూర్చుంది. మనసు పుస్తకం మీదకు పోలేదు. అంత ఎండలో నూ తుమ్మెద మకరందం పీలుస్తూ అందమయిన బంతి పువ్వుమీద నిలిచింది. చిన్నగా నవ్వుకుంది పావని. ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి.


"హలో పావనీ మీరిక్కడున్నారా?" విజయ్ దగ్గరగా కూర్చుంటూ అన్నాడు.

చిరునవ్వు నవ్వింది. ఆ నవ్వులో మునుపటి అందం కన్పించలేదు విజయ్‌కి.

"మీ కోసం అన్నిచోట్లా గాలించి చివరికిక్కడికి వచ్చాను."

"అలాగా ఏమిటో విషయం?" పావని దూరంగా చూస్తూ అంది.

"పావనీ నిజం చెప్పు. నువ్వు మనసులో ఇంకా ఆ విషయం గురించే బాధపడు తున్నావు కదూ?"



"అబ్బే. అదేం లేదు."

"కాదన్నా నీ ముఖం చెపుతుంది. ఎప్పుడూ కవ్విస్తూ నవ్వుతూ తిరిగే నీ ముఖంలో నిండుగా విషాదం కన్పిస్తుంది." వింటున్న పావని కనుల వెంట నీరు జారింది.

"పావనీ ఏమిటిది?" కన్నీరు తుడుస్తూ అన్నాడు విజయ్,

"విజయ్!" బలంగా అతని మీద వాలింది.

"పిచ్చి పిల్లా. ఏమిటా బేలతనం. పైగా పోస్టుగ్రాడ్యుయేటు కోర్సు చదువుతూ ఇలా!"

"ఎంత చదివినా ఆడది ఆడదేగా!"

"అంటే"

"అల్లర్లకు తలవంచ వలసిందేగా?"

"బలేదానివే. ఎవడో ఫూల్ అల్లరి చేస్తే నమ్మేస్తారా? ఎవరు నమ్మినా నమ్మక పోయినా నా పావని మనసు నాకు తెలియదా?" ఆమె కన్నుల్లోకి సూటిగా చూస్తూ అన్నాడు.

"చాలు విజయ్. ఆ మాట చాలు. ఎవరు నన్ను ఎలా అర్థం చేసుకున్నా నువ్వు నన్ను అర్థం చేసుకుంటే చాలు."

"మళ్ళీ ఏమిటా కన్నీరు. నిన్ను నేనిలా చూడలేను."

"అలాగా? మరి ఎలా చూడ గలవు?"

"ఎలాగా! ఇలా." చక్కిలిగింతలు పెడుతూ అన్నాడు. పకపకా నవ్వింది.

"అబ్బా! మళ్ళీ నా పావని మూడ్‌లో కొచ్చింది."

"అసలు విషయం చెప్పారు కాదు!"

"ఏ విషయం?"

"అదే! మీరు నన్ను వెతుకుతూ వచ్చానన్నారు?"

"ఓ! అదా!"

"అదే!"

"నీకు స్కాలర్‌షిప్ సేంక్షనయింది."

"నిజంగా!"

"నోటీస్ బోర్డులో పేరు చూసుకోలేదా?"

"లేదు."

"మన క్లాసులో ముగ్గురికే వచ్చాయి!"

"మీకు?"

"నాకా? రాలేదు."

"నిజంగానా?"

"నాకు రాకపోయినా ఫరవాలేదులే. డబ్బు పంపగల మామయ్య ఉన్నాడు."

"నిజంగా మీ మామయ్య చాల మంచివారు."

"అలాగా! మా తల్లే. మంచి సర్టిఫికెట్ ఇచ్చావు. ఆ డబ్బు ఆయన కష్టార్జితం కాదు." పావని ముఖంలోకి గుచ్చి చూస్తూ అన్నాడు.

"మరి?" అర్థంకాని విధంగా అడిగింది పావని.

"ఆ ఆస్తి అంతా నాది. నా డబ్బు నా కివ్వడంలో గొప్పదన మేముంది. పైగా నా ఆస్తిమీదే వాళ్ళంతా బతుకుతున్నారు తెలుసా?"

"అబ్బా! అయ్యగారు చదువులో నే శ్రీమంతులనుకున్నా. ఆస్తిలో కూడానా!"

"ఆఁ! అన్నిటిలో నూ. ముఖ్యంగా" అంటూ ఆమె ముఖం వైపు అదోలా చూశాడు.

"ఆఁ! ముఖ్యంగా!" చిరునవ్వు.

"ఆ ఆస్తి అంతా కలబోసినా ఇంత అందాల రాసి దొరుకుతుందా? ఈ ఒక్క విషయంలో మాత్రం నేనందరికన్నా శ్రీమంతుడిని."

"అబ్బా! వెనుకటి కెవరో అన్నారట."

"ఏమని?"

"కొండను తవ్వి ఎలుకను పట్టాడని."

"నేనేం పట్టలేదే!"

"దీన్ని అలాగే అంటారు!"

"అలాగా?"

"ఊఁ!"

"నీ దృష్టిలో నీ అందానికి విలువలేక పోవచ్చు. కాని నా మనసు నడుగు

ఏమంటుందో!"

"ఏమంటుంది?"

"అలా చూస్తూ కూచోవడం కాదోయ్. త్వరగా తాళికట్టి తనివితీరా అనుభవించ మంటుంది."

"ఫరవాలా! కవిత్వం కూడా వస్తూంది."

"రాదామరి! ఇలాంటి అప్సరస కన్య ఎదురుగా ఉంటే."

"స్టాప్. రాగం శృతి మించుతూంది." నవ్వింది. కొంచెం సేపు ఇద్దరి మధ్యా మౌనం నిలిచింది.

"విజయ్! మీ మామయ్య కెందరు పిల్లలు?"

"ఇద్దరు."

"ఆడా? మగా?" మళ్ళీ ప్రశ్న.

"ఒకటది. ఒకటిది." వేళ్ళు తమాషాగా తిప్పుతూ అన్నాడు విజయ్.

"అమ్మాయి వయసెంతుంటుంది?" ఈ ప్రశ్న విని పావని ముఖంలోకి ఆశ్చర్యంగా చూశాడు. అదోలా పావని అతని ముఖంలోకి చూస్తూ ఉంది.

"అబ్బో! దేవిగారికి ఈ వివరాలన్నీ దేనికో?"

"తెలుసుకోవడం తప్పా!"

"అలాగా!"

"ఇంతకీ వయసు చెప్పారు కాదు."

"పద్నెనిమిది ఉండొచ్చు." ఆ మాట విన్న పావని ముఖంలో ఏదో మార్పు. మళ్ళీ మౌనం.

"వివరాలు చాలా? ఇంకా ఏమయినా ప్రశ్నలు మిగిలాయా?"

"ఒకే ప్రశ్న. కోపగించుకో కూడదు."

"చెప్పండి త్వరగా!"

"ఒకవేళ...." ఆగిపోయింది.

"ఒకవేళ"

"మి మామయ్య మన పెళ్ళికి...."

"అభ్యంతరం చెపుతాడనా లేక ఆయన కూతుర్ని చేసుకొమ్మని బలవంతం పెడతాడనా? ఇదేగా నీ సందేహం?" ఆమె ముఖంలోకే చూస్తూ అడిగాడు.

"పావనీ! నువ్వు చాల తెలివి తక్కువగా ఆలోచించావు. ఈ విజయ్ మనసులో ఏనాడో పావని రూపం నిండుగా నిండింది. ఆ చోటు ఒక్క పావనిదే. మరెవరూ అక్కడికి రారు. రాలేరు. ఇది నిజం."

"విజయ్! నిజంగా నేనెంత అదృష్టవంతురాలిని."

"అలాగా!"

"కదామరి. నీలాంటి గొప్పవాడు...."

"ప్లీజ్! మరి పొగడకు. అసలు విషయం మర్చిపోయాను."

"ఏమిటది?"

"మేక్‌బత్ వచ్చింది. ఎన్నోసార్లు మిస్ చేశాను. ఈ వేళ చూడాల్సిందే!"

"అలాగా! వెళ్ళు."

"అబ్బా. ఆశ దోశ అప్పడం వడా. నేను ఒంటరిగా వెళ్ళను. దేవిగారూ!"

"అయితే ఫ్రెండ్సుని తీసుకెళ్ళండి."

"నాకున్న మంచి ఫ్రెండు ఒక్కరే!"

"అలాగా! ఎవరండి వారు?"

"మీరే!" అంటూ ముక్కు లాగాడు.

"అబ్బా! నీకిదో జబ్బు." ముక్కు సరిచేసుకుంటు అంది.

"మనిషన్నాక ఏదో ఒక జబ్బు ఉండాలిగా!"

"అని రూలేం లేదు."

"సరే! సాయంత్రం అయిదుకల్లా దేవిగారు రెడీగా బస్‌స్టాపింగ్‌కు రావాలి."

"రాకపోతే!"

"మీ హాస్టలుకు నేనే రావలసి ఉంటుంది."

"అంతపని మాత్రం చెయ్యకండి ప్రభూ! నేనే వస్తాను."

"సరే పద టయిమయింది." ఇద్దరూ లేచారు. అందమయిన జంట చక్కగా నడచి వెళ్తుంటే చిలకా గోరింకల్లా ఉన్నారని కొందరు సంతోషపడితే, కొందరు ఈర్ష్య చెందారు.

(ఇంకా ఉంది)

కొత్త శీర్షిక

బైద్యనాథ్ ఆరోగ్య దీపిక

పాఠకుల ప్రశ్నలకి బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ వైద్యప్రముఖుని సమాధానాలు

టి. బాబు., కొండాపురం

ప్ర : నాకు ఒక సంవత్సరము నుండి నరముల బలహీనతగా ఉంది. నా యొక్క ఇంద్రియము తొందరగా కారి పోతుంది. నాకు సరిపడా మందు తెలుపుతారని కోరుచున్నాను.

జ : మలబద్ధకము లేకుండా చూసుకొనవలెను. అందుకుగాను ప్రతి రోజు ఉదయము నీళ్ళు త్రాగవలెను. రోజులో రెండు మూడుసార్లు నీళ్ళు త్రాగవలెను. అప్పటికి ఉపయోగం లేకున్నచో విరేచని (బైద్యనాథ్) రాత్రి వేళ ఒక బిళ్ల నీళ్లతో సేవించదగును. ఉదయమే విటా - ఎక్స్ (బైద్యనాథ్) ఒక బిళ్ల పాలతో సేవించవలెను. సాయంకాలం ముసలీపాక్ ఒకచెంచా పొడి అధికంగాచక్కెర వేసిన పాలతో సేవించదగును. అన్నానికి అరగంట ముందుగా అశ్వగంధారిష్ట (బైద్యనాథ్) నాలుగు చెంచాలు, అంతే నీటితో రోజుకు రెండుసార్లు సేవించగలరు.

జి. ఆనంద్, కొండపేట డోన్

ప్ర : మొదట బీజముల దగ్గర నలుపై జిల ప్రారంభమయినది. తరువాత శరీరమంతటా నలుపైనవ్వట పుట్టును.

జ : రోజు ఉదయం నిమ్మకాయ రసము త్రాగుచు బైద్యనాథ్ లఘుసూతశేఖర్ రెండు బిళ్లలు ఉదయం రెండు బిళ్లలు సాయంత్రం అన్నం తిన్న తర్వాత మజ్జిగతో వేసుకొనుచు, రాత్రివేళ రెండూ రక్త దోషాంతక టాబ్లెట్ (బైద్యనాథ్) లను వేడినీళ్లతో వేసుకొనుచు, అన్నానికి అర్ధగంట ముందుగా సురక్తా స్ట్రాంగ్ (బైద్యనాథ్) నాలుగు చెంచాలు, అంతే నీటితో కలిపి సేవించగలరు.

డి. జె. విల్సన్, భీమవరము

ప్ర : నా వయస్సు 43 సం. రములు. చక్కెర వ్యాధితో 4 సం. ల నుండి బాధపడుతున్నాను. దీనికి మందు తెలపండి.

జ : దొండకాయలు, కాకరకాయలు, నేరేడు గింజలు సమంగా కలిపి పొడి చేసి, రెండు చెంచాల పొడిని మధుమేహరియోగం (బైద్యనాథ్) ఒక టాబ్లెట్‌తో అన్నం తిన్న తర్వాత ఉదయం, సాయంత్రం వాడగలరు. ప్రతివారం అన్నం తిన్న తర్వాత మూత్రం షుగరు ఎంత వున్నదో పరీక్ష వల్ల తెలిసికొని మధుమేహారి టాబ్లెట్లను ఎక్కువ తక్కువగా వాడగలరు. ఆహారంలో అన్నాని కన్నా కూరగాయలు ఎక్కువగా తినగలరు. రాత్రిగాని ఉదయయేగాని శిలాజిత్యాదివటి (బైద్యనాథ్) ఒక గోలీని పాలతో సేవించగలరు.

వి. ఎస్. మణ్యం, శామ్‌నగర్, హైదరాబాద్

ప్ర : నాకు మలబద్ధకం, విరోచనం గట్టిగా అవుతుంది. తిమ్మిర్లు ఉంటాయి. ఏకాగ్రత తక్కువ. ఏమి వాడాలి.

జ : మధుమేహ వ్యాధి వున్నదేమో పరీక్ష చేయించుకొనగలరు. తాత్కాలికంగా ఆరోగ్యవర్ధిని టాబ్లెట్ (బైద్యనాథ్) ఒకటి ఉదయం, ఒకటి సాయంత్రం, అన్నం తిన్న తర్వాత నీళ్లతో వాడగలరు. పరగడుపున, రాత్రి నిద్రబోయే ముందు ది మాగ్ దోషహర వటి (బైద్యనాథ్) ఒక్కొక్కటి పాలతో సేవించగలరు.

కె. ఎం. రావు, కడప

ప్ర : నాకు 52 సంవత్సరముల వయస్సు. సిగరెట్ల అలవాటు. క్రానిక్ బ్రాంకైటిస్. దానికి ఆయుర్వేద మందు చెపుతారా?

జ : అలవాటుగా పాలు అధికంగా తీసికొనవలయును. శ్వాస్ కల్ప (బైద్యనాథ్) అర్ధ టాబ్లెట్ అన్నానికి ముందుగా ఉదయం సాయంత్రం నీళ్లతో వేసికొనగలరు, రాత్రికి వాసావ లేహ్యము (బైద్యనాథ్) ఒక చెంచా పొడి నమిలి వేడినీరు త్రాగగలరు. ఉదయం పరగడుపున మహాలక్ష్మీ విలాస రసం స్వర్ణయుక్తం (బైద్యనాథ్) ఒక గోలీ పాలతో వేసికొనగలరు. అన్నం తిన్న తర్వాత అశ్వగంధారిష్ట (బైద్యనాథ్) నాలుగు చెంచాలు అంతే నీటితో ఉదయం రాత్రికి త్రాగగలరు.

ఎం. మంగయ్య, గురజాల

ప్ర : నాకు 2 సం. ల నుండి మెడనరాలు నొప్పి. చాలా బలహీనంగా ఉంటున్నాను. నా వయసు 28 సం.లు. దీనికి ఏ మందు వాడమంటారు.

జ : గ్యాసాంతకవటి (బైద్యనాథ్) ఒక బిళ్ల ఉదయం, సాయంత్రం అన్నం తిన్న తర్వాత వేడినీళ్లతో వేసికొనుచు కాంచనారగుగ్గులు (బైద్యనాథ్) రెండుబిళ్లలు, వాతగజాంకుశం (బైద్యనాథ్) రెండు బిళ్లలు అన్నానికి ముందుగా ఉదయం, సాయంత్రం సేవించుచు రుమానిల్ (బైద్యనాథ్) తైలమును మెడకు రాసికొను చుండగలరు.

బి. ప్రసాద్‌కుమార్, పాలకొల్లు

ప్ర : నా వయస్సు 18. నేను చామనఛాయగా సన్నగా ఉంటాను. ఎర్రగా లావుగా ఉండాలని కోరిక.

జ : గోధుములు ఆహారంగా తీసుకొనుచు విడంగాది లోహమును (బైద్యనాథ్) ఒక గ్రెయిన్ నేతితో ఉదయం సాయంత్రం అన్నానికి ముందుగా సేవించగలరు రాత్రికి నిద్రపోయే ముందు బాదంపాక (బైద్యనాథ్) ఒక చెంచా పాలతో త్రాగగలరు □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

బైద్యనాథ్ ఆరోగ్య దీపిక

ప్రశ్న :..


....

....

పంపినవారి పేరు :

పూర్తి చిరునామా :

పాల బిస్కట్లు—
నవ్వుతూ, తుళ్ళుతూ పెరిగే పాపాయిలకు నేస్తం!



పుత్రేషణ

కొరుకొండ సత్యానంద్

రాఘవయ్యగారంటే నాకు చాలా అభిమానం!

ఆయన టీచరుగా రిటైరయ్యారు రెండేళ్ళ క్రిందట... ఆయన భార్య ఆయన రెండేళ్ళలో రిటైరవుతారనగా పోయారు... ఆయనకు ఇద్దరు పిల్లలు..: ఇద్దరికీ పెళ్ళిళ్ళయి ఇద్దరేసి పిల్లలు కూడా ఉన్నారు....

ఇద్దరు కొడుకులూ మా పోర్షనుకు ప్రక్కనున్న రెండు పోర్షన్లలోనూ అద్దెకుంటున్నారు... రాఘవయ్యగారు రిటైరయ్యాక వచ్చిన డబ్బు అప్పటికే ఆయనకున్న అప్పుకు సరిపోలేదు... మిగిలిన అప్పును కొడుకులకు వదిలెయ్యక తప్పింది కాదు... తండ్రిగా ఏ ఆస్తులూ ముట్టచెప్పకపోయినా అప్పును మాత్రం అంటగట్టారు అని పదే పదే అనేవారు కొడుకులు... అయితే నాకొస్తున్న పెన్షనును కూడా మీకే ఇచ్చేస్తాన్లేరా అని వచ్చే పెన్షనును అణా పైసల్తో సహా కొడుకులకే ఇచ్చేయడం మొదలు పెట్టారు రాఘవయ్యగారు... ఇద్దరు కొడుకులూ తండ్రిని పోషించే బాధ్యతను తలో నెలా పంచుకున్నారు...

అతని కొడుకులకు తగ్గట్టుగానే కోడళ్ళు కూడాను... మావగార్ని అస్తమానం విసుక్కోవడం, ఈసడించుకోవడమూను!

నాకు ఇద్దరూ ఆడపిల్లలే అని అప్పుడప్పుడూ ఆయన దగ్గర బాధపడుతుంటే ఆయననేవారు... 'ఎందుకు బాబూ బాధపడ్తావ్ మగపిల్లలు లేరని... ఆడపిల్లలకైతే తల్లి తండ్రులన్న అభిమానం ఉంటుంది, ఈ మగ వెధవలికి ఆ ప్రేమ ఉండదు నాయనా!' అనేవారు....

'అలా అంటారేమిటండీ, అందరూ ఒకలాగే ఉంటారంటారా?' అన్నానోసారి ... నాకు కొడుకుల పిల్ల అందరినీ ఒక్కలాగే అనుకోవడం అలవాటైపోయింది బాబూ... పుణ్యంకొద్దీ బిడ్డలు నాయనా, నాకూ ఉన్నారు ఇద్దరు...ఎందుకు? తిండి పెట్టటానికే నానా మాటలుఅంటున్నారు... ఏదో ఈ శరీరం మాటల్ని పడీ పడీమొద్దుబారిపోయింది, నా మనసురాటుదేలిపోయింది. ఒక్కడివైతే మాత్రం, నీ తల్లిదండ్రులు ఏనాడో పుణ్యంచేసుకున్నారయ్యా!అందుకే ప్రతీ నెలా ఎన్ని ఇబ్బందులున్నా, మీ ఇంటికి పంపాల్సిందిపంపుతుంటావ్!' అన్నారు....

చిన్న చిన్న ఖర్చులకి కూడా ఆయన ఇబ్బంది పడడం చాలాసార్లు గమనించాను... ఏమైనా ఇద్దామన్నా ఆయన చాలా అభిమానం ఉన్న మనిషి... అందుకే నా భార్యతో ఓ ఆలోచన చేసాను...

ఆయనతో ఒకరోజు 'ఎలాగూ మీరు ఖాళీయే కదండీ, మా పిల్లలికి సాయంత్రం పూట ఓ గంట ట్యూషను చెప్పకూడదండి?' అన్నాను...

ఆయన అలాగే అన్నారు...

ఒక రోజు మా పిల్లలికి ట్యూషన్ చెప్తూ 'నా మనుమలూ ఉన్నారు, ఒక్కరికీ చదువంటే శ్రద్ధ లేదు... పోనీ దగ్గర కూర్చోబెట్టుకొని చెప్దామన్నా అదేమిటో మీరు చెప్తే వాళ్ళకు అబ్బినట్టే' అని కోడళ్ళు వాళ్ళకు వేరే ప్రైవేట్లు పెట్టించారు....' అని అన్నారు

ఒక నెల గడిచాక 'రోజూ మా పిల్లలికి ఎంతో శ్రద్ధగా ట్యూషన్ చెప్తున్నారు... ఈ డబ్బు ఉంచండి, మీకు ఏ ఖర్చుకైనా పనికొస్తుంది అన్నాను..' ఓ ఏభై రూపాయల నోటును ఆయనకు అందిస్తూ....

ఆయన నోటు వైపు, నా వైపు మార్చిమార్చి చూసి అన్నారు... 'ఇన్నాళ్ళూ నీవు కూడా నా కొడుకే అని అనుకొని మీ ఇంటికి వస్తూ పోతూ కాస్తలో కాస్త ఆనందపడుతున్నాను... నీ కూతుళ్ళని నా మనుమరాళ్ళుగానే భావించి ఎలాగూ చెప్పమన్నావు కదా అని చెప్తున్నాను.. అందుకు ఖరీదు కడితే ఇంక వాళ్ళకు రేపట్నించి పాఠాలూ చెప్పను, మీ ఇంటికీ రాను...' అన్నారు...

ఆ మాటలు విన్నాక నాలో నేనే కాస్త సిగ్గుపడ్డాను నేను చేసిన పనికి...

అలా ఓ రెండు నెలలు గడిచాక....

'రోజూ గంటల తరబడి గొంతు చించుకొని చెప్పడంలో ఏం ఒరుగుతుంది? ఇద్దరు పిల్లలికి ఎంతో కొంత అడిగి పుచ్చుకోగూడదూ, మా పిల్లలికి మేం ప్రైవేటు ఫీజులిస్తున్నాం కదా...' అని అనడం మొదలు పెట్టారు కోడళ్ళు...

నా భార్య రెండు మూడుసార్లు విన్నదట వాళ్ళలా అనడం, నేను కూడా ఒకసారి విన్నాను....

నేను బాగా ఆలోచించి ఒకటో తారీఖున జీతాలందుకొని నా భార్యకు నూరూపాయలు ఇచ్చి రాఘవయ్యగారి కోడళ్ళిద్దరికీ చెరో ఏభై ఇచ్చేయమని చెప్పాను, మా పిల్లల ట్యూషన్ ఫీజు నిమిత్తం....

నా భార్య నేను చెప్పినట్టుగానే చేసింది... ఇద్దరు కోడళ్ళూ ఎంతో సంతోషించారట ఆ డబ్బును చూసి. ..

'వాళ్ళ మాటలు విన్న నేను మీకు బాధ కలుగుతుందని తెలిసినా అలా చేయకుండా ఉండలేకపోయాను... మీరేమి అనుకోకుండా మామూలుగా మా ఇంటికి వస్తూ పోతూ, మా పిల్లలికి ట్యూషన్ చెప్తుండండి' అన్నాను రాఘవయ్యగారితో.

నేను, నా భార్య, చాలాసార్లు చెప్పాకగాని రాఘవయ్యగారు ప్రసన్నులు కాలేదు...

నా భార్య ఆ డబ్బు ఇచ్చిందని మేంచెప్పే వరకూ ఆయనకు తెలియదట... ఆ విషయం ఆ తర్వాత చెప్పారాయన... ఆ తర్వాత అనుకున్నాను అసలా విషయం ఆయనకు చెప్పకుండా ఉండాల్సింది....

నాలుగైదు పెళ్ళిళ్ళున్నాయని ఓ ఇరవై రోజులు సెలవు పెట్టి నేను కుటుంబ సమేతంగా మా సొంత వూరు వెళ్లాను.

ఊరి నుండి వచ్చేసరికి తెలిసిన విషయం ఏమిటంటే... కోడళ్ళిద్దరూ కలసి ఓ పది వీధుల వరకూఉన్న పిల్లల్ని రాఘవయ్యగారి దగ్గర ట్యూషన్‌కిఏర్పాటు చేసారట.... ఇప్పుడీయన ఉదయం,సాయంత్రం నాలుగు బ్యాచ్‌లకి ట్యూషన్లు చెప్తున్నారట...

ఆయనకిప్పుడు నా దగ్గరకు వచ్చి తీరిగ్గామాట్లాడే అవకాశమే కలగడం లేదు... ఇంకా కోడళ్ళిద్దరూ ట్యూషన్లు చెప్పించుకునే పిల్లల కోసం గాలిస్తూనే ఉన్నారు.. ఆయన ట్యూషన్లు చెప్పగా వచ్చే ఆదాయం ఆ రెండు కుటుంబాలకు రెండు సమాన వాటాలవుతుంది....

ఆఫీసు పని మీద మళ్ళీ నాకు ఓ పది రోజుల క్యాంపు తగిలింది... తిరిగి వచ్చేసరికి నాతో నా భార్య చెప్పిన విషయం విని నేను చాలా ఆశ్చర్యపోయాను.

ఆ నెల ట్యూషన్ ఫీజులు వసూలైన తర్వాత అందులోంచి ఒక పంచెల చాపు, పైజమా కొనుక్కోవడానికి కొంత డబ్బడిగారట... దానికి కోడళ్ళిద్దరూ 'మీకు చాలా పంచెలు, పైజమాలు ఉన్నవి కదండీ. ఇప్పుడెందుకు కొనుక్కోవడం అనవసరంగా? ఎలాగూ మరో ఆర్నెల్లలో పెద్ద పండుగ వస్తుంది కదా అప్పుడు తీసుకోవచ్చులే!' అన్నారట...

'అది కాదమ్మా, ఒకటి, అరా తప్ప అన్నీ చిరుగులు పడ్డాయమ్మా... పిల్లలికి ట్యూషను చెప్తున్నప్పుడు అలాంటివి వేసుకుంటే ఏం బాగుంటుందమ్మా, అయినా నేనిలాంటి బట్టలు వేసుకుంటే మీక్కూడా చిన్నతనమే కదమ్మా?' అన్నారట...

ఆ మాట వాళ్ళకు ఎంతో కోపాన్ని తెప్పించినట్టుంది... 'మీరు సంపాదిస్తున్నారని అంత ఖచ్చితంగా మాట్లాడగలుగుతున్నారుగానీ నా వయస్సైపోతుంది, ముందు ముందు నా వల్ల వాళ్ళకు ఎన్నెన్ని ఖర్చులు వస్తాయో అని మాత్రం ఆలోచించి మాట్లాడడం లేదు... ఈ వయస్సులో, మీరెంత సంపాదించి ఇచ్చినా అది మాకేమి మిగిలి పోదులెండి, వచ్చింది వచ్చినట్టే అయిపోతుంది!' అన్నారట....

రాఘవయ్యగారు తర్వాత కోడళ్ళతో ఏమి మాట్లాడకుండా ఆ మర్నాడు ఇద్దరు కొడుకుల్నీ పిలిచి... 'ఒరేయ్, ప్రక్క వీధిలో కాంతమ్మ వాళ్ళ తాటాకిల్లు అద్దెకు తీసుకున్నాను... నా ట్యూషన్లు అందులో చెప్పుకొవి నా బ్రతుకు నేను బ్రతుకుతాను... ముందు ముందు నా గురించి మీరు ఎలాంటి ఖర్చుల్నీ భరించనక్కరలేదు, నా పెన్షనుతో, ట్యూషన్ ఫీజుల్తో నా బ్రతుకును నేను వెళ్ళదిస్తాను...' అని చెప్పి వెళ్ళిపోయారట...

వెంటనే నేను రాఘవయ్యగార్ని కలిసాను... అప్పుడతను నాతో మాట్లాడిన మాటల్లో ఎంతో బాధ, ఆవేదనకన్పించాయి నాకు.. ఆ ఇంట్లో వాళ్ళ మాటలు అతనిగుండెను ఎంతో నలిపేసాయి... ఇప్పుడే అతనికికొంత ప్రశాంతత ఉందనిపించింది నాకు...

సంవత్సరం గడిచింది...

వస్తున్న డబ్బును చూసి ఆయనకు కన్నెర, అయ్యిందని, అది మిగిలించేసుకుంటామన్న ఆలోచనలతో అలా బయటికి వెళ్ళిపోయారని, ఆయనలా బయటికి వెళ్ళిపోవడానికి పరోక్షంగా మేమే కారణమని, అలా వెళ్ళిపోతే బాగుంటుందన్న సలహా మేమే ఇచ్చి ఉంటామని... చాలాసార్లు అనుకోగా నా భార్య ఆలకించిందట... అడిగేస్తానని, వాళ్ళని కడిగేస్తానని నాతో అందిగాని నేనే వద్దని వారించాను...

ఆ రోజు నేను రాఘవయ్యగారి దగ్గరకు వెళ్లాను... ఆయనకు విపరీతంగా దగ్గు వస్తుంది... మనిషి కూడా నీరసంగా కన్పిస్తున్నారు....

"ఒంట్లో బాగుండలేనట్టుంది కదండీ, డాక్టరు దగ్గరకు వెళ్ళలేకపోయారా?' అని అడిగాను...

'వెళ్లేను నాయనా, ఏవో మందులు రాసిస్తే అవి కొనుక్కున్నాను. అయినా ఇంక పోయే కాలమేగానీ వచ్చే కాలం నాకేముంది?' అన్నారు....

అతని ఆ మాటల్లో జీవితం పట్ల ఎంతో విసుగు ధ్వనించింది... మళ్లీ ఆయనే అన్నారు...

'ఇన్నాళ్ళూ ఎందుకో బ్రతికానుగానీ ఇంక నాకూడా జీవితం మీద విరక్తి కలిగేసింది నాయనా... ఈ తాటాకింట్లో ఒక్కడ్నే పడి ఉండలేకపోతున్నాను... తండ్రిని నేనున్నానని ఒక్కడికీ గుర్తులేదు... చిన్నవాడు అప్పుడప్పుడూ వస్తాడు, ఏదో రెండుమాటలు ముక్తసరిగా మాట్లాడేసి వెళ్ళిపోతాడు కానీ రమ్మని, తనతో ఉండమని అనడు... పెద్దవాడైతే అసలింతవరకూ నా దగ్గరికి రానే రాలేదు... అప్పుడప్పుడూ బజార్లో కన్పిస్తుంటాడు, చూడనట్టు వెళ్ళిపోతాడు.. కోడళ్ళు ఏ మాత్రం పడనిచ్చినా వీళ్ళిలా తయారయ్యేవారు కాదేమో బాబూ! పిల్లలున్నంత వరకూ బాగానే ఉంటుంది, ఎవరూ లేనప్పుడే నాకు అదోలా ఉంటుందయ్యా! అప్పుడప్పుడూ అన్పిస్తుంటుంది, ఈ భూమ్మీద నా ఉనికి ఇంక అనవసరం అని!....

ఆయనలా మాట్లాడుతుంటే నాకు చాలా బాధ కలిగింది... ఎంతో బాధ ఉంటేగానీ ఆ విధంగా ఎప్పుడూ మాట్లాడరాయన...

* * *

ఆ విషయం తెలిసి నేను రాఘవయ్యగారి దగ్గరకు వెళ్ళి అడిగాను...

'అవునయ్యా! ఓపిక ఉండడంలేదు, నేనింక ట్యూషన్లు చెప్పలేను... అందుకే ఇంక రావొద్దని చెప్పేసాను పిల్లలందరితో' అన్నారు.

'ఈ నెల ఫీజులు కూడా తీసుకోలేదట, ఎందుకండీ?' అని అడిగాను.

'ఒక నెలదే కదా తీసుకోనిది... ఫర్వాలేదులే, అయినా మధ్యలో మానేసి వాళ్ళకు ఇబ్బంది కలిగించానుగా?' అన్నారు.

'మరి...'


'ఎలా బ్రతుకుతాననా నీ అనుమానం? పెన్షను వస్తుంది కదా, ఈ వయసులో నాకేమంత అయిపోతుంది.. అదే సరి పుచ్చుకుంటాను...' అన్నారు.

'మందులు వాడుతున్నారా?' అని అడిగాను నేను..

'వాడడం అయిపోయింది.. శారీరకనారోగ్యం ఏమి లేదు నాయనా నాకు...' అని కొడుకుల ప్రవర్తనల గురించి చెప్పుకొని చాలా బాధపడ్డారు...

'...ఏదైనా అవసరం వస్తే సంకోచం ఏమి పెట్టుకోకుండా అడగండి... ఎన్నిసార్లడిగినా కాదన్నారు కానీ మీరు ఇక్కడ ఉండేబదులు మా





విద్యకు విజ్ఞాన సంపాదనయే ప్రధాన లక్ష్యమయినా, కాలాన్నిబట్టి లక్ష్యం మారిపోయింది. ఉన్నతోద్యోగాలు సంపాదించడమే యిప్పుడు స్త్రీ పురుషభేదం లేకుండా అందరూ ఆశించే గమ్యస్థానం. ఐ.ఏ.ఎస్. ఉద్యోగం పరమావధి. దానికి కొంత తక్కువ అయినది ఇంజనీయర్ కావడం, లేదా డాక్టరు కావడం. వాటికి కొంచెం తక్కువయినది బ్యాంకి ఉద్యోగం. తక్కినవేవీ ఉద్యోగాల కిందికి లెక్కకురావు.

అయితే, మొదటి మూడు ఉద్యోగాలకూ మంచి తెలివి తేటలు ఉండాలి. ఆ కోర్సులలో ప్రవేశం లభించడానికి మంచి మార్కులు వచ్చి ఉండాలి. అంతతో సరిపోదు. సీటు సంపాదించడానికి వేలూ, లక్షలూ విరాళాలు ఇవ్వాలి. ఇలా ఇవ్వడానికి శ్రీమంతులకే సాధ్యమవుతుంది. ఒకవేళ తెలివి తేటలు తక్కువయినా– మార్కులు కావలసినన్ని రాకపోయినా విరాళాలు ఎక్కువగా యిస్తే ప్రవేశం తప్పక లభిస్తున్నది. పరీక్షలలో ఉత్తీర్ణులు కావడానికి కూడా తెలివి తేటలు తగినట్లు ఉండక పోయినా– మార్గాంతరాలు ఉండనే ఉన్నవి. ఇలా పరీక్షల్లో కృతార్థులయినవారు బాధ్యతతో కూడిన పదవులను నిర్వహిస్తే పరిణామం ఎలా ఉంటుందో ఊహించ వచ్చును. ఇలాటి ఇంజినీర్లు చేపట్టిన ప్రాజెక్టులు, నిర్మించిన భవనాలు మున్నగునవి దెబ్బ తింటే– నష్టపోయేది దేశం! అంటే దేశంలోని ప్రజలు! ఇట్టి డాక్టర్ల అసమర్థత వలన ప్రాణాలు కోల్పోయేది ప్రజలు! దీనికి ప్రధాన కారణం విరాళాలను బట్టి విద్యాబోధన జరగడం, కోరిన విద్యకు అవకాశం లేకుండా– నిర్బంధంగా– విధిలేక వేరే విద్యను అభ్యసించడం! ఆసక్తిలేని చదువు అంతంతగానే ఉంటుంది- ఈ విషయాన్ని ఉన్నతాధికారులు గమనించవలసి ఉన్నది.

తమకు నచ్చిన విద్యను అభ్యసించినప్పుడే– ఆ విషయంలో విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను చూపడం సాధ్యమవుతుంది. దానివల్ల వాళ్ళకే కాకుండా, వాళ్ళ మూలంగా దేశానికి కూడా మేలు కలుగుతుంది. శాస్త్ర విజ్ఞానం దిన క్రమంగా విశ్వ వ్యాప్తంగా పెంపొందుతున్న యీ రోజుల్లో ప్రతిభావంతులు తమ సామర్థ్యాన్ని చూపడానికి తగిన అవకాశం ఇవ్వడం ప్రభుత్వ ధర్మం. తక్కిన విషయాల్లో సర్వజనుల పురోభివృద్ధికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నా – విద్యా విషయంలో మాత్రం విరాళాలకు ప్రాముఖ్యం ఇవ్వకుండా, విద్యార్థుల అభిలాషకు, ప్రతిభా సామర్థ్యాలకూ ప్రాముఖ్యం ఇవ్వడం ఎంతో అవసరం!

– బులుసు వేంకట రమణయ్య

ఇంట్లో ఉంటే ఎంతో బాగుండేది... కనీసం ఏదైనా అవసరమైంది సొంత కొడుకుననుకొని అడిగి తీసుకుంటే నాకు ఎంతో సంతృప్తిగా ఉంటుంది...' అన్నాన్నేను.

నా మాటలకు చిన్నగా నవ్వుతూ... 'అలాగేలే నాయనా.. ఆ మాత్రం అభిమానం ఉంది ఈ ముసలాడి మీద... అదే చాలు!' అన్నారాయన.

ఆ తర్వాత మాటల్లో....

'నేను నా కొడుకులికి కొంత అప్పును మిగిల్చేను కదు నాయనా.. అదింకా వాళ్ళు తీర్చలేదని ఆ అప్పులవాళ్ళు నా దగ్గరికి వచ్చారు ఆ ఇంట్లోంచి బయటికి వచ్చాక... అప్పెవరికిచ్చేరో ఆయన్నే అడగండి అన్నారట కోడళ్ళు... అప్పులాళ్ళు నా దగ్గరికి వస్తే ఏదో సర్ది చెప్పి పంపించాను... అప్పట్నుంచి ట్యూషన్లు చెప్పగా వచ్చిన డబ్బుతో ఆ అప్పును తీర్చేసాను... ఇంక నాకేమి అప్పులేదు, అందుకే ట్యూషన్లు చెప్పడం మానేసాను...' అని చెప్పారు...

మరి కొంతసేపుండి నేను ఇంటికి వెళ్ళొస్తానని

పుత్రేషణ-

చెప్పి బయల్దేరుతుంటే ఆయన నన్ను ఆపి నా దగ్గరుంచమని నా చేతికి ఓ కవరు అందించారు...

కవర్లో పది వంద రూపాయల నోట్లున్నాయి... ఏమిటన్నట్లుగా ఆయన వైపు చూసాను...

'అప్పులికి పోగా ఇంకా ఈ డబ్బు మిగిలింది...' అని చెప్పారాయన.

'నాకెందుకిస్తున్నారు?'

'ఉంచు బాబూ, అవసరమైనప్పుడు ఇద్దువుగాని..' అన్నారు...

నేను కాదనలేకపోయాను...

ఆ డబ్బు నాకిచ్చినప్పుడు ఆయనన్న ఆ మాటకు అర్థం నాకప్పుడు అర్థం కాలేదుగానీ...

ఆ తర్వాత...

అంటే... ఆ డబ్బు నాకిచ్చిన రెండ్రోజుల తర్వాత రాఘవయ్యగారు పోయినప్పుడు, అతని శవం గుమ్మంలో ఉండగానే తండ్రి అంత్యక్రియల కోసం డబ్బు 'నువ్వియ్యి, నువ్వియ్యి.' 'నేనింతిస్తాను, నువ్వింతియ్యి' అని వాదులాడుకోవడం చూసినప్పుడు అర్థమయ్యింది ఆయన ఆ డబ్బును నాకెందుకిచ్చారో, అవసరమైనప్పుడు ఇద్దువుగాని అని ఎందుకు అన్నారో?

అయనా డబ్బు ఇచ్చింది ఇందుకోసమే అని నాకన్పించింది...

అందుకే రాఘవయ్యగారి కొడుకులికి విషయం చెప్పి వాళ్ళకు ఆ డబ్బును ఇచ్చి అతని అంత్యక్రియలు ఘనంగా జరిగేలా చేసాను...

మొత్తానికి రాఘవయ్యగారి జీవితం అలా ముగిసిపోయింది!

'అనవసరంగా మగపిల్లవాడు పుట్టకుండానే అపరేషన్ చేయించేసుకున్నాను, మనకో కొడుకు ఉంటే ఎంత బావుణ్ను అని ఎప్పుడూ అన్పించేదండీ ఆ మద్య... కానీ రాఘవయ్యగారి కొడుకుల్ని చూస్తుంటే ఆ కోరిక క్రమక్రమంగా పోతుందండి...' అని ఈ మధ్య నాతో ఒకసారి అంది నా భార్య....

ఆ మాటలు విన్న నేను చిన్నగా నవ్వి ఊరుకున్నాను! □

క్లినిక్ స్పెషల్ షాంపూతో మీ తలచుండును తరమవచ్చు.
సభికుల్ని ముగ్ధుల్ని చేయవచ్చు.




చుండు బాధ కారణంగా మీరు సభికుల్ని ముగ్ధుల్ని చేయలేక పోతుంటే, మీరు స్పెషలిస్టు షాంపూతో తలస్నానం చెయ్యవలసిన సమయం వచ్చిందన్నమాట. క్లినిక్ స్పెషల్ షాంపూలోని మృదువైననురగ మీ జుట్టును శుభ్రం చేస్తుండగానే, దీనిలోని ఒక ప్రత్యేక పదార్థం మీ చుండును అదుపులోకి తెస్తుంది. ఆ దురద పోగొట్టి, మీ వెంట్రుకల్ని గొప్పగా కనిపించేలా శుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచుతుంది.

క్లినిక్ స్పెషల్
షాంపూ

చుండులేని శుభ్రమైన, ఆరోగ్యవంతమైన జుట్టుకోసం.

హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన.



HLL-2607

సీరియల్

కరిగిన శిల

రావినూతల  సువర్ణకన్నన్

(గత సంచిక తరువాయి)

చిన్న తలుపులు బాతు్తన్నాడు శీను.

"రాజమ్మగారూ!" ఇల్లంతా అదిరేలా అరిచాడు శీను. పెరట్లో ఏదో పని చేసుకుంటున్న రాజమ్మ హడలిపోతూపరిగెత్తుకొచ్చింది.

"చిన్నా బైటకెళ్లాడా?" కఠినంగా అడిగాడు శీను.

"ఆ! వెళ్లాడు!" ఒణికిపోతూ చెప్పిందావిడ.

"ఎందుకు వెళ్లనిచ్చారు?" కొట్టినంతపని చేసాడు శీను. ఆవిడ మరింత ఒణికిపోయింది. అతనిలో అంత ఆగ్రహం ఇన్నేళ్లలో ఒక్కసారి కూడా చూళ్లేదు

"ఏమైంది బాబూ?" అని మాత్రం అంది.

"చూడండి! నేను పడ్డ శ్రమంతా బూడిదలో పోసిన పన్నీరైంది". కుప్ప కూలిపోయి, చేతుల్లో మొహం దాచుకున్నాడు శీను

"అసలేం జరిగింది శీనూ?" అతని తల నివు(రుతూ అడిగిన రాజమ్మని చూస తన తొందరపాటుకి సిగ్గుపడిపోయాడు శీను.

"సారీ! ... బాధలో ఏదో అనేశాను!" అన్నాడు.

చిన్నగా నవ్విందావిడ.

ఆ నవ్వులో అభిమానం, ఆతృత, కంగారు, లాలన .. వూరడింపు అన్నీ కనిపించాయి శీనుకి.

"చిన్నా బైటికెళ్లి మాత్రలు తెచ్చుకుని వేసుకున్నాడు" బాధగా అన్నాడు

"నిజవా(!" తెల్లబోయిందావిడ.

"అవును రాజమ్మగారూ!"

"కానీ ... ఇంక మాత్రలు వేసుకుంటే ప్రమాదమని చెప్పారుగా . డాక్టర్లు?". అమాయకంగా అంది రాజమ్మ.

జరిగినకథ –11: వనజ అర్జంటుగా రమ్మని కబురు చేస్తే వెళ్లింది సరయు. వనజ సరయుకి ఒక పెళ్లి సంబంధం చూసింది. తనకిప్పట్లో పెళ్లి చేసుకునే ఉద్దేశ్యం లేదని చెప్పేసింది సరయు. వనజ తను మాట ఇచ్చింది కనుక ఆ ఆదివారం పెళ్లి కొడుకుని తీసుకు వస్తానని అప్పుడు మాత్రం మామూలుగా ప్రవర్తించమని, మిగతావన్నీ తాను చూచుకుంటానని చెప్పింది. అలాగేనంది సరయు. ఆ రాత్రి చదువుతూ ఆపేసిన శీను, చిన్నాల కథని తిరిగి చదవడం మొదలు పెట్టింది సరయు. సాగర్ పన్నిన వలలో చిక్కుకుంటాడు చిన్నా. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తమ్ముడు చిన్నాని రక్షించి ఇంటికి తీసుకువస్తాడు శీను. సాగర్ పన్నిన విషవలయంలో చిక్కుకున్న రఘుని గురించి చిన్నాని అడగాలనుకుంటాడు శీను. తూలుతూ ముద్దగా మాట్లాడుతున్న చిన్నాని చూసిన శీను కోపంతో అతనిని వీధి గదిలో పడేసి బైట గొళ్లెం పెట్టాడు.

సరసంగా నవ్వాడు శీను.

"చెప్తే మాత్రం ... అలవాటు మానాతారా రాజమ్మగారూ! ... మొదట్లో మాత్రం వాడికి తెలియదా ఆ మందులు ఎంత ప్రమాదకరమైనవో? ... తెలిసీ వేసుకున్నాడు.

దీపం కాలుతుందని, అక్కడికి వెళ్తే చస్తాం(నీ తెలిసినా పురుగులు అక్కడికే వెళ్తాయి.పడి చస్తాయి. పోనీ అవి చచ్చాయి కదా మిగతావి వెళ్లకుండా ఆగుతాయా? ... ఊ(హు(ఆగవు!

అలాంటి ఆకర్షణే వుంది 'డ్రగ్స్'లో.

మనం మాత్రం ఎన్నాళ్లని కాపలా కాయడం? వాడికి తెలిసి రావాలిగాని! . ఏవిటో! వీణ్ణెలా కాపాడుకోవాలో అర్థం కావడంలేదు!" భారంగా అన్నాడు శీను

"ఇంక ముందెన్నడూ ఇలాంటి పొరపాటు జరగనివ్వను శీను బాబూ! .. తోచడం లేదంటే సరేనని వెళ్లనిచ్చాను గానీ - ఇలాంటి పని చేస్తాడంటే పొరపాట్నయినా వెళ్లనిచ్చేదాన్నా?" అంది రాజమ్మ.

అయితే .మర్నాడు, మూడో నాడూ కూడా మాత్రలు వేసుకున్నాడు చిన్న. అయితే వీధి గడప దాటలేదు.

టాబ్లెట్స్ తెచ్చుకొని ఎక్కడైనా దాచుకుని వేసుకుంటున్నాడేమో అన్న అనుమానంతో ఇల్లంతా గాలించారు శీను, రాజమ్మ. కానీ ఒక్క టాబ్లెట్ కూడా దొరకలేదు

గదిలో ఎలాంటి టేబ్లెట్స్ లేవు. చిన్నా గది దాటి బైటికి రావడంలేదు

మరి అతనికి టేబ్లెట్స్ ఎక్కడివి?

అంతా అయోమయంగా వుంది శీనుకి.

అన్నం ముందు కూర్చున్నాడన్న మాటేగానీ ముద్ద మింగుడు పడ్డంలేదు.

"చిన్నా అన్నం తిన్నాడా రాజమ్మగారూ?" అన్నాడు.

"తిన్నాడు. అన్నట్లు తలూపిందావిడ.

అప్పుడే చిన్నా గదిలో లోపల గడియేసుకోవడం వినిపించి పరిగెత్తారిద్దరూ.

తలుపు బాదారు.

తలుపు తియ్యలేదు చిన్న.కనీసం పలకనైనా లేదు.

పక్కకెళ్లి కిటికీలోంచి చూసిన శీను కాళ్లు చల్లబడ్డట్టయింది.

చిన్నా టేబ్లెట్స్ ఒకటి తర్వాత ఒకటి మంచినీళ్లయినా లేకుండా మింగేస్తున్నాడు.

"చిన్నా! తలుపు తియ్!" అరిచాడు శీను.

చిన్నా మాట్లాడలేదు.

"మర్యాదగా తీస్తావా ... లేకపోతే తలుపులు పగులగొట్టనా?" అరిచాడు శీను.

చిన్నా తలుపులు తీశాడు.

శీను అతన్ని తోసుకొంటూ వెళ్ళి బెడ్ అంతా దులిపాడు. అతని జేబులు, మంచం కింద వెతికాడు. చివరికి అతని డ్రాయర్ ఎలాస్టిక్ లాగి కూడా చూశాడు. అయినా ఒక్క టాబ్లెట్ కూడా దొరకలేదు.

"ఆ టాబ్లెట్స్ ఎక్కడివిరా?" చిన్నా జబ్బ పట్టి గుంజుతూ కఠినంగా అన్నాడు శీను.

"మాయ!" వేదాంతిలా నవ్వాడు చిన్న.

"చిన్నా! ... నా మాట విని ... ఈ పాడు అలవాటు మానెయ్యరా! ... నాకు మిగిలింది నువ్వొక్కడివేరా! చిన్నవాడివైనా నీ చేతులు పట్టుకొని బతిమాలుతున్నాను. ఈ పాడు అలవాటుతో నన్ను ఒంటరివాణ్ని చేసిపోకురా!"

తమ్ముడి చేతులు పట్టుకుని పసివాడిలా ఏడ్చాడు శీను. అయితే అతని రోదనంతా 'అరణ్య రోదనే అయిపోయింది. చిన్నా మెల్లగా మంచం మీద వాలిపోయి మగతలో కెళ్ళిపోయాడు.



శవంలా పడుకున్న తమ్ముణ్ని చూస్తుంటే ... కాళ్ళూ చేతులు ఆడ్డంలేదు శీనుకి. కంటి నీరు కూడా ఇంకిపోయింది. అతని ఆలోచనంతా ఒకటే!

వీణ్ని కాపాడుకోవాలి? ఎలా?

హఠాత్తుగా ఓ ఆలోచన వచ్చిందతనికి.

"వీణ్ని చూస్తూండండి" అని రాజమ్మతో చెప్పి రివ్వున వీధిలోకి పరిగెత్తాడు. ప్రతి మందులషాపుకి వెళ్ళి -

"మా వాడికి మత్తు కలిగించే ఎలాంటి మందులూ ఇవ్వద్దు! ప్లీజ్! ... ఇంక అలాంటి మందులు వేసుకుంటే నా తమ్ముడు నాకు దక్కడు". అంటూ ప్రాధేయపడ్డాడు. అలాగే అంటూ వాళ్ళు ప్రామిస్ చేశారు.

అయినా చిన్నా టేబ్లెట్స్ వేసుకుంటూనే వున్నాడు. మత్తులో మునిగిపోతూనే ఉన్నాడు.

అయోమయంగా జుట్టు పీక్కున్నాడు శీను. చిన్నాకి ఆ మాత్రలు ఎక్కణ్నుంచి వస్తున్నాయో ఎంత ఆలోచించినా అతనికి అర్థంకావడంలేదు.

ఇంక ఇలా కాదని చిన్నా గదంతా గాలించాడు. ఏమీ లేవని నమ్మకం కుదిరాక ... మామూలుగానే చిన్నా గదికి బయట గొళ్ళెం వేసి వీధి గుమ్మంలో కుర్చీ వేసుకుని కూర్చున్నాడు.

సెకెన్లు, నిమిషాలు, గంటలుదొర్లిపోతున్నాయి. మధ్య మధ్య తలుపు సందుల్లోంచి చిన్నని చూస్తున్నాడు శీను.

చిన్న ఏదో ఆలోచిస్తూ కూర్చునివున్నాడు.

రాత్రి తొమ్మిది గంటలయిపోయింది.

అలసిపోయిన రాజమ్మ నిద్రలోకి జారిపోయింది. మనసులో ఏదో స్ఫురించిన శీను ఎవరికీ కనిపించకుండా లైట్లన్నీ ఆఫ్ చేసి ఓ మూలగా కుర్చీ వేసుక్కూర్చున్నాడు.

మరో గంట గడిచింది.

చిన్నా గది నిశ్శబ్దంగా వుంది. శీను ఆశ్చర్యంగా మరోసారి తలుపు సందుల్లోంచి చిన్నా గదిలోకి తొంగి చూశాడు.

చిన్నా ఎవరి కోసమో పదే పదే కిటికిలోంచి చూస్తూ ఆకలిగొన్న పులిలా గదిలో పచార్లు చేస్తున్నాడు తూలుతూనే.

మరో గంట అతి భారంగా గడిచింది.

ఇంక చిన్నలో చిరాకు మొదలయింది. చిటపటలాడుతున్నట్టుంది మొహం.

అతని ఆరాటాన్ని చూసిన శీనుకి మరి ... కంగారుగా వుంది. కాళ్ళు తేలిపోతున్నాయి. నిద్రాహారాలు సరిగా లేనందున నీరసంగా వుంది.

దాదాపు వూరంతా నిశ్శబ్దంగా అయిపోయింది. చిన్నా గొణుగుడు అస్పష్టంగా వినిపిస్తోంది.

పది నిమిషాల తర్వాత సన్నగా అడుగుల చప్పుడై త్రుళ్ళిపడి నిటారుగా

గర్జించు పర్జన్యం

పంకా బిరబిర తిరుగుతున్నది
సహస్ర కోటి హస్తాల పవనుడు శీతలలేపనాల
హారతు లెత్తడానికి పరుగులు తీస్తున్నాడు!
వినాయక శరీరాలపై ముత్యాల స్వేదాంకురాలు
చరచర ఆరిపోతున్నాయ్ – మొలిచీ మొలవక ముందే! –
చేతులు వడివడిగా తిరుగుతున్నాయ్
చక్రం గిరగిర తిరుగుతున్నది
చెమటలు పల పల కారుతున్నాయ్!
చెమటలు కక్కే శక్తిని
చెమటార్చే యుక్తిగా
దోచుకొంటున్న మానవుడా!
నీవు విజ్ఞానఖనివి! వింత ప్రవృత్తులగనివి!!
వెన్నెముకను ముద్దిడుకోవాలని
ముచ్చట పడుతున్న తోలుతిత్తులు
మధు మహత్వ రూక్షణ వీక్షణాల వలె
మిడిసి పడుతున్న ఎర్రని ఎండలో
ఉచ్ఛ్వాసనిశ్వాసాల సుడిగాలుల్లో చిక్కి
పడుతూ లేస్తున్నాయ్ – చెమటలు కక్కి!
కారిన చెమట ఆవిరవుతుంది
ఆవిరైన చెమట మేఘమవుతుంది
మేఘమై, భూనభోంతరాళాలు దద్దరిల్లే
ఫెళఫెళార్భాటాలరాగమై
వర్షమై, మింటిని మంటిని కలుపుతుంది
పెనుతుఫాను ప్రళయ తాండవం చేస్తుంది
అప్పుడు నీవు... నీ పంకా... నీ సింహాసనం...
సర్వం నదీనాం సాగరో గతి!
ఆ గతి పట్టక ముందే మేలుకో!
శ్రమ శక్తిని ఏలుకో!!

–పులికంటి కృష్ణారెడ్డి

కరిగిన శిల

అయ్యాడు శీను.

గభాల్న లేచి హాలు కిటికిలోంచి తొంగి చూశాడు. ఒక వ్యక్తి చిన్నా గది కిటికి దగ్గరికొచ్చాడు. చీకటివల్ల అతనెవరైనది స్పష్టంగా కనిపించలేదు.

కిటికి దగ్గరైన అడుగుల చప్పుడుకు చిన్నా కళ్ళు తళుక్కుమన్నాయి. ఎక్కళ్ళేని ఉత్సాహం వచ్చింది. ఒక్క అంగలో కిటికి దగ్గరకొచ్చి -

"ఏవిఁటింత ఆలస్యం?" అన్నాడు మెల్లగా.

"ఏం చెయ్యమంటారు? ... మధ్యాహ్నంనించి చూస్తున్నాను. మీ అన్నయ్యగారు బైటికెళ్ళనేలేదు. ఇంతవరకు చూసి ... ఇంక నిద్రపోయి వుంటారన్న ధైర్యంతో వచ్చాను." అంటూ ఓ పొట్లాం చిన్నాకివ్వబోయాడా వ్యక్తి.

ఒళ్ళు తెలియని కోపంతో శీను ఒక్క అంగలో అతన్ని సమీపించి ముందూ వెనకా చూడకుండా ఎడాపెడా బాదేశాడు. అతని చేతిలోని మాత్రల పొట్లాం కిందపడిపోయింది.

ఈ గొడవకి రాజమ్మ లేచి విషయం అర్థం కాక వీధి లైటేసింది. ఆ దీపం కాంతిలో చిన్నాకి మందులివ్వబోయిన వ్యక్తిని చూసి కొయ్యబారిపోయాడు శీను.

తన సహాయంతో షాపు తెరిచిన ఓ మెడికల్‌షాపు యజమాని తమ్ముడు రాజా.

"రాజా! నువ్వా? ... నువ్వా ఇంతదారుణానికి ఒడిగట్టింది?" నమ్మలేనట్లుగా అన్నాడు శీను.

అన్ని దెబ్బలు తిన్నా ఆ వ్యక్తి కిమ్మనలేదు. దోషిలా తల దించుకొని నిల్చున్నాడు.

"రాజా! ... ఎందుకు చేశావీ పని!" అతన్ని వదిలేసి ... దీనంగా అన్నాడు శీను.

అతను మాట్లాడలేదు.

"ఇవి వేసుకుంటే నా తమ్ముడు బతకడని తెలుసా? ..."

"... ..."

"మాట్లాడు రాజా! నాకు మతిపోతోంది. నేను ఆర్థికంగా సహాయం చేసి ... దారితెన్నూ లేని మీకు ఓ దారి చూపించాలనే వుద్దేశ్యంతో మెడికల్ షాప్ తెరిపిస్తే ... అదే షాపు నా ఒక్కగానొక్క తమ్ముడి పాలిట మృత్యుగృహంలా మారిందంటే, ఇంక ఈ లోకంలో మానవత్వానికి చోటెక్కడుంది? విశ్వాసమనే పదానికి అర్థం ఏవిఁటి చెప్పు రాజా!" ఆవేశంతో అరిచాడు శీను.

ఈసారి అతను మాట్లాడలేదు.

శీనులో ఆవేశం పెరిగిపోయింది.

"చదువుకున్న వాడివి! వృద్ధిలోకి రావలసిన వాడివి! నువ్వే ఇలాంటి పని చేశావంటే ... ఛ! నీకన్నా చీడ పురుగులు ఏం వుంటాయి!

నా తమ్ముడంటే నాకెంత ప్రాణమో, వాడి కోసం నేనెంత బాధపడుతున్నానో నీకు తెలుసు! ఇంక ఎలాంటి మత్తు పదార్థాలు వేసుకున్నా వాడు నాకు దక్కడనీ తెలుసు. అదీగాక నేను స్వయంగా మీ షాపుకొచ్చి ఇలాంటి మందులు నా తమ్ముడికివ్వవద్దని అర్థించినప్పుడు కూడా నువ్వక్కడే వున్నావ్! అయినా ఇచ్చావ్! కాదు ఇంటికి తెచ్చి మరీ ఇచ్చావ్!

అంటే ... చిన్నా నీకు డబ్బు ఇచ్చింటాడు. అందుకే రహస్యంగా తెచ్చిస్తున్నావు! ... కానీ. రాజా! ఈ సంగతి తెలిస్తే ... మీ అన్నయ్య నిన్ను బ్రతకనిస్తాడా! అయినా నా దగ్గరికొచ్చి అర్థిస్తే నేనిచ్చేవాణ్ణి. నీక్కావల్సిన డబ్బు! ... ఛ! ... దేవుళ్లాంటి ... ఆ జగపతికి తమ్ముడివై వుండి..." ఆవేశంతో మాట తడబడింది శీనుకి.

అంతవరకు తలవంచుకుని మౌనంగా నిల్చున్న రాజా చివ్వున తలెత్తి -

"సారీ సర్! ... నేను చేసింది తప్పే! కానీ ... ఈ పని నాకు నేనుగా చెయ్యలేదంటే నమ్ముతారా?" రోషంగా అన్నాడు.

"రాజా!"

"అవును సర్! ఈ టేబ్లెట్స్ మీరు దేవుళ్లాటి అన్నారే ... అదే ... మా అన్నయ్య ...స్వయంగా నా చేతికిచ్చి శీనుగారు చూడకుండా చిన్నాగారికిమ్మన్నాడు. ప్రతిసారి మా షాపు కుర్రాడి చేత పంపుతున్నాడు. నిన్నా ఇవాళా మాత్రమే నేను తెస్తున్నాను!"

"అంటే?" నిర్ఘాంతపోయాడు శీను.

"ఏంలేదు నన్ను పిల్చి మాత్రలు ఇచ్చి రమ్మన్నప్పుడు నేను -

"అదేవిఁటన్నయ్యా! శీనూగారెంతో బతిమాలుతూ చెప్పారు కదా మాత్రలివ్వవద్దని! ఎందుకిస్తున్నావు. వద్దన్నయ్యా! ... మనకెంతో సాయపడిన శీనూ గారికి ద్రోహం చెయ్యొద్దన్నయ్యా" అంటూ బ్రతిమాలాను. ఫలితంగా ముక్క చివాట్లు తిన్నాను.

"నోరు మూసుకుని చెప్పింది చెయ్యి! బిజినెస్ అంటే బిజినెస్సే! అందులో మడికట్టు కూర్చోవాలంటే కుదరదు!

తాగుడు ఒంటికి మంచిదికాదు అన్నారు. అలా అని సారా కొట్లు, బ్రాందీ షాపులు మూసేసారా?

సిగరెట్ గాలిస్తే కేన్సర్ వస్తుందంటున్నారు డాక్టర్లు. ఆ సిగరెట్ పెట్టెలమీదే అది ఆరోగ్యానికి హానికరం అని రాస్తున్నారు ... మరి ...

అమ్మడంగానీ, కాల్చడం గానీ మానేస్తున్నారా?

పిచ్చి పిచ్చి ఆదర్శాలకు పోయి నెత్తికి చేతులు తెచ్చుకోకు! ఒక టేబ్లెట్‌కి పది టాబ్లెట్స్ ఖరీదు ఇస్తున్నాడు ఆ చిన్నబాబు. మనం కాకపోతే మరొకడిస్తాడు. ముందెళ్ళి జాగ్రత్తగా ఇచ్చిరా!" అంటూ పెద్ద లెక్చరిచ్చాడు అన్నయ్య.

అయినా నేను చేసింది తప్పుకాదన్ను! ... అన్న మాట వినకపోతే చదువు మాటెలాగున్నా కనీసం తిండైనా పెట్టడన్న స్వార్థంతో ఈ పని చేశానేగానీ ... చిన్నాగార్ని అడ్డం పెట్టుకుని డబ్బు సంపాదించాలని మాత్రంకాదు! ... ఏది ఏమైనా నేను మీ పట్ల చాలా ఘోరాపరాధం చేశాను. క్షమించమని కూడా అడగను" అంటూ చరచరా నడిచిపోతున్న పద్దెనిమిదేళ్ల రాజుని చూస్తూ అలా నిర్ఘాంతపోయి నిల్చుండిపోయాడు శీను.

అతనికి లోకమంతా ఓ విషవలయంలా తోచింది. "అమాయకంగా వుండే ఈ జనం, ఆదర్శంగా వుండే ఈ వూరు ఎంత మారిపోయిందో!" అనుకుంటూ ప్రతిమలా వుండిపోయాడు.

చిన్న గదిలోంచి గొడవ మొదలుపెట్టాడు. పెద్దగా అరుస్తూ చేతికందిన వస్తువులన్నీ విసిరి కొడుతున్నాడు. అతనికి పిచ్చి కోపంగా వుంది.

అరిచి అరిచి అలిసి నిద్రపోయాడు.

వారం రోజులు నిర్జీవంగా, అతి భారంగా గడిచిపోయాయి. ఈ వారంలో చిన్నాలో చాలా మార్పులు ఒచ్చేశాయి.

తలంతాదిమ్ముగా వుండడం, చెవుల్లో హోరు వినిపిస్తోందనడం, ఎవరో తనని కొట్టడానికి వస్తున్నట్లు అరవడం, కనుగుడ్లు షేక్ అవడం, శరీరం మొత్తం మెలికలు తిరిగిపోవడం, పిచ్చి చూపులు, వాంతులులాటి భయంకరమైన మార్పులు ప్రారంభమయ్యాయి.

అతని పరిస్థితి చూస్తుంటే ఎంతటి ధైర్యస్థులైనా కృంగిపోతారు.

"అన్నయ్యా! నన్నీ నరకంలోంచి తప్పించన్నయ్యా! నేనీ బాధ భరించలేను. ప్లీజ్! నాకా టేబ్లెట్స్ తెచ్చివ్వన్నయ్యా! నీకు దణ్ణం పెడతాను!" అంటూ హృదయవిదారకంగా ఏడుస్తున్న తమ్ముణ్ణి చూస్తుంటే శీను గుండె మంచుముక్కలా అయిపోతోంది.

డాక్టర్లు చిన్నా పరిస్థితి చూసి "ఇతను బాగా డ్రగ్ ఎడిక్ట్ అయిపోయాడు. ఇంక మీరా మందులు ఇవ్వకపోతే నరకం అనుభవించి మరీ పోతాడు!" అన్నారు.

కృంగిపోయాడు శీను.

"ఇంకముందు ఇలాంటి మందులు వేసుకుంటే ఇతన్ని ఆ దేవుడు కూడా రక్షించలేడు!" అన్న ఆనాటి డాక్టర్ల మాటలుగుర్తొచ్చాయతనికి.

"తప్పదు మిస్టర్ శీనూ! ... ఆ టాబ్లెట్స్ లిమిట్‌గా వెయ్యండి!" అని చెప్పేసి వెళ్ళిపోయారు డాక్టర్లు.

ఏ మందుల్నించి తమ్ముణ్ణి దూరంగా వుంచాలని తాపత్రయపడ్డాడో, ఏ మందుల్ని తమ్ముడికివ్వవద్దని షాపు షాపుకీ వెళ్ళి బతిమాలాడో, ఏ మందులు ఇచ్చాడని రాజుని గొడ్డుని బాదినట్లు బాదాడో అదే మందుని స్వయంగా తెచ్చి తమ్ముడికి వేస్తుంటే అతని హృదయం స్తంభించినట్టు అయిపోతోంది. నిస్సహాయంగా తలని గోడకేసి బాదుకున్నాడు. చిన్నాకిదాన్ని అలవాటు చేసిన ... వాళ్ళందర్నీ దుమ్మెత్తిపోశాడు.

మరో నాలుగు రోజులు గడిచిపోయాయి. నాలుగు యుగాల్లా చిన్నకి లిమిట్‌గా ఆ టేబ్లెట్స్ వేస్తూ శరీర బాధల్నించి తప్పించడానికి విశ్వప్రయత్నం చేస్తున్నాడు శీను.

విషయం విని పరిగెత్తుకొచ్చింది జానకమ్మ.

బాధలు, పరామర్శలు అయ్యాక మాటల్లో అసలు తను చిన్నా దగ్గరికి వెళ్ళనే లేదంది జానకమ్మ.

మరో షాక్!

అంతవరకు ... ఆవిడ వచ్చిందని చిన్నా రాసిన వుత్తరాన్ని నమ్మాడు శీను. తరువాత తమ్ముడు ఎంత ప్లాన్‌వేసి మరీ ఆ వలయంలో చిక్కుకున్నాడో అని ఆశ్చర్యపోయాడు.

రఘు విషయం ఎలా వుందో. మరోసారి బాధగా అనుకున్నాడు శీను. అయితే ఆ విషయాలు జానకమ్మకి తెలుసో తెలియదో అని ఆవిడ దగ్గరికి

కరిగిన శిల

తీసుకురాలేదు.

అంతగా కాకపోయినా చిన్నా గొడవ చేస్తూనే వున్నాడు.

శీను శలవు పొడిగించాడు.

వూళ్లోని ఓ పెద్ద డాక్టర్ ప్రతి రోజూ చూసి వెళ్తున్నాడు. మందులు, ఇంజక్షన్‌లు, సెలైన్‌లు, ఇస్తూనే వున్నాడు. అయినా చిన్నా పరిస్థితి మెరుగవలేదు సరికదా నానాటికి మరీ క్షీణించిపోతోంది.

హఠాత్తుగా చిన్నా గొడవ చెయ్యటం మానేసాడు. అతనిలో మార్పుకి ఇంట్లోవాళ్లు ఆనందించినా డాక్టరు మాత్రం ఆనందించలేదు. పైగా అంత పెద్ద డాక్టరూ అతన్ని చూసి ఆలోచనలో పడిపోయాడు.

"ఇంత డ్రగ్ ఎడిక్ట్ అయినవాడు ఎలాంటి మత్తు మందులు లేకుండా ఇంత కామ్‌గా ఎలా వుండగలుగుతున్నాడు? ఎగ్జామిన్ చేస్తే అతని శరీరంలో టాక్సిమియా వుందని తెలుస్తోంది. తనలాంటి డ్రగ్సేం ఇవ్వటంలేదు. అడుగు తీసి అడుగు పెట్టలేని అతను తెచ్చుకున్నాడనుకోవడానికి అస్సలు అవకాశంలేదు. మరైతే అతను అంత మత్తులో ఎలా వున్నాడు?" అయోమయంగా తర్జనభర్జనపడి చివరికి పట్నం తీసికెళ్లి గవర్నమెంట్ హస్పిటల్లో చేర్చమని సలహా ఇచ్చాడు శీనుకి.

తెల్లవార్లూ ఆలోచించిన శీను తెల్లారాక తమ్ముణ్ని పట్నం తీసికెళ్లాలనే నిర్ణయించుకున్నాడు.

ఆరోజు రాత్రి పది గంటలయింది.

రాజమ్మ వంటింట్లోనూ, శీను పెరట్లోనూ మంచాలు వేసుకుని పడుకున్నారు.

వారం రోజుల్నించి కంటిమీద కునుకులేని వాళ్లిద్దరూ చిన్నాని గురించి ఒక నిర్ణయానికొచ్చిన తర్వాత కాస్త ఆదమరిచి కన్ను మూశారు.

పదకొండు దాటితేగాని పక్క చేరని శీను పది కాకముందే గాఢ నిద్రలోకి జారిపోయాడు.

హఠాత్తుగా ఎవరో తట్టి లేపినట్టయి తుళ్ళిపడి లేచాడు శీను. ఓసారి తమ్ముణ్ని చూసివద్దామని మెల్లగా లోపలికొచ్చాడు.

చిన్నా గది బైట గొళ్ళెం లేదు. లోపల సన్నగా ఎవరివో మాటలు వినిపిస్తున్నాయి.

అదురుతున్న గుండెతో చిన్నా గదిలోకి తొంగిచూసిన శీను అవాక్కయిపోయాడు అక్కడి దృశ్యం చూసి. బెడ్‌లైట్ కాంతిలో తమ పక్కింటి ఎమ్మెస్ డాక్టర్ చిన్నాకి ఏదో ఇంజక్షన్ చేస్తున్నాడు. సగం మగతలోనూ, సగం మెలకువగానూ వున్న చిన్నా ముద్దుగా అతనికి థాంక్స్ చెప్తున్నాడు.

గదిలో టక్కున లైట్ వెలిగి గదంతా పట్టపగలైంది. డాక్టరు, చిన్నా కూడా తుళ్ళిపడి చూశారు.

డాక్టర్ ఒకవిధమైన భయంతో, సిగ్గుతో ఒణికిపోతున్నాడు. అతని చేతిలోని బంగారు గొలుసు తాచులా జారి కాళ్ళముందు పడిపోయింది.

ఇంజక్షన్ మత్తు పూర్తిగా తలకెక్కిన చిన్నా–

"యు డోంట్ వర్రీ డాక్టర్! ఆ చైన్ నాదే! ఆ రింగ్, వాచ్ అన్నీ నావే! నా ఇష్టంతో నే అవి నేను మీకిచ్చాను.... వాటిమీద మా అన్నయ్యకేం హక్కు లేదు. తీసుకోండి!.... నిజం! అలా అని రాసిపెట్టాను కూడా. మీరేం భయపడకుండా ఇలాగే వచ్చి ఇంజక్షన్ ఇచ్చి వెళ్తూండండి!" అనేసి పూర్తి మైకంలోకి వెళ్ళిపోయాడు చిన్న.

శీనుకి కోపం రాలేదు. మెడికల్ షాప్ రాజుని కొటినట్టు కొట్టనూలేదు. అలా ప్రతిమలా నిల్చుండిపోయాడంతే!

కారణం?

అతను సంఘంలో చలామణిఅయే పెద్ద మనిషని కాదు. అతన్ని కొడితే వచ్చే ఇబ్బందులకి భయపడి కాదు.

అతనిమీద అసహ్యం, జాలి, ఆవేశం అన్నీ కలిసి అతన్నలా దిగ్భ్రాంతి

ఫాందేలా చేశాయి.

"డాక్టర్! ఏం ఇంజక్షన్ అది?" రెండు నిమిషాల తర్వాత తాపీగా అడిగాడు శీను.

డాక్టర్ నోట మాట రాలేదు.

"చెప్పండి డాక్టర్ ఫరవాలేదు. అదెలాంటి ఇంజక్షనైనా పెద్ద నష్టమేంలేదు. కాకపోతే నాలుగు రోజుల తర్వాత పోయేవాడు, నాలుగు రోజుల ముందు పోతాడంతే!.... ఇవన్నీ విని విని..... బండబారిపోయింది నా మనసు! మీరేం చెప్పినా వినడానికి సిద్ధంగా వున్నాను. చెప్పండి! ఆ ఇంజక్షన్ పేరేవిఁటి?"

అప్పటికీ అతను నోరు తెరవలేదు. నేలచూపులు చూస్తూ నిల్చుండిపోయాడు.

"చెప్పండి. చెయ్యాల్సిందంతా చేసి ఇప్పుడామౌనమెందుకు?..... మీ రిప్పుడు వాడి కిచ్చిన ఇంజక్షన్ 'మార్ఫియా' కదూ?" గంభీరంగా అన్నాడు శీను.

తృళ్ళిపడ్డాడు డాక్టర్.

"చెప్పండి! అవునా కాదా?" కఠినంగా అన్నాడు శీను.

"ఆ.... అ...వు...ను....."

"ఎన్నాళ్ళనించీ ఇస్తున్నారు?"

"వారం రోజుల్నించీ!...."

"వెరీగుడ్!.... కానీ ప్రతి రోజూ మాక్కనిపించకుండా ఎలా రాగలుగుతున్నారు?"

"మా సర్వెంట్ సహాయంతో!" తడారిపోతున్న గొంతుతో అన్నాడు డాక్టర్.

"గుడ్! మంచి సర్వెంట్!.... మేమంతా పడుకున్న తర్వాత హింట్ ఇచ్చేవాడా?"

"అవును."

"బాగుంది.... కానీ..... వాడికి ఇంజక్షన్ చెయ్యమని ఎప్పుడు, ఎలా కోరాడు?"

"........."

"చెప్పండి!- చిన్నా బైటికి రావడంలేదు. మీరూ మా ఇంటికి రాలేదు. కానీ మీ ఇద్దరికీ ఈ ఒప్పందం ఎలా అయింది?"

"ఓ రోజు చిన్నా లెటర్ రాసి వీధిలోంచి వెళ్తున్న మా నౌకరుకిచ్చి పంపాడు!...."

"ఓ!.... ఫలితంగా మీకేం ముట్టింది?"

డాక్టర్ మాట్లాడలేదు.

"చెప్పండి డాక్టర్! ఫరవాలేదు. ఓ రవ్వల వుంగరం, రెండు వేలు ఖరీదుచేసే వాచ్, నాలుగు తులాల బంగారు గొలుసు! అంతే కదూ..... డోంట్‌వర్రీ! వాడన్నట్టు అవన్నీ వాడివే!" అన్నాడు శీను అతన్నే పరిశీలనగా చూస్తూ.

మౌనంగా నాలుగడుగులు వేశాడు డాక్టర్.

"ఆగండి! రేపట్నుంచీ కూడా ప్రతి రోజూ వచ్చి ఇంజక్షన్ ఇస్తూండండి.... మీ దయవల్ల వాడికీ నరకంలోంచి త్వరగా విముక్తి లభించవచ్చు!.... తప్పకుండా వస్తారుగా? నేనూ ఫీజు బానే ముట్టచెప్తాను!"

"సారీ!" ఒణికిపోతూ అన్నాడు డాక్టర్.

"సారీనా? ఎందుకూ?" వురివినట్టు నవ్వాడు శీను. అతని నవ్వు చూస్తుంటే ఒంట్లోని రక్తమంతా గడ్డకట్టిపోతున్నట్టు ఫీలయ్యాడు డాక్టర్.

"కంగారు పడకండి! నాకేం పిచ్చి పట్టలేదు. మీ అంత డాక్టర్ పిలవకుండానే, ప్రతి రోజూ వచ్చి ట్రీట్ చేస్తుంటే.... నిజంగా నేను మీకు థాంక్స్ చెప్పుకోవాలి."

"ప్లీజ్! మిస్టర్ శీనూ! అలా మాట్లాడకండి." పెదవులు బిగబట్టి అన్నాడు డాక్టర్.

శీను మొహం సీరియస్‌గా అయిపోయింది.

"మరెలా మాట్లాడమంటారో మీరే చెప్పండి. ప్రాణాలు పోసే డాక్టర్లు చెయ్యాల్సిన పనేనా మీరు చేసేది? మృత్యువుకి చేరువగా వున్న వాళ్ళని అతి ప్రయాసతో వెనక్కి తీసుకురావలసిన మీరు డబ్బు కోసం ప్రాణుల్ని మృత్యు ముఖానికి పంపుతారా? ఇంతకన్నా దారుణ చర్య మరొకటుందా? ఇదేనా మీ డిగ్రీలు ఇచ్చిందానికి ఫలితం?

ఎంత ప్రాక్టీస్ లేకపోతే మాత్రం మరి ఇంత అమానుషం చేస్తారా? ఈ డబ్బు ఎన్నాళ్ళుంటుంది మీ దగ్గర? ఈ విషయం నలుగురికి తెలిస్తే మీ మొహాన్ని ఎక్కడ దాచుకుంటారు?


ప్రజల్లో, ప్రతి డాక్టరూ డబ్బుకి గడ్డి తింటాడు అనే భావన ప్రబలడానికి కారకులు మీరవరూ?

అవున్లెండి. మీకూ గవర్నమెంటు డిగ్రీలు ఇచ్చింది మీ ఇష్టమైన మందు లివ్వడానికి, ప్రాణాలమీదికొస్తే గవర్నమెంటు హాస్పటల్స్‌కి పేషెంట్స్‌ని తరలించడానికి మీకు లైసెన్స్ ఇచ్చింది.

కానీ డాక్టర్! డిగ్రీలు వున్న వాళ్ళంతా నిజంగా డాక్టర్లు కారు. డిగ్రీతో పాటు తెలివి తేటలు, ఓర్పు, నేర్పు, మంచితనం, మానవత్వం అన్నీ వున్నవాడే నిజమైన డాక్టరు. ప్రజల దృష్టిలో దేవుడు.

అంతే గానీ లక్షలు పోసి డిగ్రీలు కొనుక్కుని.... ఇలా.... బలహీనుల్ని మరింత బలహీనులుగా మార్చి..... వాళ్ళ బలహీనతల్నే పెట్టుబడిగా పెట్టుకుని డబ్బు చేసుకునేవాళ్ళు డాక్టర్లు కారు! రాక్షసులు!

పచ్చిమాంసం తినే నర భక్షకులు! మీలాంటి డాక్టర్లు వున్నారని విన్నాను కానీ.... ఎప్పుడూ చూడలేదు. ఇవాళ నా ఇంట్లోనే చూస్తున్నాను. వెళ్ళండి!....



ఇంకెప్పుడూ నాక్కనిపించకండి!"

పూనకం వచ్చినట్టు వూగిపోయాడు శీను.

డాక్టర్ మౌనంగా గుమ్మంకేసి దారి తీశాడు.

"ఆగండి!" మరోసారి అరిచాడు శీను.

అతను భయంగా వెనక్కి తిరిగాడు.

కిందపడివున్న బంగారు చైను తీసి అతని జేబులోకి జారవిడుస్తూ-

"ఇంక వెళ్ళండి!" అన్నాడు శీను.

అతను బతుకుజీవుడా అన్నట్టు బైటికి నడిచాడు. అతనటు వెళ్ళగానే కింద పడి పిచ్చివాడిలా ఏడ్చాడు శీను.

"అయిపోయింది! అంతా అయిపోయింది. ఇన్ని కబంధ హస్తాలు ఏకమై నా చిన్నాని మృత్యు గృహంలోకి లాక్కెళ్తుంటే.... అర్భకుణ్ణి.... ఒకణ్ణి నే నెలా రక్షించుకోగలను" అంటూ దొర్లి దొర్లి ఏడ్చాడు.

అలాగే కళ్ళు మూసి నిద్రలోకి జారిపోయాడు. నిద్ర అనేకన్నా నిస్త్రాణ అంటే కరెక్ట్‌గా వుంటుందేమో!

(ఇంకా ఉంది)

ఎ.ఆర్. పెదపులిపాక

★ మీరు కాంగ్రెసువారా?

● అవును.

★ మీరు ప్రతిరోజూ పత్రికలు చదువుతారా?

● చదువుతాను- కొని!

★ మీ ప్రశ్నావళికి పూర్తి పేరు. వెయ్యిరెందుకు వ్రాయరా?

● పూర్తి పేరు రాయాలి. పొడి అక్షరాలు వేయడం చిన్న పల్లెల నుండి వచ్చే ఆడవారి రక్షణ కోసం. పూర్తి చిరునామాలేని కార్డులు, కవర్లు కూడా బుట్టదాఖలు.

కె.ఎస్.ఆర్. నందివెలుగు

★ అవకాశవాది అంటే ఎవరు?

● ఏ ఎండ కా గొడుగు పట్టడానికి సిద్ధంగా వుండేవాళ్ళు.

★ ఆస్తి, అంతస్తు ఐశ్వర్యం హోదా అన్నీ యిచ్చిన దేవుడు గుండెల్లో తీరని బాధని కూడా యిస్తాడెందుకు?

● లేకుంటే మనిషిని ఆ దేవుడేనా పట్టలేడని!

డి.ఎస్. కాశీబుగ్గ

★ నలుగురు స్నేహితులు కలిసారనుకోండి. సినిమాల గురించే చర్చిస్తారు. ఎందుచేత?

● అంతకుమించి వారికేం వుంటుంది చర్చించడానికి? అభిమాన సంఘాలు, ఆరాధ్య దేవతలు! నేటి యువత ఎక్కడో గాని తన చుట్టూ ఉన్న బురదనుదాటి ఆలోచించడానికేనా ప్రయత్నించడంలేదు- విస్తారమైన సమాచారం అందుబాటులో వుందినాడు. కాని ఏం లాభం? ముక్కుదాటి దృష్టి సారించని వారే- ఎక్కువ.

ఎమ్.ఆర్.ఆర్. హైదరాబాదు

★ ప్రేమ మీద ఎన్నిసార్లు జవాబిస్తారు?యింకో విషయమే లేదా? విజ్ఞాన యుతంగా యితరులిస్తున్న జవాబులేమీ చదువకూడదా?

● ఏది విజ్ఞానం? బాలశిక్షలో దొరికేదా? ఏ రిఫరెన్సు పుస్తకం చూసినా దొరికేదా? అలా అడిగిత

ప్రశ్నవాణి



-కె.రామలక్ష్మి

నేను- ఏం చదవాలో అది ఎక్కడ దొరుకుతుందో చెప్పడానికి ప్రయత్నిస్తాను. అంతేగాని కషాయం కాచి పట్టేయను! ఇక ప్రేమ! అది లేనికాలం వుంటుందా?! స్త్రీ పురుషుల మధ్య ఆకర్షణ ఒక్కటేనా ప్రేమ అంటే? ప్రేమంటే తెలియక- 'అమె ప్రేమించిందో లేదో ఎలా తెలుసుకోడం?' అని సతమతమైపోయే ఏడో తరగతి. పిచ్చిసన్నాసులకి ఏం చెప్పాలి? యిన్ని తెలుగు సినిమాలు చూస్తున్నా తెలిసి చావడంలేదు వాళ్ళకి. ప్రేమంటే తెలియడానికి వయసుండాలని చెప్పడం తప్పేమిటి? తాత్కాలికమైన పిచ్చి- పెళ్ళిలో కుదరవచ్చునేమో అని వైద్యం సూచించడంలో తప్పేమిటి?! అవసరానికి జోడించిన సెంటిమెంట్ ప్రేమ- అన్న వాస్తవం గుర్తించడం అవసరం- తల్లి తండ్రులు, స్నేహితులు- చేయలేని పని అపసవ్యంగా నేడు సినిమాలు పుస్తకాలు చేస్తున్నాయి- ఇది చాలా ప్రమాదకరమైన ధోరణి- అందుకే ఏడో క్లాసులో ప్రేమించి ఎనిమిదిలో ద్వేషించి, పూర్తిగా అక్షరాలు రాయడం వచ్చేసరికి- ఆకాశరామన్న ఉత్తరాలు రాయడమో, ఓ నవల రాయడమో చేసేయడం- మంచిదంటారా?!

వి.ఎస్.పి.ఆర్. ఖర్గపూర్

★ స్త్రీని దేవతగా ఎందుకు భావిస్తారు? అ స్త్రీ జాతినే అవమానాల కెందుకు గురిచేస్తారు?

● జన్మనిచ్చే శక్తి కలది స్త్రీ అందుకే తొలుత భయంతో దేవత అనుకోవడం జరిగి వుంటుంది.... తరవాత- తెలిపోయింది- సంఘం చట్టం తనవైపు వున్నాయని తెంచేత అలుసు- ఎదురు తిరగని వారిని అవమానించడం (చేతకానితనమే అయినా) సహజంకద.

ఎస్.వి. వడ్లమూడి

★ స్త్రీకి స్త్రీయే శత్రువంటారు. మరి మగవానికి?

● స్త్రీయే!?

టి.జె.ఆర్. విజయవాడ

★ మన దేశానికి సెక్సు ఎడ్యుకేషన్ అవసరమా?

● ఈ "జనాభా ప్రేలుడు" చూస్తూ కూడా అలా అడుగుతున్నారేమిటి స్వామి! సెక్సు అంటే బాధ్యత అని తెలియ చెప్పడం చాలా అవసరం. తనపై భారం పడదని మగాడు తప్పించుకోవడం; తనపై భారాన్ని కనీసం కాదనే హక్కు కూడా లేని దైన్యస్థితిలో అడగి వుండడం సెక్సు అవగాహన లేకనే!

ఎన్.ఎస్.బి. కోటబొమ్మాళి

★ కొన్ని బాంధవ్యాలు తెంచుకోవాలన్నా తెగవుకదా, కొందరి మనస్సులు క్షణానికోలాగా వుంటాయి- వీరి నేమనాలి?

● మనిషి తత్వం- అది- క్షణికావేశాలకి గురి అయ్యేది కొందరైతే- కొండవిరిగి మీదపడినా చెక్కుచెదరని వారు- కొందరు.

జి.వి.ఆర్. విజయవాడ

★ గురు దక్షిణ సినిమా ఆగిందని వింటున్నాం. నిజమేనా? వివరాలు చెప్పండి?

● ఎవరు చెప్పారు మీకు?! అక్టోబరు 2న ప్రారంభమై డిసెంబరు 31 లోగా సెన్సారై జనవరి 26కి విడుదల చేయాలని నిర్ణయించినట్టు వర్తమాన భోగట్టా.

ఆర్.ఎమ్.ఎస్.ఆర్. అంబుసోలి

★ ఈ సమాజంలో ఎంత మంచిగా వున్నా చెడ్డ పేరొస్తుంది.

● ఎప్పుడూ అందరినీ సంతోషపెట్టలేం అన్న సత్యాన్ని గ్రహిస్తే - మంచి చేసినా చెడ్డ పేరెందుకు వస్తుందో, చెడు చేసినా ఒకొక్కప్పుడు మంచి పేరే ఎందుకు వస్తుందో - మీకు అవగాహన అవుతుంది.

★ మీకు రాజకీయ రాజ్యమంటే ఇష్టమా? రామ రాజ్యమంటే యిష్టమా?

● ఏం రామరాజ్యం రాజకీయ రాజ్యం కాదా? పూర్వం ధైర్య సాహసాలు ప్రదర్శించి రాజ్యలక్ష్మిని వరిస్తే, ఇప్పుడు ఓట్ల వేటలో గెలిచి అధికారం చేజిక్కించు కొంటున్నారు. తేడా అట్టే లేదు.


పి.ఎస్.బి.ఆర్. కోటబొమ్మాళి

★ ప్రకృతిలో అతి తియ్యనిది స్నేహబంధమా? రక్తబంధమా?

● ప్రకృతిని మించిన తియ్యదనం ఏ బంధాలకీ వుండదు.

★ మీ ఫోటో పంపుతారా?


● మీ చుట్టుపక్కల అందుబాటులో భూత వైద్యుడున్నాడా లేదా- ముందు జాగ్రత్త పడండి.□



నాన్నా! నన్ను క్షమించవూ?

ఆకాశం నల్ల దుప్పటి కప్పుకున్నట్లు దట్టంగా మబ్బు పట్టి ఉంది. ఆ దుప్పటి మీద తెల్లని మాసికల్లా, అక్కడక్కడ నీలి రంగు ఆకాశం తొంగి చూస్తుంది. గాలి బలంగా వీస్తుండడం వల్ల, ధూళి ఎగిరెగిరి పడుతోంది.

చల్లగాలికి ఆరు బయట జామి చెట్టు క్రింద



మందరపు ఉమాలక్ష్మి

పడుకున్న రాఘవరావు ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు. సన్నసన్నగా జల్లు కురియడంతో, రాఘవరావు మంచం మీద నుండి లేవబోయాడు.

ఇంతలోనే తీవ్రంగా దగ్గు తెర రావడంతో ఉక్కిరిబిక్కిరి, అయి, మంచంలోనే కూలబడిపోయాడు. రాఘవరావు ఖణేళ్, ఖణేళ్‌మని దగ్గుతూనే ఉన్నాడు. ఉరుములు, మెరుపులతో వాతావరణం మరింత భీభత్సంగా మారింది.

సన్నగా కురిసిన జల్లు, ఉన్నట్టుండి జోరుగా కురవసాగింది. రాఘవరావు శరీరం, మంచు ముద్దలా చల్లబడిపోయింది. అతడింకా దగ్గుతూనే ఉన్నాడు. దగ్గి దగ్గి వాంతి చేసుకుంటున్నాడు. వర్షపుధారల్లో, అతడి నోటి నుండి వచ్చిన ఎఱ్ఱని నెత్తురు, కరిగి, మట్టిలో కొట్టుకుపోతుంది.

చేతి కఱ్ఱ పట్టుకొని, మెల్లగా లేవబోయి, తూలి క్రిందపడిపోయాడు. చిక్కటి బురదలో వానపాములా కూరుకుపోయాడు.

వర్షపుహోరు, ఈదరగాలి, అతడిని అడుగు ముందుకు వెయ్యనివ్వడం లేదు. గొంతు పెగుల్చుకొని "జానకీ" అని పిలిచాడు.

అక్కడే వరండాలో పడుకున్న జానకికి, వర్షపు హోరులో ఆ పిలుపు వినిపించలేదు. అంత వరకు భర్తకు సేవలు చేసి, అప్పుడే కునుకు తీసిన ఆమె గాఢ నిద్రలోకి వెళ్ళిపోయింది.

భర్త పిలుపు వినబడలేదా అన్నట్లు వర్షపు జల్లు వరండా మీద పడుకున్న జానకి మీద కొట్టింది.

చల్లని జల్లు ముఖానికి తగలడంతో ఉలిక్కిపడి కళ్ళు విప్పింది.

ఎదురుగా జామి చెట్టు క్రింద పడుకున్న భర్త మంచం వైపు చూసింది ఆత్రంగా.

అతడు మంచం మీద కనబడకపోయేసరికి, ఆత్రంగా వానలో తడుస్తూ జామి చెట్టు దగ్గరికి నడిచింది.

అక్కడ బురదలో కూరుకుపోయి ఉన్న భర్తని చూసేసరికి, గుండె ఆగినట్లయ్యింది.

"అయ్యయ్యో!- వర్షంలో పూర్తిగా

తడిసిపోయారు. త్వరగా ఇంట్లోకి నడవండి..." అని అతడిని లేవదియ్యాబోయింది.

కానీ అప్పటికే రాఘవరావుకి ఆయాసం ఎక్కువగా రావడంతో స్పృహ తప్పి, ఉన్న చోటనే కూలబడిపోయాడు.

ఇక ఏమి చెయ్యలేక నిస్సహాయంగా కొడుకు గది వైపు పరిగెత్తింది.

ఆత్రంగా తలుపు బాదింది.

విసుక్కుంటూ తలుపు తీసాడు కృష్ణ.

ఎదురుగా శోకమూర్తిలా నిల్చున్న తల్లిని చూసి "ఏంటమ్మా! ఏమైంది?" అన్నాడు చికాగ్గా!

"బాబూ! మీ నాన్నగారు స్పృహ తప్పి పడిపోయారు. కొంచెం ఆయన్ని లేవదియ్యరా! వర్షంలో తడిసిపోతున్నారు." అంది ఏడుస్తూ!

"అమ్మా! అసలే ఆయన జబ్బు మనిషి. ఆరు బయట పడుకుంటే ఏమవుతుంది?" అని విసుక్కుంటూ అక్కడ నుండి కదిలాడు.

రాఘవరావుని రెండు చేతులతో లేవనెత్తి గదిలో మంచం మీద పడుకోబెట్టాడు కృష్ణ!

జానకి ఏడుస్తూనే రాఘవరావు ఒళ్ళంతా తుడిచింది.

"బాబూ! త్వరగా వెళ్ళి డాక్టరుగారిని తీసుకురా! మీ నాన్నగారిని చూస్తుంటే నాకెందుకో భయంగా వుంది." అంది.

"ఇంత రాత్రివేళ ఏ డాక్టరును తీసుకురాను. బంగారం లాంటి నిద్ర చెడగొట్టావు. రోజు రోజుకీ ఇల్లొక నరకం లాగ తయారవుతుంది" విసుగ్గా అన్నాడు కృష్ణ!

"కృష్ణా! ఇప్పుడు నీ నిద్ర మానుకుని, డాక్టరుని తీసుకురాకపోతే! ఆయన శాశ్వతంగా నిద్రపోతారు. అప్పుడు... అప్పుడు నీకు సుఖంగా నిద్రపడుతుంది. మీ నాన్నగారు పోయిన రోజే, నన్ను కూడా ఆయనతో పాటు, సజీవ సమాధి చెయ్యి. అప్పుడు నీకు ఏ అడ్డు ఉండదు అంది కోపంగా!

"ఏమన్నా అంటే నీకు కోపం వస్తుంది. ఆ జబ్బు మనిషి పాకలో పడుకోక, తగుదునమ్మా అని

నాన్నా! నన్ను క్షమించవూ?

వానలో నుంచుని తడవడం దేనికి? ఇప్పుడు ఆయన రోగానికి, నాకెంత ఖర్చవుతుంది? ఛ! ఛ! పొత్తిగా ఇంట్లో శాంతి లేకుండా పోతుంది. అర్ధరాత్రనక, అపరాత్రనక, నేను డాక్టర్ల చుట్టూ తిరిగేసరికి సరిపోతుంది. పెద్దవాళ్ళేగాని మీరు పరిస్థితులని ఏమి అర్థం చేసుకోవడం లేదు." అని విసురుగా అక్కడ నుండి కదిలాడు.

* * *

ఆ రోజు యథాప్రకారంగా తెల్లవారింది.

రాఘవరావుకి మూడో రోజున స్పృహ వచ్చింది. ఆ మూడు రోజులూ, తిండీ, నిద్రా మాని, భర్త మంచం ప్రక్కనే కూర్చునేది జానకి.

అంత వరకు ఏడ్చి, ఏడ్చి, అలసిపోయి అలా మంచం కోడు మీద తలవాల్చి నిద్రలోకి జారిగిపోయింది జానకి.

రాఘవరావు కళ్ళు తెరిచి చూసేడు.

బుగ్గల మీద కన్నీటి చారికలతో, చిక్కి శల్యమైన రూపంతో, కళా విహీనంగా ఉన్న జానకిని చూడగానే అతడి హృదయం కలుక్కుమంది. అప్రయత్నంగా అతడి మనసు గతం వైపు పరుగులు తీసింది.

జానకి తనను పెళ్ళి చేసుకొని ఏం సుఖపడింది! తను చేసేది గుమాస్తా ఉద్యోగం. చాలీ చాలని జీతంతో, రోజులు ఈడ్చుకొచ్చేది. తను నీతికి, నిజాయితీకి కట్టుబడడం వల్ల, అందరిలాగ డబ్బు సంపాదించలేకపోయాడు. కానీ ఆ నిజాయితీయే తనని గుమాస్తా నుండి ఆఫీసరుని చేసింది. ఆఫీసరు అయాక రెండు, మూడేళ్ళు ఏం సుఖం అనుభవించిందో అంతే!

తనకి వచ్చిన ప్రావిడెంట్ ఫండ్‌తో, ఇద్దరి కూతుళ్ళ పెళ్ళి ఉన్నంతలో ఘనంగానే జరిపించాడు ఇక మిగిలినవాడు కృష్ణ! ఈ ఇంటికి, వంశానికి వాడొక్కడే వారసుడు. కృష్ణకి తను ఏమి మిగల్చలేకపోయాడు. కృష్ణకి ఎలాగో డిగ్రీ వరకు చెప్పించగలిగాడు. కృష్ణ అదృష్టమో తన అదృష్టమో గానీ, కృష్ణ కూడా తనలాగే గుమాస్తా అయ్యాడు. వాడిని ఒక ఇంటివాడిని చేసినంత వరకు నిద్రపోలేదు జానకి.

ఒకప్పుడు వాడికొచ్చే జీతం, తన చేతిలో పెట్టేవాడు. తనుఇలాగ మూల పడిన దగ్గర నుండి, ఆ జీతం కోడలి చేతిలోనే పెడుతున్నాడు. డబ్బు నీళ్ళలాగ ఖర్చయింది తన జబ్బుకి.

తనకి జబ్బు చేసిన దగ్గర నుండి, కోడలి విసుర్లు, కొడుకు నిరాదరణ గమనిస్తూనే ఉన్నాడు. తనని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిందిజానకి. పద్మా, జ్యోతి, ఒకసారి వచ్చి, తనని చూసి వెళ్ళిపోయారు. ఆ తర్వాత తన గురించే వాళ్ళకి అక్కరలేకపోయింది. ఏమిటో ఎవరికీ అక్కరలేని బ్రతుకైపోయింది.తన దగ్గర డబ్బులుంటే వాళ్ళంతా, మా నాన్నే మా నాన్నే అని తన చుట్టూ తిరగరూ.

తన కష్టాలు, సుఖాలు చెప్పుకొనేది తన ప్రాణమిత్రుడు రంగనాథం దగ్గరే! రంగనాథం లాటరి టిక్కెట్లు అమ్మేవాడు. ఎప్పుడూ తనని చూసి "ఒరే! రాఘవా! నీకేం భయంలేదు. నువ్వు త్వరలో లక్షాధికారివవుతావు? నీ బిడ్డలు నిన్ను నెత్తి మీద పెట్టుకుని పూజిస్తారు." అని ప్రతిసారి తనకొక లాటరి టిక్కెట్టు ఇచ్చేవాడు.

తనలో ఏమూలో, ఒక మూల ఆశ పుట్టడమో, రంగనాథం మాటల ప్రభావమోగాని, తనకి లాటరి టిక్కెట్టు కొనడం అలవాటైపోయింది. తన అదృష్టం బాగుండి, ఈసారన్నా లాటరిలో ఫస్టు ప్రైజు వస్తే, జానకిని ఆప్యాయంగా చూసుకుంటాడు కృష్ణ! ఇక అప్పుడు తను పోయినా ఫర్వాలేదు.

ఆలోచనలని కట్టిపెట్టి, మెల్లగా 'జానకి' అని పిల్చాడు.

నిద్రావస్థలో ఉన్న జానకి ఆ పిలుపుకే ఉలిక్కిపడి, కళ్ళు తెరచి "ఏమండి, పిలిచారా!" అంది ఆత్రంగా.

"దా.... దాహం...." అన్నాడు నోరు పెగల్చుకొని.

వెంటనే కూజాలో నీళ్ళు ఒలిపి భర్త నోట్లో పోసింది.

"ఏమండీ! ఎలా ఉందండీ!" అంది అతడి గుండెల్ని చేత్తో రాస్తూ!

"బా.... బాగానే వున్నానుగా... నువ్వు... నువ్వేం కంగారు పడకు." అన్నాడు ఆయాసంగా!

"ఏమండీ! కాస్త కాఫీ తెమ్మంటారా!" అడిగింది ఆత్రంగా.


"వద్దు జానకీ! ఒక్క నిమిషం నువ్వు నాఎదురుగా కూర్చో!" అన్నాడు ఆమె చేతిని పట్టుకొని కూర్చోమంటూ!

"ఏమిటండీ ఈ మాటలు. నాకు భయంగా వుంది" అంది ఏడుపు గొంతుతో.

"జానకీ! నాకు నీ గురించే బెంగ. నేను పోయాక కృష్ణ అసలు నిన్ను చూస్తాడా! నీకేమి మిగల్చకుండానే వెళ్ళిపోతున్నాను జానకీ!" ఆవేదనగా అన్నాడు.

"వద్దండీ. అలా మాట్లాడకండి." అంది ఏడుస్తూ.

"జానకీ! నా డైరీ ఒక్కసారి తీసుకురా!" అడిగాడు.




కోటయ్య అనుభవం- అతని నోటనే విందాం
కోటయ్యా సూరయ్యా ఇరుగు పొరుగు ఊళ్ల రైతులు. ఎన్నాళ్లనుంచో మిత్రులు. ఒకసారి అనుకోకుండా కలిశారు ...
అరె, కోటయ్యా నువ్వా!
ఏరోయ్ సూరి, ఎలాగున్నావ్!
బాగానే ఉన్నాలే. నీ ఎడ్ల గురించి రామన్న చెప్పాడు. చాలా బాధైందనుకో!
ఏంజేస్తాం... దేవుడలా పెట్టాడు.
కోటయ్య ఎడ్లు మేస్తుంటాయి... ఉన్నట్టుండి చెవులు దద్దరిల్లే శబ్దం... రాళ్లూ మట్టీ దొర్లివస్తాయి. గాభరా పడ్డ కోటయ్య ఎడ్లను కాపాడుకునే ప్రయత్నంలో...
భగవంతుడా... నా ఎడ్లను కాపాడు తండ్రీ!
ఎంత ఘోరం! ఇపుడెట్టా గడుపుతున్నావ్ మరి!
అదృష్టం కొద్దీ న్యూ ఇండియా వాళ్లతో పశువుల భీమా చేయించుంచా. లేకుంటె మునిగిపోయుండేవాణ్ణి.
... కిందటి సంతలో రెండు కొత్తెడ్లు కూడా కొన్నా!
అబ్బో! అంత డబ్బు కూడబెట్టావా!
డబ్బెక్కడ కూడబెట్టాను! పశువుల భీమా చేయించానని చెప్పాగా!
పశువుల భీమా, పశువుల భీమా అంటున్నావు. అదేమిటీ!
పశువుల భీమా అంటే... ప్రమాదంలోనో రోగంతోనో నీ పశువులు చచ్చిపోయాయంటే న్యూ ఇండియా వాళ్లు నీ నష్టానికి డబ్బు కట్టిస్తారు.
ఉట్టినే డబ్బిచ్చేస్తారా?
ఊహూం. ఏడాదికింత అని మనం కాస్త డబ్బు కట్టాలి. మన పశువు 100 రూపాయలనుకో; మహా అంటే 4 రూపాయలు చాలు!
అలాగా! ఈ సంగతి నాకు తెలీదే!
ఇప్పుడు తెల్సింది కదా! నష్టాలు వచ్చినప్పుడు భీమాయే మనకు ఆధారం!

జానకి వెంటనే ఆ డైరీ తీసుకు వచ్చి అతనికిచ్చింది.

అందులో భద్రంగా దాచిన లాటరీ టిక్కెట్ తీసి 'జానకీ! ఒక్కసారి కృష్ణని పిలు'' అన్నాడు.

''అలాగే'' అని అక్కడ నుండి కదిలింది జానకి.

''బాబూ! కృష్ణా! నాన్నగారు నిన్నెందుకో పిలుస్తున్నారు'' అంది.

''ఎందుకమ్మా! అసలే నాకు ఆఫీసుకి టైం అయిపోతుంది.'' విసుగ్గాఅన్నాడు కృష్ణ...

''అలా విసుక్కోకురా! అసలే మీ నాన్నగారి ఆరోగ్యం బాగాలేదు.'' అంది జానకి మందలిస్తున్నట్లు.

''ఎలా బావుంటుంది?చెప్పినట్లు వింటేగా!రోగిష్టి మనిషైనా ఆరుబయట పడుకుంటే ఏమవుతుంది? ఇప్పుడొక మూడు వందల రూపాయల మందులు వాడితేగాని, ఆయన మనిషవ్వడు. అసలు ఈ తప్పంతా నీది. నాన్నగారు ఏదంటే అదే చేస్తావు?'' విసుగ్గాఅన్నాడు.

''పోనీలే బాబూ! అయిపోయిందేదో అయిపోయింది. ఒక్కసారి నాన్నగారికి కనిపించి, ఆఫీసుకి వెళ్ళు.'' అని వంట గదిలోకి నడిచింది.

అక్కడ అస్తవ్యస్తంగా పడి వున్న సామాన్లన్నీ ముందు వేసుకొని, తోమడానికి కూర్చుంది జానకి.

''ఏమండీ! ఒక్కసారి ఇలా రండి.'' పిలిచింది సునీత!

''వస్తున్నా డార్లింగ్!'' అని జుత్తు గబగబా దువ్వి ''ఎందుకో శ్రీమతిగారు కాలింగ్‌బెల్ మ్రోగించారు.'' అన్నాడు కొంటెగా ఆమె కళ్ళల్లోకి చూస్తూ.

''ఈరోజు మీరు త్వరగా రావాలి.''

''ఎందుకు?'' విస్మయంగా అడిగాడు.

''షాపింగ్‌కి వెళ్లాలి.''

''షాపింగ్‌కా! దేనికి?''

''దేనికేమిటండీ! మా చెల్లెలి పెళ్ళి పట్టుమని పది రోజులైనా లేదు. దానికో చీర, జాకట్టుపీస్ తీసుకోవద్దూ! మనం రేపో, ఎల్లుండో బయలుదేరి వెళ్లాలి పెళ్ళికి.'' అంది.

''చిత్తం దేవిగారి ఆజ్ఞ! నేను నాలుగు గంటలకే వచ్చేస్తాను. మనం షాపింగ్ చేసి, అటునించి అటే.

ఫస్ట్‌షో పిక్చర్‌కి వెళ్దాం. సరేనా!'' అన్నాడు ఆమెను దగ్గరగా తీసుకుంటూ!

''అబ్బ వదలండి. మీ అమ్మగారు చూస్తున్నారు.'' అంది అతడిని విడిపించుకుంటూ!

ఇంతలో ''బాబూ!'' అన్న రాఘవరావు పిలుపు వినిపించడంతో, సునీతని వదలి ముందు గదిలోకి నడిచాడు.

''ఎందుకు నాన్నా! అంత గట్టిగా కేకలేస్తారు? అసలే మీ ఆరోగ్యం బాగు లేదు. రాత్రంతా ఆ రోజు చల్లగాలిలో పడుకుని ఇంత వరకు తెచ్చారు. ఇప్పుడిలా అరుపులు, కేకలు వేసి మరింత ఎక్కువ చేసుకోవడానికా! నాకవతల ఆఫీసుకి టైం అయిపోతుంది. ''ఏమిటో చెప్పండి.'' అన్నాడు విసుగ్గా!

''ఈరోజే సువర్ణలక్ష్మి లాటరీ ఫలితాలు తెలుస్తాయి. ఈ టిక్కెట్టు తీసి కెళ్ళి, ఈ నెంబరుకి ఏమైనా ప్రైజు వచ్చిందేమో కనుక్కోరా''

''ఈ వయసొచ్చినా ఇంకా మీకీ పిచ్చి పోలేదు.'' అని టిక్కెట్ అందుకున్నాడు.

''లేదురా కృష్ణా! ఈసారి తప్పకుండా ఈ టిక్కెట్‌కి ప్రైజు వస్తుందనిపిస్తుంది'' అన్నాడు ఆయాసంగా.

''ఎందుకలా ఎక్కువగా మాట్లాడతారు. ఆయాసం ఎక్కువైతే ప్రమాదం. కాస్త మాట్లాడకుండా కూర్చోవడం అలవాటు చేసుకోండి'' అని విసుగ్గాఅక్కడ నుండి కదిలాడు.


కొడుకు నిర్లక్ష్య వైఖరికి దీర్ఘంగా నిట్టూర్చాడు.

గుమ్మం దాటగానే లాటరీ టిక్కెట్ ముక్కలు ముక్కలుగా చింపి పారేసి ''లాటరీ వస్తుందట. ఈయనగారికి అదొక్కటే తక్కువ.'' అనుకొని అక్కడ నుండి కదిలాడు త్వరత్వరగా!

*   *   *

త్వరగా ఇంటికి వద్దామనుకున్న కృష్ణ, పని ఒత్తిడి వల్ల సాయంత్రం ఆరుగంటల వరకు ఆఫీసులో నే ఉండిపోవలసి వచ్చింది.

తను ఆలస్యంగా ఇంటికి వెళుతున్నందుకు, సునీత ఏమంటుందో, అలిగి భోజనం కూడా మానేస్తుంది.



ఏమిటో బొత్తిగా మొండిదైపోతుంది. అనుకొని ఆలోచిస్తూ త్వరత్వరగా సైకిల్ తొక్కసాగాడు.

ఒక షాపు దగ్గర జనం గుంపులుగా కూడి ఏదో అనుకుంటున్నారు.

ఏమిటో అనుకుని సైకిల్ అటు పోనిచ్చాడు.

''ఏమిటి? ఏమైంది?'' అందరూ ఇక్కడ ఎందుకు మూగారు?'' అడిగాడు ఆ గుంపులో ఒక మనిషిని.

''ఇప్పుడే సువర్ణలక్ష్మి లాటరీ ఫలితాలు తెలిసాయి. ఎవరో రాఘవరావట! అతనికి లక్ష రూపాయల ప్రైజు వచ్చింది'' అన్నాడు అతడు వెళ్ళిపోబోతూ!

''రాఘవరావా! అతనిది ఏ వీధో తెలుసా!'' ఆశ్చర్యంగా అడిగాడు.

''ఏమో! నాకు తెలియదండి. వెళ్ళి ఆ షాపతన్ని అడగండి'' అని వెళ్ళిపోయాడు.

అందరిని త్రోసుకుని లోపలకి వెళ్ళి ''ఏమండీ! లక్ష రూపాయల ప్రైజు ఎవరికి వచ్చింది?'' అని అడిగాడు ఆత్రంగా.

''మీ నాన్నకేనయ్యా! మీ నాన్న నా ఫ్రెండు. వాడి లాటరీ టిక్కెట్ నెంబరు ప్రతిసారి నా డైరీలో నోట్ చేసుకుంటాను. రిజల్ట్సు వచ్చేకన్నా ముందే వాడు నా దగ్గరికి వచ్చేవాడు. ఈ రోజు ఇంకా రాలేదు. ఈ దెబ్బతో వాడి దరిద్రం తీరింది.'' ఉత్సాహంగా అంటున్నాడు ఆ షాపు యజమాని.

కృష్ణకి ఒక్కసారి గుండె ఆగినట్లయ్యింది. లక్ష రూపాయలు... లక్ష రూపాయలు. చేజేతులారా పోగొట్టుకున్నాను. ఈ సంగతి తెలిస్తే ఆయన నన్ను క్షమిస్తారా! అనుకుని ఇక అక్కడ ఒక క్షణం నిలబడలేక గబ గబ, ఇంటి వైపు సైకిల్‌ని పోనిచ్చాడు.

ఇంటి ఆవరణలోకి అడుగు పెడుతూనే చైతన్యరహితంగా నిలబడిపోయాడు.

రాఘవరావు శవం మీద పడి, వెక్కి వెక్కి ఏడుస్తున్న జానకమ్మను ఓదార్చడానికి, ఎందరో ఆడవాళ్ళు ప్రయత్నం చేస్తున్నారు. ఆమె శోకాన్ని ఎవరూ తగ్గించలేకపోతున్నారు. సునీత ఒక ప్రక్కగా నిల్చుని ఉంది మౌనంగా!

''అమ్మా! ఊరుకో అమ్మా!'' అని ఆమెను లేవనెత్తి, కన్నీళ్ళు తుడిచాడు కృష్ణ!

కొడుకును చూడగానే ఆమె కళ్ళు గట్టు తెగిన కాల్వలయ్యాయి. ''బాబూ! మీ నాన్నగారు మనల్ని వదిలి వెళ్ళిపోయార్రా! ఇక ఆయన మనకి లేరురా లేరు.'' అంది వెక్కి వెక్కి ఏడుస్తూ.

కృష్ణ కళ్ళు అశ్రుపూరితాలయ్యాయి.

''నాన్నా! నన్ను క్షమించు నాన్నా!'' అని అతడి పాదాలు పట్టుకొని ఏడుస్తున్నాడు కృష్ణ పశ్చాత్తాపం నిండిన స్వరంతో! □

సూపర్ హీరోయిన్ విజయశాంతి సమాధానాలు



ఆర్. వేదవతి, ఆమిదాలగొంది

మీరంటే నాకెంతో అభిమానం. మీరు నటించిన చిత్రాలను తరచూ చూచి ఆనందిస్తుంటాను. నాకు మీ అడ్రసు తెలియదు. వివరంగా తెలుపరూ....

మీరు నా అభిమానిని అన్నారు. నా చిత్రాలను చూస్తున్నానని అంటున్నారు. ఊరికినే చూడ్డమే కాకుండా నేను నటించిన పాత్రలపై మీ అభిప్రాయాల్ని కూడా నాకు తెలపాలి. అందుకనే అడ్రసు యిస్తున్నా–

16, పార్థసారధిపురం, టి. నగర్, మద్రాసు – 600017.

సి. హెచ్. హనుమంతరావు, శ్రీకాకుళం,

శ్రావణిగారూ! అగ్రతారగా వున్న మీరు, మీ పేరు మీద ఒక అనాధ బాలబాలికల శరణాలయం స్థాపించాలని నా కోరిక.

మీ చక్కని సూచనకు నా హృదయపూర్వక అభినందనలు. మీ సూచనను ఆలోచించి నా అభిప్రాయాన్ని త్వరలో పత్రికా ముఖంగా తెలియ జేస్తాను.

స్వర్ణలత. యన్. జగన్నాధపురం

స్త్రీని "దేవత" అంటారు. ఎందుకని అంటి?

ఎటువంటి విషయాన్నయినా కడుపులో దాచుకో గలదు. ఎట్లాంటి సమస్యనయినా అర్థం చేసుకుని సాగి పోగలదు. ఏ పరిస్థితిలో నయినా భర్త మాటను జవదాటక తన జీవితాన్ని సుఖమయం చేసుకుంటుంది.

వాసాపురం ప్రహ్లాద, నంద్యాల

"రామ్ తేరి గంగామైలి" చిత్రంలో మందాకిని నటించిన పాత్ర మీకు వస్తే నటిస్తారా?

తప్పకుండా!

డి. హెచ్. నాగేశ్వరరావు, అద్దంకి

మీరు దాదాపు అందరు హీరోలతోనూ నటించారు. మా అభిమాన హీరో కమలహాసన్‌తో నటించి మా కోరిక ఎప్పుడు తీరుస్తారు?

సమయం ... సందర్భం ... అవకాశం అన్నీ కలిసి వస్తే తప్పక నటిస్తాను.

కె. సరోజినీదేవి, పలాస

అక్కా! నటనా సామర్థ్యంలో మీకున్న ప్రత్యేకత ఏమిటి?

మీలాంటి చక్కని అభిమానిని పొందడం.

ఉత్తమ ప్రశ్న

యం. వి. జయశ్రీ, విజయనగరం

"ప్రతిఘటన" సినిమా ప్రజల్ని అంతగా ఆకర్షించు కోవటానికి గల కారణం ఏమిటంటారు?

చక్కని కథ.... ఆ కథలోని పాత్రలు. ఆ పాత్రలు నిజ జీవితానికి దగ్గరగా ఉండటమే!

వి. ఉషాసంధ్య, పెదగోపవరం

నా దృష్టిలో దేవుడు లేడు అని అంటాను. మీ దృష్టిలో దేవుడు వున్నాడా? లేడా?

ఇది తెగని సమస్య. దేవుడు వున్నాడనివాదించే వాళ్ళు ... లేడు అని చెప్పేవాళ్ళు మరికొంతమంది వున్నారు. ఈ జటిలమైన ప్రశ్నను మహా మహుల్లాంటి పెద్దల్ని అడిగితే బాగుంటుంది. నాదో చిన్న ప్రశ్న దీనికి సమాధానం వ్రాయండి. సృష్టిలో విత్తు ముందా? చెట్టు ముందా? ఏది ముందు పుట్టింది చెల్లెమ్మా?

యస్. మహాలక్ష్మి, శ్రీకాకుళం

మీరు తెలుగు సినిమాల్లోనే వుండిపోతున్నారా? లేక హిందీ సినిమాల్లో కూడా నటిస్తారా?

ఇప్పటివరకూ హిందీ చిత్రాల్లో నటించాలనే అభిప్రాయం నాకు లేదు.

గుడిమెట్ల పద్మ, విశాఖపట్నం

మీరే ముఖ్యమంత్రి అయితే స్త్రీలకు చేసే ఉపకారం ఏమిటి?

ఉపకారం చేసేది -

ముఖ్యమంత్రిని అయినప్పుడు కదా!

వేముల శంకర్, మందమర్రి

"ఉత్తమ నటి" అవార్డులు ముందు చూపు కంటాను. మీరేమంటారు?

మీతో ఏకీభవిస్తాను.

వై. రామచంద్రయ్య, రాజంపేట

సినిమాకు మంచిపేరు రాకపోయినా బాగా నటించాము అన్న తృప్తి గొప్పదా? పేరు వచ్చింది అనే తృప్తి గొప్పదా?

చిత్ర విజయమే నటీనటులకు తృప్తిని యిస్తుంది.

బి. త్రినాధ్‌కుమార్, పాశర్లపూడి

మీరు నటించిన చిత్రం మొదటి రోజునే చూడాలనిపిస్తుంది. ఎందుకనంటారు?

నా నటనపై మీకున్న అభిప్రాయానికి.... అభిమానానికి కృతజ్ఞతలు.

పి. శ్రీనివాసరావు, అగిరిపల్లి

శాంతంతో విజయాన్ని సాధిస్తున్న మీరు ఓర్పుతో నేర్పుగా సమాధానాలివ్వగలరా?

ప్రతివారం "ఆంధ్ర సచిత్ర వారపత్రిక" చదువుతున్నారుగా! □

కూపన్

ఆంధ్రసచిత్ర వారపత్రిక
విజయశాంతి సమాధానాలు

ప్రశ్న : ______________________________

____

పంపిన వారి పేరు : ______________________________

పూర్తి చిరునామా : ______________________________

సినిమా



"తాండ్ర పాపారాయుడు"లో జయసుధ

యార్లగడ్డ వెంకన్న చౌదరి ఆర్ట్ మూవీస్ "ప్రేమ కిరీటం"

"వచ్చే ఏప్రిల్‌లో మా నాన్నగారి తొలి వర్ధంతి తర్వాత ఆయన పేరు మీద నెలకొల్పిన సంస్థ బానర్‌లో "ప్రేమ కిరీటం" అనే చక్కని చిత్రాన్ని ప్రముఖ తారాగణంతో ప్రారంభిస్తాం. శ్రీమతి యార్లగడ్డ ప్రభావతి నిర్మాత. పలు సుప్రసిద్ధ దర్శకుల వద్ద సహ దర్శకునిగా పని చేసిన ఒక యువకుని డైరెక్టర్‌గా పరిచయం చేయబోతున్నాం" అంటూ యార్లగడ్డ శంభుప్రసాద్ మరికొన్ని విశేషాలు తెలిపారు.

"అభినం



టి. సుబ్బరామిరెడ్డి చిత్రాలు

ప్రముఖ పారిశ్రామిక వేత్త, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులు, కళాబంధు, టి. సుబ్బరామిరెడ్డి సమర్పణలో మహేశ్వరి పరమేశ్వరి ఫిలిమ్స్ పతాకంలో హిందీలో ఘన విజయం సాధించిన "నసీబ్" చిత్రం ఆధారంగా అక్టోబర్ 1న కొత్త చిత్రానికి అంకురార్పణ జరుగుతుంది. వెంకటేశ్, అర్జున్, కార్తీక్, శోభన, రజని, రావు గోపాలరావు, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య ప్రభృతులు పాల్గొంటారు. చక్రవర్తి సంగీతం, ఎస్. గోపాలరెడ్డి ఛాయ. గీతా సుబ్బారావు నిర్మాణతతో కె. మురళీ మోహనరావు దర్శకుడు. డిసెంబర్‌లో చిత్రీకరణ ముగుస్తుంది. చిరంజీవి, రజనీకాంత్, శ్రీదేవితో వచ్చే జనవరిలో ప్రారంభించే చిత్రానికి ఎ. కోదండరామిరెడ్డి దర్శకుడు. పరుచూరి సోదరులు స్క్రిప్టు తయారు చేస్తున్నారు. పి. శశిభూషణ్ నిర్మాత.

"కాబోయే అల్లుడు"

"కొంటె కాపురం" అనంతరం రేలంగి నరసింహారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎస్. వి. ఎస్. సోదరులు నిర్మించే పై వినోదాత్మక చిత్రంలో తెరముందు చంద్రమోహన్, రాజేంద్రప్రసాద్, అశ్విని, కల్పన, గొల్లపూడి, వేలు, వీరభద్రరావు, వై. విజయ, తెర వెనుక కాశీవిశ్వనాథ్, రవీంద్రబాబు, చక్రవర్తి, కోటేశ్వరరావు, లీలాకృష్ణ, శివసుబ్రహ్మణ్యం, బాలకృష్ణ, కె. ఎస్. ఎన్. మూర్తి కృషి చేస్తారు.

విశేషాలు

_జి.వి.జి.

1979 నుంచి యార్లగడ్డ రాజ్యలక్ష్మి వెంకన్న చౌదరి కళాపీఠం ప్రతి ఏటా జనవరి 2న వివిధ రంగాలలో విశేష సేవలు సల్పిన పది మంది ప్రముఖులను సత్కరిస్తూ వచ్చింది. ఈ ఏడు నుంచి శంభుప్రసాద్ జన్మదినమైన ఆగస్టు 4న ఈ సన్మానోత్సవం జరుగుతుంది. ఈ ఏడు సావిత్రి స్మారక అవార్డు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సుహాసినికి ప్రదానం చేయబడింది. కొత్తగా ఈ సంవత్సరం నుంచి యార్లగడ్డ వెంకన్న చౌదరి మెమోరియల్ అవార్డు లక్ష రూపాయల నగదు దేశ విదేశాలలో ఏ రంగంలోనైనా గణనీయమైన సేవ చేసిన వారికి అందజేయబడుతుంది.



"బ్రహ్మరుద్రులు"లో రజని

రస'లో శోభన



"శ్రీమతి కానుక"లో త్రివేణి ఆదరణ

ఎంతో జాలిగొలిపే స్థితిలో ఉన్న స్వప్న (శోభన)ను చూసి త్రివేణి (కీర్తి) "చూపు లేకపోయినా-భర్తనూ, బిడ్డనూ చూసుకుంటూ సంసారం చేసే మీ ఓర్పుకి, మీ వ్యక్తిత్వానికి చేతులెత్తి దణ్ణం పెట్టొచ్చు, స్వప్నగారూ!" అంది.

"పశ్చాత్తాపం ఆలస్యంగా వచ్చినట్టే - ఈ ఓర్పు, ఈ పద్ధతి అన్నీ కూడా నా బ్రతుకులో ఆలస్యంగా వచ్చాయి", అంది స్వప్న.

"చూడండి. మీ కష్టాలన్నీ నేను పూర్తిగా పోగొట్ట లేక పోవచ్చుగాని, మా వారితో మాట్లాడి, మీ ఆయనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించి, నాకు చేతనైనంత సాయం చేస్తాను", అంది త్రివేణి.

కృతజ్ఞతగా స్వప్న చేతులు జోడించి నమస్కరించింది.

సుమన్ హీరోగా అనిల్‌కుమార్ దర్శకత్వంలో డి. కాశీవిశ్వనాధరావు నిర్మిస్తున్న శ్రీ ధైర్యలక్ష్మి పిక్చర్స్ "శ్రీమతి కానుక"లో ప్రభాకరరెడ్డి, నూతన్‌ప్రసాద్, కాంతారావు, రాజేవర్మ, శ్రీలక్ష్మి, మాస్టర్ కార్తీక్ ఇతర పాత్రధారులు. సత్యానంద్ మాటలు, చక్రవర్తి సంగీతం, శరత్ ఛాయ, కె. ఎల్. ధర్ శిల్పం, వి. నాగేశ్వరరావు సహకార దర్శకత్వం, సలీం నృత్యాలు, సాహుల్ సాహసాలు, ఆదుర్తి సాయిభాస్కర్ సంయుక్త దర్శకత్వం, ధవళ చిన్నారావు ప్రొడక్షన్, కోటగిరి గోపాలరావు ప్రొడక్షన్‌తో డి. అశోక్ నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అక్టోబర్ విడుదల.



విజయవాడ శ్రీ ఆర్యవైశ్య లక్ష్మీనారాయణ మండపంలో జై భవాని పిక్చర్స్ "శ్రీ కనకదుర్గ దీక్షా మహాత్మ్యం" చిత్ర నిర్మాణానికి జరిగిన ప్రారంభ సభలో శ్రీ బాలాజిస్వామి జ్యోతిని వెలిగించినప్పటి చిత్రం. దుర్గాదీక్షా మూలాచార్య శ్రీ రాచకొండ కామేశ్వరరావు, శ్రీ నేరెళ్ల లక్ష్మణరావులను కూడా చిత్రంలో చూడవచ్చు.

రామోజీరావు చిత్రం "పూజకు పనికిరాని పువ్వు"

"కడుపు కూటికి జారిణిలవుతున్నారా, కాలు జారి జారిణిలవుతున్నారా, కర్మకొద్దీ జారిణిలవుతున్నారా? పూజకు పనికిరాని పువ్వులా వ్యభిచారమనే ఊబిలో పడిపోయిన వారకాంతలకు విముక్తి ఎలా – అనే అంశంపై కాశీవిశ్వనాథ్ చాలా

సినిమా


కాలం క్రితం రాసిన ఇతివృత్తం. ఆగస్టు 4 నుంచి 15 వరకు మొదటి షెడ్యూల్ జరిగింది" అన్నారు ఎ. మోహన్‌గాంధి. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో సి. హెచ్. రామోజీరావు నిర్మిస్తున్న ఉషా కిరణ్ మూవీస్ వారి మరో విశిష్టమైన చిత్రమిది. తులసి, శేఖర్ సుమన్, హరిప్రసాద్, నూతన్‌ప్రసాద్, సాక్షిరంగారావు, చలపతిరావు, అమిర్, బాలాజి, వై. విజయ, ప్రమీల, గెస్టులుగా వేలు, రాళ్ళపల్లి, వీరభద్రరావు, రచయిత కాశీవిశ్వనాథ్ పాల్గొంటున్నారు. వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, ప్రసాద్‌బాబు ఛాయ, భాస్కరరాజు శిల్పం, ఎ. పి. స్వామి ప్రొడక్షన్, గౌతం రాజు కూర్పు, సాయికృష్ణ సహకార దర్శకత్వంతో అట్లూరి రామారావు నిర్మాణ సారథి.

నెఫ్జా తరపున ప్రముఖ గాయకుడు శ్రీ జేసుదాసుని సన్మానించి "గానగంధర్వ" బిరుదు ప్రదానం చేస్తున్న జిల్లా జడ్జి శ్రీ శివసాంబమూర్తి, నెఫ్జా సుందరరామిరెడ్డిని కూడా చిత్రంలో చూడవచ్చు.



జేసుదాసుకు నెఫ్జా సన్మానం- "గాన గంధర్వ" బిరుదు ప్రదానం

నెల్లూరు ఫిలిం జర్నలిస్టుల అసోసియేషన్ వారు ఆగస్టు 17న నెల్లూరు టౌన్ హాలులో జాతీయ బహుమతి గ్రహీత శ్రీ జేసుదాసుకు సన్మానం చేసి "గాన గంధర్వ" బిరుదు ప్రదానం చేసారు. ఈ సభకు జిల్లా జడ్జి శ్రీ శివసాంబమూర్తి అధ్యక్షత వహించారు. డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సంజీవరావు



కొత్త వాళ్లకి డైరెక్షన్ అవకాశం ఇస్తారని తెలిసి వచ్చాను! ఆ అవకాశం నాకివ్వండి సార్!

ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శ్రీ జేసుదాసుని నెఫ్జా తరపున జిల్లా జడ్జి శ్రీ శివసాంబమూర్తి ఘనంగా సన్మానించి గాన గంధర్వ బిరుదును ప్రదానం చేసారు. నెఫ్జా సుందరరామిరెడ్డి సన్మాన పత్రాన్ని చదివి డాక్టరు శ్రీధర్ ద్వారా శ్రీ జేసుదాసుకి అందచేశారు. శ్రీ జేసుదాసు మాట్లాడుతూ నెల్లూరు ఫిలిం జర్నలిస్టుల ద్వారా తను సన్మానించబడి బిరుదును అందుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని, ఇన్ని వేల మంది అభిమానులు ఈ సభకు విచ్చేసి తనను ఆశీర్వదించడం తన పూర్వజన్మ సుకృతమని అన్నారు. సన్మానానంతరము తనకు జాతీయ అవార్డును తెచ్చిపెట్టిన హిందీ సినిమా 'చిత్ చోర్' పాటలను, రాష్ట్ర అవార్డును తెచ్చి పెట్టిన 'మేఘసందేశం' పాటలను తన తీయని కంఠంతో గానం చేశారు.

లైట్స్! సౌండ్!! కెమెరా!!! టేక్‌వన్...




తారాపథానికి
కరదీపిక!

సినిమా రంజని

సచిత్ర సినిమా వారపత్రిక

త్వరలో వస్తోంది!



DESIGNED BY P A RANGA

ఆంధ్రపత్రిక సంస్థనుంచి

మరో ఆణిముత్యం!!



"సక్కనోడు"లో శోభన్‌బాబు, విజయశాంతి



"చాణిక్య శపథం"లో విజయశాంతి, చిరంజీవి

"అష్ట లక్ష్మీ వైభవము"లో మహిషాసురుని మదం

వెండి కొండ మీద పార్వతీ పరమేశ్వరులు ఆసీనులై ఉండగా మహిషాసురుడు (రంగనాథ్) వచ్చి నమస్కరించాడు.

"నాయనా, మహిషా! పరిలేని భక్తుడవు కదా? సరస్వతి దేవిని ఎందుకు అపహరించావు?" ప్రశ్నించాడు శివుడు.

"హ హ హ! అపహరించుకు పోలేదు, దేవరా! సరస్వతి కటాక్షం పొందుకున్నానే.... అయితే, వదిలేస్తా. మరి– నాకో చిన్న వరం...." అంటం జాస్తగాని ఏ పని కానన్నట్టుగా అడిగాడు మహిషాసురుడు.

"కోరుకో!" అన్నాడు బోలా శంకరుడు.

మరణం లేని వరం ఎలాగూ ఉంది. శత్రువు లెవరైనా చేయి చేసుకున్నారే అనుకో.... నా రక్తం చిందిందే అనుకో.... ఆ చిందిన రక్తంలో బొట్టు బొట్టుకూ మహిషాసురుడు జన్మించే వరమొక్కటి కావాలంతే."

అతని కోరికలోని అంతరార్థాన్ని గ్రహించలేక "తథాస్తు," అన్నాడు శివుడు.

అంతే.... "ఏరా, శంకరా! వరాలిస్తున్నట్టే ఇస్తూ. మా దేవుడిలాగే నటిస్తూ, గతంలో మా అసురులనందర్ని అంతం చేశావటగా! నిజమేనా?" అంటూ పర గర్వోన్మత్తుడైన మహిషాసురుడు గదను శివుని మీద ప్రయోగించబోగా శివుడు అంతర్ధాన మయ్యాడు. వికటాట్టహాసం చేస్తూ

సినిమా

పార్వతీదేవిని నందితో సహా ఎత్తుకు పోయాడు మహిషాసురుడు.

ఎంతటి వారికైనా కర్మానుభవం తప్పదు కదా?

శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ ప్రసాదితమైన "అష్టలక్ష్మీ వైభవము" చిత్రాన్ని ఎ. ఎస్. రావు



"పసుపుతాడు"లో రాధ, శరత్‌బాబు

దర్శకత్వంలో పల్లపనేని లక్ష్మదాసు నిర్మిస్తున్నారు.

సెప్టెంబర్ మొదటి వారంలో ఎ. వి. ఎం. వారి "మారుతి"

ఎ. వి. ఎం. వారి చిత్రమంటే రసవత్తరమైన కథ, కథనంతో పాటు మిగతా హంగులన్నీ సమపాళ్ళలో ఉంటాయి. అందుకే ఆ సంస్థ తీసే చిత్రాలన్నీ ఘనవిజయం సాధిస్తుంటాయి. ఆ కోవకు చెందిన మరో ఆణి ముత్యమే "మారుతి". సుమన్, రజని, రంగనాథ్, రాజా, సాక్షి రంగారావు, వేలు, వీరభద్రరావు, రాజసులోచన, అనూరాధ, మాస్టర్ టింగుతో పాటు 'రాము' అనే వానరం నటించింది. "ఈ సాంఘిక చిత్రంలో ఆంజనేయస్వామి కూడా దర్శనమిస్తారు." అని తెలిపారు నిర్మాత ఎ. వి. ఎం. కుమరన్. ఆకెళ్ళ మాటలు, జాలాది పాటలు, చక్రవర్తి సంగీతం, కుమార్ ఛాయ, నాగరాజారావు శిల్పం, చిన్ని నృత్యాలు, జూడో రత్నం సాహసాలు, గోపి సహకార దర్శకత్వం, టి. వి. నరసింహారావు సంయుక్త దర్శకత్వం, తాండవ కృష్ణ ప్రొడక్షన్ నిర్వహించారు. రామనారాయణ కథ, స్క్రీన్‌ప్లే సమకూర్చిన ఈ విశిష్టమైన చిత్రానికి తొలిసారిగా దర్శకత్వం వహించిన యువకుడు ఎం. సుగంధరమేష్‌రాజ్. "తల పండిన దర్శకుల జాబితాలో చేరిపోతా"రని మరో నిర్మాత ఎ. వి. ఎం. కె. షణ్ముగం తెలిపారు.

శోభన్‌బాబు, బాపు కాంబినేషన్‌లో "కల్యాణ తాంబూలం"

"ఊటీ, గోదావరి తీర ప్రాంతాలలో అక్టోబర్ 1 నుంచి షూటింగ్," అన్నారు ప్రముఖ పంపిణీదారులు వై. హరికృష్ణ. ఈయన సారథ్యంలో వై. రాజ్యలక్ష్మి నిర్మించే శ్రీనికేతన్ వారి "కల్యాణ తాంబూలం" చిత్రంలో శోభన్‌బాబు, విజయశాంతి, శరత్‌బాబు, కోట శ్రీనివాసరావు, వేలు ఆదిగా గల వారు పాల్గొంటారు. ముళ్ళపూడి వెంకటరమణ కథ, మాటలు సమకూర్చారు. కె. వి. మహదేవన్ స్వరకల్పనలో వేటూరి, సీతారామ శాస్త్రి గీతాలు రాశారు. శరత్ ఛాయ, తోట తరణి శిల్పం, కె. వి. రావు సంయుక్త దర్శకత్వం, కె. గంగాధరరావు ప్రొడక్షన్, గౌతంరాజు కూర్పుతో వై. చిన్నబ్బాయి నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు.

కృష్ణ, కోదండరామిరెడ్డి కాంబినేషన్‌లో బాల బాలాజీ ప్రొడక్షన్స్ తొలి చిత్రం

"ఆగస్టులో మొదటి షెడ్యూల్ పూర్తి చేశాం. సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకు జరిగే తదుపరి షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది" అన్నారు ఎ. కోదండరామిరెడ్డి. ఈయన దర్శకత్వంలో బి. హెచ్.



"అష్ట లక్ష్మి వైభవము"లో కె. ఆర్. విజయ

అజేయకుమార్ నిర్మించే బాల బాలాజీ ప్రొడక్షన్స్ తొలిచిత్రంలో కృష్ణ సరసన విజయశాంతి నాయిక. సత్యనారాయణ, రంగనాథ్, రావుగోపాలరావు, గొల్లపూడి, చలపతిరావు, శారద, అన్నపూర్ణ, శ్రీలక్ష్మి ఇతర పాత్రధారులు. పరుచూరి సోదరులు కథ, మాటలు సమకూర్చారు. వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, సుధాకరరెడ్డి ఛాయ, శ్రీనివాసరాజు శిల్పం, చలసాని రామారావు సంయుక్త దర్శకత్వం, సలీం నృత్యాలు, చంద్రశేఖర్ – రమణారావు ప్రొడక్షన్, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రంలో పరుచూరి గోపాలకృష్ణ ఒక ప్రత్యేక పాత్రలో కనిపిస్తారు.

"చిలిపి దంపతులు"

"సంపూర్ణ వినోదాత్మక చిత్రం," అన్నారు రేలంగి నరసింహారావు. ఈయన దర్శకత్వంలో పెళ్ళకూరు అమరేంద్రరెడ్డి నిర్మిస్తున్న హరిత చిత్ర మూవీస్ వారి పై చిత్రంలో చంద్రమోహన్, అశ్విని, నూతన్‌ప్రసాద్, వేలు, వీరభద్రరావు, వై. విజయ, నిర్మల వగైరా నటవర్గం. దివాకర్ బాబు కథ, మాటలు రాశారు. సాలూరి వాసూరావు స్వరకల్పనలో ఆత్రేయ, సి. నారాయణరెడ్డి, సీతారామశాస్త్రి గీతాలు రాశారు. బి. కోటేశ్వరరావు ఛాయ, డి. రాజగోపాల్ కూర్పు, ఎ. జగన్మోహనరెడ్డి నిర్వహణ, వి. రామసుబ్బారెడ్డి పర్యవేక్షణతో కె. వెంకటరెడ్డి ప్రొడక్షన్ డిజైనర్. పెళ్ళకూరు వెంకట హరీష్ సహనిర్మాత. □

"శ్రావణ మేఘాలు"లో మురళీమోహన్, భానుప్రియ



"మామ కోడలు సవాల్"లో కల్యాణచక్రవర్తి, కల్పన



అభిమాన తారలపై అభిప్రాయం

నా అభిమాన నటి విజయశాంతి. నటనలో తన ప్రతిభను నేటి భారతం, దేశంలో దొంగలు పడ్డారు, ప్రతిఘటన, వందేమాతరం చిత్రాలలో నిరూపించుకున్నారు. ఒక్కొక్క చిత్రంలో ఒక్కొక్క రకంగా, ఉదా:- దేశంలో దొంగలు పడ్డారులో శాంతియుతంగా, వందేమాతరంలో ఆవేశంగా, ప్రతిఘటనలో ఆలోచన, ఆవేశాల కలయికతో





అద్భుతంగా నటించారు. తన ప్రతిభను ఇంత మంచి చిత్రాల ద్వారా నిరూపించుకొని అగ్రశ్రేణి తారగా వెలుగుతున్నారు. ఇంత ప్రతిభావంతురాలైన ఈమెను ఛాలెంజ్, అగ్నిపర్వతం చిత్రాలను చూస్తే విమర్శించక తప్పదు. కారణం ఆ చిత్రాలలో దుస్తుల అలంకరణ, ఓవర్ మేకప్‌ల వల్ల ఆ "శాంతి" ఈ "శాంతి" ఒక్కరేనా! అని ఆశ్చర్యపోతాం.

విజయశాంతి, "నేను చిలిపిగా కూడా నటించగలను సుమా!" అని "కొండవీటి రాజా"లో తన ప్రతిభను నిరూపించుకుంది. ఈమె సాధ్యమైనంత వరకు మంచి చిత్రాలలోనే నటించాలని కోరుకుంటున్నాను. నటిగా ఎంతో ఉన్నతంగా పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నాను.

- ఎన్. సుబ్బలక్ష్మి, నర్సీపట్నం

★ ★ ★

చలన చిత్ర సామ్రాజ్యపు "సింహాసనం" అధిష్ఠించి, సాహస ప్రయోగాలు చేయడంలో సిద్ధహస్తునిగా, విజయాలను వరించడంలో అగ్రగణ్యుడుగా, నిత్య నూతన నాయకునిగా, సంచలన నిర్మాతగా, అగ్ర




దర్శకునిగా, స్టూడియో అధినేతగా చరిత్ర సృష్టించిన కృష్ణ "సింహాసనం" చిత్రంలో రెండు విభిన్న పాత్రలు పోషించడమేకాక కథ, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్, నిర్మాణం, దర్శకత్వం బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. దర్శకుడిగా ఇది తొలి చిత్రం అయినా ఘన విజయాన్ని సాధించారని కృష్ణ అభిమానిగా చెప్పుటకు నేను గర్వపడుతున్నాను.

– పి. ప్రతాప్, పొంకాల

★ ★ ★

ఇండియన్ సూపర్‌స్టార్, డైలాగ్స్ చెప్పడంలో, ఫైట్స్ చేయడంలో తనకంటూ ఒక స్టయిల్‌ను ప్రేక్షకుల హృదయాలలో స్థిరపరచుకున్న రజనీకాంత్ నా అభిమాన నటుడు. ఈయన నటించిన చిత్రాలు: తొలిరేయి గడిచింది, ఆమె కథ, అన్నదమ్ముల సవాల్, ఇద్దరూ అసాధ్యులే, చిలకమ్మ చెప్పింది, టైగర్, మాయదారి కృష్ణుడు, అంతులేని కథ, జీవనపోరాటం. ఈ తొమ్మిది స్ట్రెయిట్ టేక్ చిత్రాలలో తెలుగు భాష తెలియని రజనీకాంత్ "తొలిరేయి గడిచింది" చిత్రంలోని తన గెస్టు పాత్రకు మాత్రం తను స్వంతంగా మాట్లాడారు. "ఆమె కథ" చిత్రంలో చక్రవర్తి (డబ్బింగ్ చెప్పారు) మాట్లాడారు. "అంతులేని కథ", "చిలకమ్మ చెప్పింది" చిత్రాలలో వల్లం నరసింహారావు మాట్లాడారు. మిగతా ఐదు చిత్రాలకు ఫటాఫట్ జయలక్ష్మి తండ్రి దశరథరామిరెడ్డి డబ్బింగ్ చెప్పారు. ఐతే తమిళం నుండి తెలుగులోకి అనువదించిన చిత్రాలు కోకొల్లలు. రజనీకాంత్ హిందీ చిత్రాలలో




ప్రసిద్ధికెక్కడం తెలిసిన విషయమే. రజని నటించిన "అంధాకానూన్, గిరఫ్తార్, మేరీ అదాలత్, జాన్ జాని జనార్ధన్, భగవాన్ దాదా, బేవఫాయి" చిత్రాలలోని నటన యావత్ భారత దేశపు ప్రశంసలు అందుకున్నది. హిందీ భాషను అనర్గళంగా మాట్లాడే రజనీకాంత్ రాబోయే హిందీ చిత్రాలలో వెరైటీ పాత్రలు పోషించి ఇంకెందరో అభిమానం చూరగొనాలని నా కోరిక. దయచేసి అప్పుడప్పుడు తెలుగు చిత్రాలలో నటించి ఆంధ్రులకు ఆనందాన్ని కలుగ చేయాలని నా అభిమాన నటుణ్ని హృదయపూర్వకంగా ఆంధ్ర సచిత్ర వారపత్రిక ద్వారా కోరుకుంటున్నాను.

-శ్రీమతి డి. భవానిరాణి సౌందర్‌రాజ్,
ఏంచిపేట, విజయవాడ

★ ★ ★

నా అభిమాన నటి, వాణిశ్రీ వారసురాలు, నంది అవార్డు గ్రహీత, ఉత్తమ నటి, నేటి మేటి సూపర్ హీరోయిన్ "జయసుధ". "పండంటి కాపురం", చిత్రంతో చిత్ర సీమలోకి ప్రవేశించి, మెల్ల మెల్లగా కథానాయికల లిస్టులో చేరి, తర్వాత ఉన్నత శిఖరాలను అధిగమించి, ఇప్పుడు తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకుని, తన నటనతో పరిశ్రమలో అందరిచేత "భేష్" అనిపించుకున్నది.

నటనాకాశంలో తానొక తారగా వెలగాలని, ప్రేమాభిషేకం, మేఘసందేశం- ఇంకా ఎన్నో చిత్రాల్లో, వివిధ రసాలను పోషిస్తూ, "ఆడదంటే అబలకాదు సబల" అని తన హావభావ ప్రకటనలతో "గృహప్రవేశం, ఆక్రందన" చిత్రాలలో నిరూపించారు.




అంతేకాక ప్రస్తుత చిత్ర పరిశ్రమలో గొప్ప మార్పుగా హీరోయిన్ ఓరియంటెడ్ చిత్రాలను మరల తన నటనాశక్తి ద్వారా వెలుపలికి తెచ్చారు. ఇంత చక్కటి నటి, మన తెలుగు చిత్రసీమకు లభించడం కళామతల్లి అదృష్టం. కాని ఈ నటి తాను త్వరలో చిత్రసీమ నుండి రిటైరవుతానని ప్రకటించి, నాలాంటి అభిమానుల్ని నిరాశ పరిచారు. తర్వాత నిష్క్రమించరని తెలిసి చాలా ఆనందించాము. ఇలాంటి నటీమణులు తెరకు ఎంతైనా అవసరం కాబట్టి ఈ నటి తన చక్కటి నటనతో మరికొన్ని మంచి కథాబలంతో, ఫామిలీ సెంటిమెంట్ చిత్రాలను అందిస్తారని వారి అభిమానిగా ఆశిస్తున్నాను.

– బి. లీలావతి, తిరుపతి


★ ★ ★

తెలుగు చలన చిత్రసీమలో అతి తక్కువకాలంలో అగ్రకథానాయకునిగా వెలుగొందుతున్న మా యువరత్న బాలకృష్ణగారు నటించిన 'దానవీర శూరకర్ణ' చిత్రంలో వారి నటన చూసి వారి అభిమానిగా మారాను. బాలకృష్ణగారు మరింత




ఇమేజ్ పెంచే మంగమ్మగారి మనవడు, కథానాయకుడు, పట్టాభిషేకం, ముద్దుల కృష్ణయ్య, సీతారామ కళ్యాణం లాంటి చిత్రాలలో నటించాలని కోరుతున్నాము. పౌరాణిక, జానపద చిత్రాలలో "నటరత్న" అంతటివారు కావాలని ఆశిస్తూ.....

పి. నాగేంద్రరెడ్డి, భద్రాచలం □



పోకూరి బాబూరావు సమర్పించు
ఈతరం పిక్చర్స్
రేపటి పౌరులు
కృష్ణ
పోకూరి వెంకటేశ్వరరావు
కృష్ణా-గుంటూరు
వసుధా చిత్ర
A JAYADS
చక్రవర్తి*R. రామారావు*M.V.S. హరనాథరావు*గౌతమ్‌రాజు
నైజాం: శ్రీ వెంకటకృష్ణా ఫిలింస్; సీడెడ్: శ్రీనాగార్జున ఫిలింస్; వైజాగ్-శ్రీకాకుళం: శ్రీ కాంతిపిక్చర్స్; వెస్టు: ఉషాపిక్చర్స్;
నెల్లూరు: శ్రీ వెంకటేశ్వర ఫిలింస్;
ఈస్టు: మయూరి ఫిలింస్,

బెలామగ్గి

టి.పి.యన్.మూర్తి

రాత్రి పది గంటలయింది. అదే పనిగా కూచొని అప్పటికి రెండు పెట్టెల సిగరెట్లు తగలేసాడు విశ్వనాధం. జుట్టు పీక్కున్నాడు. ఎంత ఆలోచించినా, ఎంత బాధపడ్డా తన చేతకానితనానికి కారణం తెలియకుండాపోతోంది.

తను ఏ కథ వ్రాసినా వేలాది పాఠకులు హర్షాన్ని వెలిబుచ్చడం తనకి తెలుసు. సినిమాలో ఏ సీనుకి డైలాగులు వ్రాసినా ప్రేక్షకుల హర్షధ్వానాలు తనకి తెలుసు.

కాని ఈ ఫీల్డులో నెగ్గుకురాలేకపోతున్నాడు. కారణం!

మర్రి చెట్టు నీడన ఏ మొక్కా ఎదగదు.

ప్రఖ్యాత రచయితగా, యావదాంధ్ర దేశ పాఠక లోకాన్ని తన రచనలతో చక్కిలిగింతలు పెట్టి నవ్వించి, ప్రేమ సన్నివేశాల్లో ఏవేవో లోకాల్లో విహరింప చేసి, విషాద సన్నివేశాల్లో గుండెలు బరువెక్కించి ఓహో రాజారావ్! హేట్సాఫ్! నీ రచనలకి నీకు దాసోహం!

యావత్ పాఠకలోకం చేత జేజేలు కొట్టించుకున్న రాజారావు దగ్గిర అసిస్టెంట్‌గా సాలె పురుగు గూటిలో చిన్న పురుగులా చిక్కుకుపోవడమే తను చేసిన పొరపాటు.

అసిస్టెంట్‌గా చేరి ఏడు, ఎనిమిది సంవత్సరాలు కావస్తున్నా ఇంత వరకూ తన ప్రతిభని రాజారావుగారు గుర్తించలేదు. గుర్తించడానికి ఆయనకి ఇష్టం లేదో, లేక మిగిలిన శిష్యగణం గుర్తించ నివ్వడంలేదో విశ్వనాధానికి ఇప్పటికే అర్థం కాకుండా పోతోంది.

రాజారావుగారు ప్లాట్‌ని మూడు ముక్కల్లో చెప్తే దానికి చిలవలు, పలవలు అల్లి కథని తయారు చేసి విశ్వనాధం ఆయన ముందుంచితే, అలా అలా పేజీలు తిరగేసి పెన్సిలు టిక్కులు పెడితే అది రాజారావుగారి పేరు మీద అచ్చు పడి పుస్తక రూపంలో వెలువడుతుంది. చెక్కు ఆయన అకౌంటుకి జమ అవుతుంది.

ఫలానా పుస్తకం చాలా బాగుంది. అది ఓ కళాఖండం. మళ్ళీ ఏ రచయితా అలా రాయలేడు. రచించిన రాజారావుగారికి ప్రత్యేక అభినందనలు.

ఇలా వచ్చిన ఉత్తరాల్ని చూసుకొని విశ్వనాధం లోలోపల సంతోషించడమే కారణం? "అలాంటి రచనల్ని రాజారావుగారే చెయ్యగలరు." అన్న ప్రచారం, తనలాటి వాడు వ్రాసేదన్నా "ఓరి వెర్రివాడా?" అన్న ఓ వెక్కిరింత నవ్వు మాత్రమే మిగులుతుంది.

కాని తప్పేదు. రాజారావుగారి అండన లేకుంటే పేరు మాట దేవుడెరుగు, రోజు గడవడం కష్టం అయిపోతుంది. ఏ పబ్లిషరు చూడడు. ఏ ప్రొడ్యూసరు పిలవడు.

ప్రొఫెషనుకి, ఫీల్డుకి పాతవాడైనా, కొత్తగా వైద్యం మొదలు పెట్టిన వాడిలాగే అయిపోతుంది.

అదే రాజారావుగారిలో ఉన్న ప్రత్యేకత. ఆయన ఓ పెద్ద మర్రి చెట్టు, ఆ చెట్టు నీడన విశ్వనాధం లాటి ఎదగలేని పిచ్చి మొక్కలు.

"ఏరా విశ్వం! ఇంకా పడుకోలేదా!" అప్పుడే గదిలోకి అడుగు పెడుతూ అన్నాడు ప్రసాదరావు.

అతని రాకని గమనించని విశ్వనాధం మడత మంచం మీద పడుకునే సిగరెట్టు పొగని రింగు రింగులుగా వదుల్తున్నాడు.

"ఏరా బదుద్దాయి నిన్నే! ఛోంచేసావా?" ప్రసాదరావు మళ్ళీ ప్రశ్నించాడు.

"ఊఁహుఁ" నోరు విప్పకుండానే సమాధాన మిచ్చాడు విశ్వం.

"ఏమిటి అంత సీరియస్‌గా ఆలోచిస్తున్నావ్?" అడిగాడు ప్రసాదరావు బట్టలు మార్చుకుంటూ.

"రేపు మా ఊరెళ్ళిపోదామనుకుంటున్నాను" అన్నాడు విశ్వనాధం.

ఉలిక్కిపడ్డాడు ప్రసాదరావు.

"అదేమిటి గురువుగారు కొత్త పిక్చరుకి ఎగ్రిమెంటు ఇచ్చేసారు. కొత్త నవలలకి ఒప్పేసుకున్నారు. రేప్పొద్దున్నా నీకు ప్లాటు చెబుదామనుకుంటున్నారు. అలాటప్పుడు అన్నిటికి సమర్ధుడివి నువ్వెళ్ళిపోతానంటే ఎలా?" అన్నాడు ప్రసాదరావు మంచం మీదికి వాలుతూ.

అందుకే వెళ్ళిపోదామనుకుంటున్నాను. పేరు మాట ఎలా ఉన్నా, కష్టానికి తగ్గ ఫలితం లేకుండా పోతోంది. ఇంటికి పోతే కాస్త మజ్జిగ అన్నం తినైనా పడుండొచ్చు" అన్నాడు సీరియస్‌గా విశ్వనాధం.

"ఇవాళ ఏమైందిరా నీకు? పోనీ జీతం పెంచమని అడగొచ్చుగా?" అన్నాడు ప్రసాదరావు.

"చూడు ప్రసాద్! మనకిచ్చేది ముష్టి అయిదు వందలు. కాని మనం వ్రాసిన అక్షరాల్తో వ్యాపారం చేసి లక్షలు గడిస్తున్నాడు ఆయన. కళ్ళు మండుతున్నా, బుర్ర వేడెక్కిపోతున్నా కష్టపడి వ్రాసిన దానిని ఎగాదిగా చూసి ఛండాలంగా వ్రాసావు, ఈ ప్రొఫెషనుకే పనికి రావని తిట్టి, వాటినే ఏ మాత్రం మార్చకుండా డైరెక్టర్లకి ఇస్తే అవే సినిమాల్లో బ్రహ్మాండంగా హిట్ అవుతున్నాయి. మరి నేను చేతకాని వాడినేనా, అందుకు తగ్గ ఫలితం నాకు న్యాయంగా ముడుతోందా?"

విశ్వనాధం వాగ్ధాటిని చెవులు అప్పగించి వింటున్నాడు ప్రసాదరావు.

"అది అన్యాయమే అనుకో! కాని మనలాటి కుర్ర రచయితలకి రాజారావుగారికంటే దిక్కులేదే!మనమేదో దేశాన్ని ఉద్ధరించేస్తామని, మరమ్మత్తులు చేసేస్తామని చదువుతున్న చదువుల్ని మధ్యలోనే మంట కలిపేసి మెడ్రాసు మెయిలు ఎక్కి చక్కా వచ్చేసాము! మరి ఇప్పుడేమిటి దారి?" అన్నాడు ప్రసాదరావు.

"గోదారి! ఈ రాతలు, కోతలు కాకపోతే రిక్షా లాక్కుని బ్రతుకుదాం. ఇంకా ఎన్నాళ్ళోయ్ నీకు చెప్పేది, ఇలాగేనా రాస్తారు. జనం చెప్పులు విసిరేస్తారు అని మన రచనల్ని విమర్శిస్తూనే, అవే రచనల్తో రాజారావు డబ్బు చేసుకోవడం నేసహించలేను." అన్నాడు చిరాగ్గా విశ్వనాధం.

"ఒరేయ్ విస్సూ! నా మాట విను. తొందరపడకు. దేనికైనా కాలం కలిసి రావాలి అప్పుడు మన జండా కూడా ఎగరాలి" అన్నాడు ఓదార్పుగా ప్రసాదరావు.

"కాని ఇలా ఎన్నాళ్ళురా! కావాలంటే నువ్వుండిపో, నేమా వూరు వెళ్ళిపోతాను." అన్నాడు విశ్వనాధం.

"చెప్పంటే వినవేం! ప్రస్తుతానికి నీ ప్రయాణం వాయిదా వెయ్యి. కొద్ది రోజులు పోయాక చూద్దాం." అన్నాడు చిరాగ్గా ప్రసాదరావు.

"సరే రాజారావు సంగతేమిటో పూర్తిగా తేల్చుకొనే వెళ్తాను." అనుకుంటూ నిద్రలోకి జారుకున్నాడు విశ్వనాధం.

"అయ్యా విశ్వనాధంగారు దయచెయ్యండి ఇలా!" రాజారావు పలకరించిన తీరుకి మొదట ఆశ్చర్య పోయినా, తేరుకున్నాడు విశ్వనాధం.

పబ్లిషరు పరంధామయ్య, ప్రొడ్యూసరు పీతాంబరం, డైరెక్టరు శివానందం రాజారావు గదిలో కూచున్నారు. రాజారావు నిప్పులు కక్కుతున్నాడు.

"వృద్ధిలోకి రావల్సిన వాడివని నా ఛాన్సు వదులుకొని నీకు అవకాశం ఇస్తే పరంధామయ్యగారికి ఇలాటి చెత్త కథ రాసిస్తావా? పీతాంబరంగారి పిక్చరుకి ట్రాజెడీ సీనుకి డైలాగులు వ్రాయమంటే ఇలాగా రాస్తావు. ఛఛ! నీకు ఏ పని చెప్పినా ఇంతే. ఫైగా పెద్ద రైటరయిపోయినట్టు పోజు. ఇప్పుడెలాగ పబ్లిషరుగారికి కథ నచ్చలేదు, పిక్చరు డైరెక్టరు గారికి సీన్లో డైలాగులు నచ్చలేదు." మండిపడుతున్నాడు రాజారావు.

"మార్చి వ్రాయమంటారా?" నిబ్బరంగానే అన్నాడు విశ్వం.

"మార్చే రాస్తావో కూర్చే రాస్తావో పొద్దుటే షూటింగు మొదలు." అన్నాడు ప్రొడ్యూసరు.

"అ ఆ లు నేర్చుకున్న ప్రతివాడు రచయితనంటూ కలం పట్టుకొని సరుకు లేకుండా ఫీల్డులోకి దిగిపోతే ఎలా?" అన్నాడు డైరెక్టరు.

"అసలు నీలాటి వాళ్ళని అసిస్టెంట్లుగా పెట్టుకోవడం నాదే బుద్ధి తక్కువ" ఎగిరిపోతున్నాడు రాజారావు.

ఒళ్ళు మండిపోతోంది విశ్వానికి. కాని నిశ్చలంగా నిలబడ్డాడు. ఈ పరిస్థితి ఎదుర్కోవాలి. లేకుంటే తన వ్యక్తిత్వం వీళ్ళందరి ముందు బలైపోతుంది.

"అంటే నన్ను మీ అసిస్టెంటుగా పెట్టుకోవడం మీ బుద్ధి తక్కువంటారా? లేక నేను మీ అసిస్టెంటుగా చేరడం నా తెలివి తక్కువంటారా?"

విశ్వం నోటంట అప్రయత్నంగా వచ్చిన మాటలకి పక్కలో బాంబు పడ్డట్టుగా ఉలిక్కిపడ్డాడు రాజారావు.

"ఏమిటి నువ్వు మాటాడుతున్నది! నువ్వు నా అసిస్టెంట్‌గా చేరడం నీ తెలివి తక్కువ తనమా? అంటే నువ్వు నన్ను మించిన రైటరువా? అంత

ప్రజ్ఞావంతుడివా?" రెట్టిస్తున్నాడు రాజారావు.

"అవును. నిజంగానే నీకంటే నేను విద్వత్తు ఉన్నవాడినే కాని నీకున్న చాతుర్యం నాకు లేక తెర వెనుక్కి పోతున్నాను."

అంత వరకూ ఇచ్చిన గౌరవాన్ని తగ్గించి మాట్లాడుతున్నాడు విశ్వనాథం.

చలనం లేకుండా గుడ్లు అప్పగించి విశ్వాన్నే చూస్తున్నారు అందరూ.

ముఖాన పట్టిన చెమటలు ధారలు కడుతున్నాయి రాజారావుకి.

"ఒంటి మీద తెలివి ఉండే మాటాడుతున్నావా విశ్వం?" ఘీంకరించాడు రాజారావు.

"పూర్తి తెలివితోనే మాటాడుతున్నాను. సాహిత్యాన్ని వ్యాపారంగా చేసుకొని, నాలాటి వాళ్ళచేత నీకు కావల్సినట్టు రాయించుకొని, నీ వ్యాపారానికి మమ్మల్ని పావులుగా వాడుకొని, నువ్వు సొమ్ము చేసుకుంటున్నావు." మాటలు బాణాల్లా వదులుతున్నాడు విశ్వం.

వాతావరణం వేడెక్కిపోయింది. ప్రొడ్యూసరు, డైరెక్టరు, పబ్లిషరు అందరూ రాజారావుని, విశ్వాన్ని మార్చి మార్చి చూస్తున్నారు.

విశ్వాన్ని ఇలాగే వదిలేస్తే తను ఫీల్డులో నిలబడడం కష్టం. అతన్ని పడగొట్టాలి అనుకున్నాడు రాజారావు.

ఈనాటి రాజారావు ఉన్నత స్థితికి విశ్వం కారకుడా! ఆ భావం ఎవరికీ కలగకూడదు. అలాటి బీజం అందర్లో నాటుకుంటే ఫీల్డులో తన పొజిషను మారిపోతుంది. విశ్వం టాప్ రేంక్‌లోకి వెళ్ళిపోతాడు. తనకి నూకలుండవు.

కంగారు పడుతున్నాడు రాజారావు. కాని నిగ్రహించుకొని చిరు నవ్వు నవ్వాడు.

"ఆల్‌రైట్ విశ్వం! నీ పాయింట్‌కే వద్దాం. ఈనాటి నా స్టేటస్‌కి నువ్వే కారణం అంటావు బాగుంది. మరి నువ్వు రాసిచ్చిన కథ పబ్లిషరుగారు తీసుకొచ్చి నా ముఖాన కొట్టారు. నువ్వు రాసిన ట్రాజడీ సీనుతో సినిమా తీస్తే ఫిల్ము డబ్బాలు మూడు రోజుల్లో తిరిగొస్తాయంటున్నారు డైరెక్టరు. మరి వీటికేమంటావు చెప్పు?" నిలదీసాడు రాజారావు విశ్వాన్ని.

"చెప్పాలా?" ఎదురు ప్రశ్న వేసాడు విశ్వం.

"చెప్పు? ఏం చేతగాని రాతలుకి నలుగుర్లో సిగ్గేస్తోందా?" అన్నాడు రాజారావు.


"సిగ్గు నాకు కాదు. చెప్తే నువ్వే సిగ్గు పడాలి. అయినా చెప్తాను. ఆ కథ నేను రాయలేదు. ట్రేజడి సీను నేను రాయలేదు.

"మరి?"

"నువ్వే రాసావు. పెద్ద రైటరువి నువ్వు ఏ చెత్త రాసిపడేసినా పత్రికల వాళ్ళు వేసుకుంటారు, జనాలు కళ్ళకద్దుకొని చదివేస్తారనుకుని నువ్వు పత్రికకి సీరియల్ పంపిస్తే అది తిరుగు టపాలో తిరిగొచ్చేసిన నీ గొప్ప చెత్త నవల. అదే కథని నీ తెలివి తేటలకి నీ సాహిత్య విద్వత్తుకి మచ్చు తునకగా దాన్ని అలాగే ఏమి మార్చకుండా పబ్లిషరు గారికి ఇచ్చాను పెద్ద దర్శకుడు సర్వేశ్వరరావుగారి సినిమాకి ట్రాజడీ సీను రాయమంటే ఆరుసార్లు మార్చావు కాని రాయలేక నన్ను రాయమని ఇచ్చావు. దాన్ని కూడా అలాగే ఉంచి, వేరే సీను వారికి రాసిచ్చాను. కాని ఈ విషయాలే నువ్వు మరిచి పోయావు. అలా ఉంచి వేసిన ట్రాజడీ సీనే ఈ డైరెక్టరుగారికి ఇచ్చినది. అర్థమైందా?" నీ ప్రజ్ఞ ఏ మాత్రమో నలుగురికి తెలియ చెయ్యడానికే పత్రికలు వాళ్ళు తిప్పి పంపిన కథని పబ్లిషరుకి ఇచ్చాను, నువ్వు రాసిన పరమ చెత్త సీనుని డైరెక్టరుగారికిచ్చాను. దాని ఫలితాలేమిటో నీ విద్వత్తు ఏ పాటిదో నువ్వే ప్రత్యక్షంగా చూసుకున్నావు" చెప్పడం ఆపాడు విశ్వం.

"విశ్వం... అఖరికి నాకే నామం పెట్టావా?" వణికి పోతున్నాడు రాజారావు.

"ఇది నీకు నామం పెట్టడం కాదు, నిజం చెప్పడం. విద్వత్తు ఉన్నవాడిని వెలుగులోకి తీసుకురా! అంతే కాని వాడి పేరు మీద నువ్వు





చెలామణీ అయిపోకు. నవ్వులపాలవుతావు, గుడ్‌బై."

గబ గబా అడుగు లేసుకుంటూ వెళ్ళిపోతున్న విశ్వాన్ని అదే పనిగా అందరూ చూస్తుండిపోయారు. తెలివి తెచ్చుకొని రాజారావు చూసేటప్పటికి పబ్లిషరు లేదు డైరెక్టరు ప్రొడ్యూసరు కూడా లేరు. □

సీరియల్: **నిశ్శబ్ద సంగీతం**

బెహరా వెంకట సుబ్బారావు

(గత సంచిక తరువాయి)

సాయంత్రం ఎక్కడికి వెళ్ళకుండా రేణుకోసం నిరీక్షిస్తూ కూర్చొంది రమ. ఆరు గంటలయినా ఆమె రాకపోవడంతో నిరుత్సాహ పడింది. చీకాకేసింది. ఓవర్‌టైం డ్యూటీగాని చేస్తోందేమో! అన్న అనుమానంతో ఎక్చేంజికి ఫోను చేసింది. ఆమె నాలుగ్గంటలకే ఆఫీసు వదలి వెళ్ళిందని చెప్పారు. అసహనంగా ఫోను మిదకి రిసీవర్ని విసిరి వెనక్కి తిరిగింది రమ. ఎదురుగా రేణు ప్రత్యక్షమవటంతో అంతవరకు వున్న కోపం ఎగిరి పోయింది. ఆనందంతో మొహం విప్పారింది.

"ఎవరికి ఫోను? మి ఒదినకా?" ప్రశ్నించింది రేణు ఆమెను సమిపిస్తూ.

"ఒదినా?" అని ఒక్క క్షణం ఆలోచించి, తడబడి, "ఆఁ అవునవును! ఒదినకే!" అంది ఆమె వైపు పరీక్షగా చూస్తూ! తనను రెప్ప వాల్చకుండా చూస్తూంటే ఆశ్చర్య పోయింది రేణు.

"ఏవిటలా వింతగా చూస్తున్నావ్? నేను! రేణుని!" అంది గమ్మత్తుగా.

"ఈ రోజు చాలా అందంగా కన్పిస్తున్నావ్ రేణూ! నిన్నే పెళ్ళాడాలని పిస్తోంది!" అంటూ ఆమెను అమాంతంగా కౌగలించుకొంది రమ. ఆమె వింత ప్రవర్తనకి అచ్చెరు వొందింది రేణు. ఆమెను విడిపించుకొని,

"నీ కర్జంటుగా పెళ్ళి చేసెయ్యాలి రమా!" ఎగతాళి చేసింది.

"నాకూ చేసుకోవాలనే వుంది రేణూ! సరైన అందమైన వాడు దొరకాలిగా!" అంటూ ఆమె చేయి పట్టుకొని సోఫాలో కూర్చొబెట్టి పక్కనే కూర్చొంది రమ.

"సరైనవాడా?" అంటే అడిగింది ఆమె ధోరణికి విస్తుపోతూ రేణు.

"ఏమో! నువ్వే చెప్పు! నువ్వూ పెళ్ళి కూతురివే గదా!" అడిగింది కొంటిగా చూస్తూ. రమ చూపులూ మాటలూ వింతగా తోచాయి రేణుకి.

"నేనా? పెళ్ళికూతుర్నా?" ఆశ్చర్య పోయింది.

"ఎప్పుడో ఒకప్పుడు అవుతావు కదా! చెప్పు రేణూ! ఎలాంటి వాడు తన జీవిత భాగస్వామిగా కావాలని కన్నెపిల్ల కోరుకొంటుంది? కలలు కంటుంది?" అడిగింది సూటిగా చూస్తూ.

జరిగినకథ –5: రేణు తండ్రి చనిపోయాడు. ఉష తను శేఖర్‌ని ప్రేమించానని అతనినే వివాహం చేసుకుంటానని, ఈ విషయం అత్తయ్య వాళ్ళకి చెప్పమని రేణుని అడుగుతుంది. ఉష శేఖర్‌ని ప్రేమించిందని తెలుసుకున్న రామనాథంగారు ఉగ్రులయ్యారు. శేఖర్ మినిష్టరు గారి బావమరిది. తను, ఉష ప్రేమించు కున్నామని, పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నామని, అందుకు రామనాథంగారి అనుమతి కావాలని అడుగుతాడు శేఖర్. రామనాథం గారు తానొకసారి మినిష్టరు గారితో మాట్లాడతానని, ఆయన నిర్ణయంపై వివాహం ఆధారపడి ఉంటుందని తేల్చి చెప్పారు. రమను చూసుకోను పెళ్ళివారు వస్తున్నట్లు రామనాథంగారితో చెప్తారు అనసూయమ్మ. రామనాథంగారు తన కూతురి ప్రేమ వ్యవహారం చెల్లెలితో చెపుతారు. అనసూయమ్మ కృంగిపోతుంది. రమ రేణుని తన అన్న పెళ్ళి చేసుకుంటే బాగుంటుందని తల్లికి సలహా ఇస్తుంది.

ఇరకాటంలో పడింది రేణు.

"నేనెప్పుడూ ఆలోచించలేదు రమా!" అంది.

"పోనీ యిప్పుడాలోచించి చెప్పు!" బలవంతం చేసింది రమ.

"కన్నెపిల్ల ఎలాంటి వాణ్ణి కోరు కొంటుంది! తనను బాగా అర్థం చేసుకొనేవాడూ, తన భావాలని బాగా చదివి తదనుగుణంగా నడుచుకొనే వాడూ– తన అభిరుచుల్ని ఆశయాల్ని గౌరవించేవాడూ– ఆపైన ధనవంతుడూ గుణవంతుడూ యవ్వనవంతుడూ కావాలని కోరుకొంటుంది."

"ఇంకో?" ముందుకు తోసింది రమ.

"మంచి అంతస్తూ, సంఘంలో గౌరవ మర్యాదలూ వున్నవాడు రావాలని వాంఛిస్తుంది!"

"ఇంకో?"

"ఇంక నాకు తెలీదు రమా!" అంది సిగ్గుతో.

"అంటే మా అన్నయ్యలాంటి వాడా?" అంటూ రమ విసిరిన కొంటి చూపులు బాణాల్లా రేణు ఎదను గుచ్చుకొన్నాయి. తీయని అనుభూతులతో, సిగ్గుతో ముడుచుకుపోయి మందార మొగ్గయింది రేణు. ఆమె సుముఖంగానే వున్నట్లు అర్థం చేసుకొంది రమ.

"ఊ! సరే! నేనెందుకు రమ్మన్నానో తెల్సా?"

మాటలు మారుస్తూ అడిగింది రమ.

"ఏమో! నాకేం తెల్సు? నువ్ చెప్తేగా! రాగానే పెళ్ళి, పెళ్ళికొడుకూ అంటూ మొదలు పెట్టావ్! చెప్పు! ఎందుకు రమ్మన్నావ్?" అడిగింది రేణు.

అంతకు ముందే కాఫీలతో వచ్చిన వెంకాయమ్మ వారి సరస సంభాషణలు వింటూ వినోదిస్తూ నిలబడింది. ఆనందంతో మై మరచి కాఫీలు అందించడం మర్చిపోయింది.

"కాఫీ తెచ్చారా వెంకాయమ్మ గారూ!" రమ పలకరింపుతో తేరుకొంది.

"అవునమ్మా! మీరు ఏమో మాటల్లో వున్నారు! మధ్యలో రావడం ఎందుకని ఆగాను!" అంటూ కాఫీలు అందించి వెళ్ళింది వెంకాయమ్మ.

"వదో తారీఖు బుధవారం నాడు నీవు శలవు పెట్టాలి! మనకి పెళ్ళి చూపులున్నాయి!" అంది హుందాతనాన్ని తెచ్చిపెట్టుకొంటూ రమ.

"మనకి' అంటున్నావ్! మన యిద్దరికేనా?" గమ్మత్తుగా కళ్ళు తిప్పుతూ అడిగింది రేణు.

"అవును! మనిద్దరికీనూ!" తమాషాగా అంది రమ. గతుక్కుమంది రేణు. అయినా ఈజీగా తీసుకొంది.

"నాక్కూడా ఓ పెళ్ళికొడుకుని చూసావా?" అంది యధాలాపంగా.

"ఆఁ! చూసాను! నవమన్మధాకారుడూ – ఇప్పుడు నువ్ చెప్పావ్ చూడు! అలాంటి శుభ లక్షణాలు కలవాడూ!"

బిడియ పడింది రేణు.

"పో రమా! నీ వన్నీ వేళాకోళాలే!" అంది.

"పోతాను రేణూ! ... నా నిష్క్రమణా నీ అవతరణా ఒకేసారి జరగాలని నా ఆకాంక్ష!"

"ఏవిటో నీ మాట లర్థం కావడం లేదు! ఈ వేళ ఏదోలా మాటాడుతున్నావ్!"

అంది అయోమయంగా.

"తర్వాత విడమర్చి చెబుతా! ఆ రోజు తప్పకుండా శలవు పెట్టి రావాలి సుమా!" కాషన్ యిచ్చింది.

"శలవు పెట్టను! ఎందుకూ దండగ!" అంది సీరియస్‌గా రేణు – ఆమెను ఏడ్పించాలని.

"నో! నువ్ తప్పకుండా శలవు పెట్టి రావాలి!"

"శలవు అవసరం లేదు రమా! ఆ రోజు నాకు ఆఫ్!"

"థాంక్యూ!" స్మిత పడింది రమ.

"ఏమ్మా! రేణూ! ఎంత సేపయింది వచ్చి!" ఆ గదిలో అడుగుపెడుతూ ఆప్యాయంగా పలకరించారు అనసూయమ్మ.

"వచ్చి అరగంటయిందండి! మీ అమ్మాయి నన్ను కదలనిస్తేనా!" అంది రమ వైపు చూస్తూ. జరిగిన సంభాషణలు ఏవీ చెప్పొద్దని కళ్లతోనె బ్రతిమాలింది రమ.

"వచ్చే బుధవారం రమని చూసుకొందుకి పెళ్లి వారొస్తున్నారు! మంగళవారం సాయంత్రానికే నువ్వు యిక్కడకి రావాలి!" అంటూ ఎదురుగా సోఫాలో ఆసీనులయ్యారు అనసూయమ్మ.

"ఆ విషయమే రమ చెబుతోందండి! మీ అన్నయ్యగారూ, ఒదినగారూ కూడా వస్తున్నారు కదండి!" అంది మామూలుగా.

"వస్తామనే అన్నయ్య చెప్పాడమ్మా! మనింట్లో మనం మసలినట్లు వాళ్లిలా మసలగలరు చెప్పు!"

హఠాత్తుగా ఆమెలో నశించిన ఉత్సాహాన్ని, స్వరంలోని మార్పునూ గమనించింది రేణు.

"నువ్ రాకపోతే నా పెళ్లి చూపుల ప్రోగ్రాం కాన్సిల్! తెల్సిందా" హెచ్చరించింది రమ.

"వస్తానమ్మా! వస్తా! పెళ్లి కొడుకెలా వుంటాడో చూడొద్దూ! తప్పకుండా వస్తాను!"

సాగదీస్తూ హామీ యిచ్చింది రేణు.

* * * *

తాను అనుకొన్నంత హడావిడిగా ఆ యిల్లు లేకపోవడంతో ఆశ్చర్యపోయింది రేణు. నిశ్శబ్దంగా వుంది. ముందు రెండు గదులూ దాటి హాలులోకి వెళ్లింది. ఎవ్వరూ కన్పించలేదు. అక్కడ నుంచి తిన్నగా వంట గదిలోకి వెళ్లింది. వెంకాయమ్మ మైసూర్ పాక్ తయారు చేస్తున్నారు. అనసూయమ్మ నెయ్యి పోస్తున్నారు. రేణుని చూడగానే వారిద్దరి మొహాలూ విప్పారాయి.

"రా రేణూ! నిన్న రాత్రికే వస్తావనుకొన్నా!" పలకరించారు అనసూయమ్మ. వారికి దగ్గరగా పీట వేసుకొని కూర్చొంది రేణు.

"రాత్రే రావాలనుకొన్నానండి! స్టాఫ్ చాలా మంది శలవుల్లో వున్నారు. ఓవర్ టైం డ్యూటీ చేయాల్సి వచ్చింది. రాలేకపోయాను!" చెప్పింది.

అనసూయమ్మ కలివిడిగా లేకపోవడం, అసంతృప్తిగా వుండటం గమనించింది రేణు.

"స్వీట్ స్వయంగానే తయారు చేస్తున్నారే!" అంది ఏదో మాట్లాడాలని.

"బజారులో కొని తెద్దామంటే వెంకాయమ్మ గారు ఒప్పుకోలేదు రేణూ! నేనె చేస్తానంటూ పెట్టుకొన్నారు! టైం లేదు! పెళ్లి వారొచ్చే వేళవుతోంది!"

ఆమె మాటల్లో ఏమాత్రమూ ఉత్సాహం కన్పించలేదు.

"ఏవిటలా వున్నారు? ఒంట్లో బాగుంత లేదా?" అడిగింది.

"బాగానే వుందమ్మా!" అది అబద్ధం అని తెల్సుకొంది రేణు.

"మీ ఒదినగారూ, అన్నయ్యగారూ రాలేదా?" అని అడగాలనుకొంది. కాని అడగలేకపోయింది.

"మీరు పొయ్యి దగ్గర లెండి! వెంకాయమ్మగారికి నే సహాయం చేస్తాను!" చటాల్న లేచి నిలబడింది.

"ఒద్దమ్మా! అయిపోయింది!! నీ బట్టలు నలిగి పోతాయ్!" దగ్గరకు రానియ లేదు అనసూయమ్మ.


"పెళ్లికూతురు కనబడదేం?" అడిగింది.

"మేడ మీద గదిలో వుంది! వెళ్లి తొందరగా ముస్తాబు చెయ్యవమ్మా!" పురమాయించింది వెంకాయమ్మ.

"వెళ్లు రేణూ! దాన్ని తొందరగా తెముల్చు!" అని అనసూయమ్మ కూడా అనడంతో బయటకు నడిచింది రేణు.

మేడ మీద గదిలో పరధ్యాన్నంగా వుంది రమ. కిటికీ దగ్గర నిలబడి బయటకు చూస్తోంది. నిశ్శబ్దంగా వెళ్లి ఆమె కళ్లు మూసింది రేణు. ఆమె చేతులు కన్నీటితో తడిసాయ్! చివాల్న చేతుల్ని తీసి ఆమె బుజం పట్టుకొని తన వైపుకి తిప్పుకొంది రేణు.

"ఏయ్! ఏడుస్తున్నావా?" కొంటెగా చూస్తూ అడిగింది.



నిశ్శబ్ద సంగీతం

రమ మాట్లాడలేదు.

"పెళ్ళయిపోయినట్లూ, మా వాళ్ళందర్నీ ఈ యింటినీ వదిలి వెళిపోతున్నట్లూ వూహించుకొని ఏడుస్తున్నావ్ కదూ! ఆ ఘడియ వచ్చినప్పుడు కంట తడి పెట్టుకొందువు గాని! కొంత దాచుకోవమ్మా!"

హేళన చేసింది రేణు.

"నీకంతా వేళాకోళంగానే వుంటుంది రేణూ!" అంది నిర్వేదంగా. అయినా రేణు పట్టించుకోలేదు.

"పెళ్లి కూతురివి! ఎంత హుషారుగా వుండాలి! నీ బట్టలూ నీ మొహం చూస్తే అచ్చం అశోకవనంలో సీతాదేవిలా వున్నావ్! గెటప్! డ్రెస్ చేసుకొని రెడీకా! వాళ్ళొచ్చే వేళయింది!" తొందర చేసింది.

"ఏవిటీ? ఇంకా తలైనా దువ్వుకోలేదా?" గదిలో అడుగు పెడ్తూ విసుక్కొన్నారు అనసూయమ్మ. అయిష్టంగానే డ్రెసింగ్ టేబుల్ దగ్గరకి నడచింది రమ.

మొత్తం మీద ఆ యింటి వాతావరణంలో పెద్ద మార్పు వచ్చినట్లు గ్రహించింది రేణు. ఎవరూ సరదాగా లేరు! ఆఖరికి వెంకాయమ్మ కూడా.

"ఇంకా మీ అన్నయ్యా ఒదినా రాలేదాండి?" అనసూయమ్మ గారి ప్రక్కనే సోఫాలో కూర్చొంటూ అడిగింది.

"లేదమ్మా!" ఆ వుచ్చారణలో నిరాశ – నిస్పృహ, అసంతృప్తీ ధ్వనించాయ్.

"అన్నాచెల్లెళ్ల పెళ్లిళ్లు రెండూ ఒకేసారి జరిపించాలనుకొన్నా! వాళ్ల నాన్నగారు అలాగే అంటూ వుండేవారు!" వాపోయారు అనసూయమ్మ.

ఆమెను చూస్తూ వుండిపోయింది రేణు! ఏమీ అడగలేకపోయింది. కొన్ని క్షణాలు మౌనంగా గడిచాయ్. రమ తల దువ్వుకోడం ముగించింది.

"ఏ చీర కట్టుకొంటావ్?" నిశ్శబ్దాన్ని చీలుస్తూ అడిగింది రేణు.

"నీకు తెలియని చీరలు లేవు! నీవే ఏదో ఒకటి తియ్!" జవాబు చెప్పింది రమ.

అంతలో వెంకాయమ్మ క్రింద నుంచి కేక వేయడంతో వెళ్లారు అనసూయమ్మ. ఆమె వెళ్ళాక అడిగింది రేణు.

"మీ అత్తయ్యా వాళ్ళూ యింకా రాలేదేం?"

"వారు రారు!"

"ఏం? ఎందుకు రారు?"

"వాళ్ల కిష్టం లేదు! రారు! అంతే!" ఆ టాపిక్‌ని తెగ్గొట్టాలని ప్రయత్నించింది రమ.

ఏదో జరిగిందన్న అనుమానం ధృవపడింది రేణుకి.

"పోనీ వాళ్ళు రాకపోతే పెళ్లి చూపులు ఆగిపోతాయా!" అంది సానుభూతిగా.

"బాగా చెప్పావ్ రేణూ! ఆ మాటే నేనంటే అమ్మ నా మీద విరుచుకు పడింది! రాని వాళ్లని బతిమాలొద్దని ఎన్ని సార్లు చెప్పినా వినలేదు! ఇప్పటికి నాలుగైదు సార్లైనా ఫోను చేసి వుంటుంది! రావడాన్కి కుదరదని నిక్కచ్చిగా చెప్పారు! అమ్మ వెళ్లి పిలుస్తానంటే అన్నయ్య ఒప్పుకోలేదు!" చెప్పింది రమ.

"మీ అన్నయ్యగారు….." సగంలో నే ఆగిపోయింది రేణు.

"స్టేషన్కి వెళ్లాడు పెళ్లి వార్ని తీసుకు రాడానికి!"

ఇకేం అడగలేదు రేణు. రమని బాగా ముస్తాబు చేసి-

"ఇప్పుడెలా వున్నావో తెల్సా?" అడిగింది రేణు.

"ఎలా వున్నాను?"

"ఇలా వున్నావ్!" అంటూ ఆమె బుగ్గల మీద ముద్దులు కురిపించింది రేణు.

తన్మయత్వం పొందింది రమ.

అంతా రెడీ అయారు. పెళ్లి వారి కోసం నిరీక్షిస్తూ హాల్లో కూర్చున్నారు. సరదాగా కబుర్లు సాగనీయడం లేదు అనసూయమ్మ. ఆమె కెప్పుడూ అదే ధ్యాస!

వెంకాయమ్మగారు పెళ్లి చూపుల తతంగంలో జరిగే విషయాల గురించి, చమత్కారంగా కట్టుకథలు చెబుతూంటే వింటూ ఆనందిస్తున్నారు రమా, రేణూ లిద్దరూ. ఒక్కొక్కప్పుడు నవ్వు కొంటున్నారు.

"వెంకాయమ్మ గారూ! పోనీ అన్నయ్య కొంపు వెళ్లాడంటున్నారు! తల్లీ కూతుళ్లిద్దరూ రావడానికేం! అంత విషమై పోయామా!"

అనసూయమ్మ గారి మాటల్తో హుషారుగా సాగుతూన్న వారి సంభాషణలు ఆగిపోయాయ్! అందరిలో నూ నిరుత్సాహం చోటు చేసుకొంది.

"ఆ మధ్య ఓ నాడు ఉష మారూంకి వచ్చింది!" అంది రేణు జరిగింది చెప్పాలని.

"నీ రూంకా?" ఆత్రంగా అడిగింది రమ.

"అవును! మాంచి ఎండలో వచ్చింది! ఒక్క విషయం చెప్పింది. ఆ సంగతి మీ కెలాగైనా తెలియ జేయమని బతిమాలింది!"

"ఏం చెప్పింది?" ఆతృత పడ్డారు అనసూయమ్మ.

"ఏముందీ! నే నొకణ్ణి ప్రేమించాను! వాణ్ణే చేసుకొంటాను! అని చెప్పి వుంటుంది!" సాగదీస్తూ అంది రమ. ఆ తర్వాత ఆవేశ పడింది. "ఆవిషయం అమ్మతో నే చెప్పొచ్చుగా! బలవంతంగా పెళ్లి చేస్తారా?"

ఆ సంగతి ఆ యింట్లో ఎలా తెల్సిందో అర్థంగాక తికమక పడింది రేణు.

"వాళ్లకిప్పుడు పెద్ద హోదా, అంతస్థూ వున్న సంబంధం దొరికింది! రక్త సంబంధం కన్నా డబ్బే ప్రధానం ఈ రోజుల్లో!"

వాపోయారు అనసూయమ్మ.

"ఏంటమ్మగారూ! మన రఘు బాబుకి పెళ్ళాం దొరక్క పోతుందా? మన్మధుడి లాంటబ్బాయ్! లక్షల కట్నంతో పిల్లనిస్తారు! జరిగిందంతా మేలుకే అనుకోండి!"

ఓదార్చింది వెంకాయమ్మ.

అంతలో వీధి గేటు దగ్గర కారాగింది. హారన్ మ్రోగింది. రమా రేణూ లిద్దరూ పక్కగదిలోకి తుర్రుమన్నారు.

పెళ్లి చూపులయాయ్. సాయంత్రం గోదావరి ఎక్స్ ప్రెస్‌కి తిరుగు ప్రయాణం కట్టారు. పెళ్లి వారిని ఎక్స్‌ప్రెస్ ఎక్కించి తిరిగి వచ్చాడు రఘు.

"పెళ్లి వారు ఏమనుకొంటున్నార్రా? ఏ విషయమైనా చెప్పారా?" కొడుకుని ఆతృతగా అడిగారు అనసూయమ్మ.

"పెళ్లికొడుకు సుముఖంగానే వున్నట్లు కన్పిస్తున్నాడు. తక్కిన వారు కూడా సంతృప్తి చెందినట్లు గానే తోస్తోంది. నాలుగైదు రోజుల్లో లెటరు రాస్తామన్నారు! పెళ్లి కొడుకు తల్లికి మన రమ బాగా నచ్చినట్టుగా, ఆమె మాటల్ని బట్టి అర్థమౌతోంది!" చెప్పాడు.

శివోక్తం

(ప్రఖ్యాత కన్నడ కవి సర్వజ్ఞ వచనాలు ఆధారంగా)

నాసికా నేత్ర చిత్తముల్ నావి యనకు
అరులె ప్రాణముల్ తీయుదురనకుమయ్యా
చక్షురాదులె నీ శత్రు జాలమయ్యా
అవియ ఏనాటి కైన నిన్ హత మొనర్చు

మత్త కరిరాజు పురవీధి మలయుచుండ
కుక్క అరచును భౌయని గొంతునెత్తి
దాని విని ఘీంకరించుట తగదు కరికి
దాని కీవి తత్ ఘీంకృతిన్ తగ్గునయ్యా

సేవకాళి విధుల పరీక్షింప గలుగు
పాలకుని రాజ్య విభవమ్ము వన్నెకెక్కు
సేవకాళి విధుల పరీక్షింపలేని
పాలకుని రాజ్య విభవమ్ము పాడువడున

–కనమలూరు వెంకట శివయ్య

"అంతా భగవంతుని దయ! అబ్బాయి పెద్ద వుద్యోగమే చేస్తున్నాడు! కట్నం ఎక్కువ అడిగినా యిద్దాం!"

తొందర పడ్డారు అనసూయమ్మ.

"మన రమకి ఏం లోపం వుందమ్మా! అందాల బరిణె! ఎవరైనా సరే చూడగానే చంక నేసుకొని ఎగరేసుకు పోతాడు!" మాటలు కలిపింది వెంకాయమ్మ.

వారి మాటలు తలుపు చాటు నుంచి వింటున్న రమ రేణుని ముద్దులతో ముంచెత్తి వుక్కిరి బిక్కిరి చేసింది.


"ముద్దులన్నీ నాకే యిచ్చేస్తున్నావ్! ఏమైనా మిగిల్చావా?" కొంటిగా అడిగింది రేణు.

"పో రేణూ!" అంటూ సిగ్గు మొగ్గలు వేస్తూ అక్కణ్ణుంచి జారుకొంది రమ.

* * * * *

ఆ నగరంలో పేరు పొందిన పెద్ద డాక్టర్లలో ఒకరు డాక్టర్ విశ్వం గారు. రామనాధం గారి ఫామిలీ డాక్టర్! ఆయనకు నలుగురాడపిల్లల తర్వాత అబ్బాయి పుట్టాడు. ఆ అబ్బాయి తొలి పుట్టిన రోజు ఆనాడు, పేరంటానికి వెళ్ళడాన్కి పార్వతమ్మ ముస్తాబవుతోంది. హడావిడిగా యిల్లు చేరుకొన్నారు రామనాధం గారు.

"అర్జంటుగా వైజాగ్ వెళ్ళాలి! రెండు జతలు బ్రీఫ్ కేసులో పెట్టు!" భార్యను



ఆజ్ఞాపించారు.

ఒకపక్క పేరంటానికి టైమవుతోంది. తొందరగా వెళ్ళాలి! ఇంతలో భర్త పురమాయింపులు! మేడ మీద కెళ్ళిన ఉష ఎన్నిసార్లు పిల్చినా కిందకి దిగిరాదు. దాని ముస్తాబు ఎంతకీ అవదు!

"అబ్బబ్బ! ఆ పాటి రెండు లాల్చీలూ రెండు పంచలూ తీసుకోలేరుటండి!" విసుక్కొంది.

"అయితే వుషని పిలు! అది సర్దుతుంది!" ఛీష్మంచుకొని సోఫాలో చతికిలబడ్డారు రామనాధంగారు.

"నాలుగు సార్లు పిల్చినా అది దిగిరాలేదు! మేడ మీద గదిలో ముస్తాబవుతోంది. అది వచ్చి మీ బట్టలు అందించే సరికి మీ ట్రైన్ వెళ్ళిపోతుంది!నేనే సర్దుతా! నాకు తప్పదుగా!" మరో సారి చీకాకు పడింది.

బట్టలు సర్ది బ్రీఫ్ కేస్ భర్తకి అందించింది.

"వెళ్ళేటప్పుడు బంగారు గొలుసు తీసుకెళ్ళడం మర్చి పోకండి!" భార్యను హెచ్చరించారు రామనాధంగారు. డాక్టరు గారబ్బాయికి అరతులం ఎత్తు చిన్న గొలుసు చేయించారు.

భర్త బయటకు వెళ్ళగానే మరో సారి ... కేసింది పార్వతమ్మ.

తల్లి కింద నుంచి కేకలే... డే ఉ... కంగారు ఎక్కువైంది! గబగబా ముస్తాబయింది. మొహానికి క్రీమూ, పౌడరు పట్టించింది. ఇంకా నైల్ పాలిష్, లిప్‌స్టిక్ రాసుకోవాలి! ఒక పక్క భయం ఆవరించడంతో చెమటలు పోస్తున్నాయ్. ఫేన్ స్పీడుగా తిరుగుతున్నా చెమట ఆరడం లేదు. అందుకు వేరే కారణం వుంది. మళ్ళీ తల్లి పిలవడంతో అడుగులో అడుగు వేసుకొంటూ మెట్లు దిగుతోంటే తల్లి ఎదురైంది. "ఏవే! ఎంతకీ దిగిరావ్! అయిందా ముస్తాబు?"

మాట్లాడ లేదు ఉష. తల్లి మేడెక్కుతూంటే భయంతో వణికి పోయింది. మెల్లిగా తాను కూడా మేడ మెట్లు ఎక్కసాగింది. తల్లి గదిలోకి వెళ్ళింది. గుమ్మంలోనే ఆగిపోయింది ఉష. పార్వతమ్మ గాద్రెజ్ బీరువా తెరచింది. లోపలి అర తీసి చేత్తో తడిమింది. చేతికి ఏమీ తగలక పోడంతో అరను పూర్తిగా బయటకు లాగింది. అర కాళీగా వుంది. నగలు లేవు! కంగారు పడింది–

"ఉషా! ఉషా!" గట్టిగా అరచింది–


వెనుకనే వున్న ఉష భయంతో గడగడ లాడింది. వెనక్కి తిరిగి కూతుర్ని చూసింది పార్వతమ్మ. తప్పు చేసిన దానిలా తల వంచుకొని నేల చూపులు చూస్తూ వుండి పోయింది ఉష.

"ఇందులో వస్తువులు కన్పించవేం? చంద్రహారం, నెక్లేసూ, గాజులూ ఏవీ లేవు! నీ గొలుసూ, నెక్లేసూ వేసుకోలేదేం?" గర్జించింది.

ఉషకి నోట మాటరాలేదు.

కంగారెక్కువైంది పార్వతమ్మకు.

"ఏం? మాట్లాడవేం? వస్తువు లేవి?" హుంకరించింది.



"మొన్న శుక్రవారం నాడు చంద్రశేఖర్ వచ్చాడమ్మా! వాళ్ళ అక్క గారి పుట్టిన ... మినిస్ట... భార్యని, తక్కిన మినిష్టర్ల భార్యలని డిన్నర్‌కి పిల్చార... ఏవీ నగలు లేవుట! మర్నాడే తెస్తానని పట్టుకెళ్ళాడు!" హీనస్వ... భయంతో కంపించుపోతూ చెప్పింది ఉష.

"...ంత పని చేసావే! నన్నడక్కుండా ఎందుకిచ్చావ్?"

కళ్ళురుమింది పార్వతమ్మ.

"ఆ సమయానికి నీవింట్లో లేవమ్మా! ఎక్కడికో వెళ్ళావ్! వచ్చాక చెప్పాలనుకొన్నా! మర్చిపోయా!" బొంకింది వేరే మార్గం లేక. మర్నాడు తెస్తానన్నాడు కదా ఆపాటికి తల్లితో చెప్పడ మెందుకు! తెచ్చిన వెంటనే అరలో పెట్టేయొచ్చు అనుకొంది. తిరిగి తేడానికి అంత ఆలస్యం చేస్తాడని అనుకోలేదు ఉష. వారం రోజులైనా అతను తిరిగి రాలేదు. తల్లితో ఎలా చెప్పడమా అని అంతవరకూ ఆలోచిస్తోంది.

"మర్నాడే తెస్తానన్నాడమ్మా!.ఏంచేతో యింకా రాలేదు!" అంది నానుస్తూ.

"ఏడవలేక పోయావ్! ఇప్పుడెలా?" కోపాన్ని అణచుకొంది పార్వతమ్మ.

"ఫోను చేస్తానో!" అంది ఉష ఫోను వైపు చూస్తూ.

ఫోను చేయాలని రిసీవర్ని తీసి తిరిగి పెట్టింది పార్వతమ్మ. ఇప్పుడు ఫోను చేసినా సమయానికి నగలు రావు! పైగా వాళ్ళు అపార్ధం చేసుకొని ఆగ్రహించ వచ్చు! సంబంధం చేసుకో దల్చారు.పెద్ద వారితో జాగ్రత్తగా మెలగాలి! తొందర పడకూడదు!" అనుకొంది.

(ఇంకాఉంది)

ఘటన

భాస్కర స్వర్ణాంబ

"అసలు, నేను అమ్మాయి పెళ్ళి చేయగలనా? అని, సందేహంగా వుంది" బాధగా అన్నాడు రాఘవయ్య.

"రాఘవా, ఎందుకలా బాధపడతావు? దేనికైనా, సమయం సందర్భం, కలిసిరావాలి. దైవ సంకల్పం లేనిదే ఏదీ జరగదు–" అన్నాడు మూర్తి.

"చూస్తే అలాగే వుంది. ఎన్నెన్ని సంబంధాలు చూశాను? ఉన్న ఒక్క పిల్లకు పెళ్ళి చేయలేక పోతున్నాడని అందరూ ఎగతాళి చేస్తున్నారు. ఎందుకో ఏదీకుదరడంలేదు" రాఘవయ్య మాటల్లో దిగులు గూడు కట్టుకొని వుంది.

"మీరన్నా చెప్పండి అన్నగారూ! రాత్రింబగళ్ళు పిల్ల పెళ్ళి గూర్చిన దిగులుతో క్రుంగిపోతున్నారీయన. మన చేతుల్లో ఏముంది చెప్పండి? అంతా దైవకృప ఆయన తలుచుకుంటే నిమిషంలో అన్నీ సమకూరుతాయి." రుక్మిణి మాటలు ఒప్పుకుంటూ తలూపాడు మూర్తి.

ఎవరెన్ని చెప్పినా రాఘవయ్య దిగులు తీరేలా లేదు. ఆయన, వున్న ఒక్క కూతురి పెళ్ళి ఎప్పుడు చేస్తానా అని ఆలోచిస్తుంటాడు.

ఎన్నెన్ని సంబంధాలు చూసినా, జాతకాలు కుదరక, కట్నం చాలక – ఏదో వంకతో తిరిగిపోతున్నాయి. అక్కడికీ తనశక్తికి మించి ఖర్చు పెట్టాలని నిర్ణయించుకున్నాడు రాఘవయ్య.

అవాళా అంతే....

సుశీలను చూడటానికి ఒక అబ్బాయి వచ్చాడు. అతనితో పాటు అతని తల్లీ తండ్రీ వున్నారు. రాఘవయ్య స్నేహితుడు ఈశ్వరరావు మధ్యవర్తి.

పరిచయాలయ్యాక, "మీ కెంతమంది పిల్లలు?" అని రుక్మిణమ్మను ప్రశ్నించింది పెళ్ళికొడుకు తల్లి.

"ఒక్క కూతురేనండీ" అంది రుక్మిణి.

"అంటే, ఈ అమ్మాయికి అన్న, తమ్ముడు, అక్క, చెల్లెలు ఎవరూ లేరన్నమాట, అన్నది ఏదోగా ఆమె.

దాంతో అర్థమైపోయింది రాఘవయ్యకు ఇది కుదిరె సంబంధంకాదని.

"పిల్ల ఒక్కతె ఒంటిపిల్లి రాకాసిలా, ఇదేం సంబంధం?" అని తిరస్కరించారు ఇదివరకు వచ్చిన వాళ్ళు. ఇదే అలాగేనని తెలిసిపోయింది. వాళ్ళు ఏమి చెప్పకుండా, 'మళ్ళీ కలుద్దాం, అంటూ సెలవు పుచ్చుకున్నారు.

రుక్మిణికి కళ్ళనీళ్ళ పర్యంతమైంది. ఇదేం చాదస్తం? ఒకతే అమ్మాయి అయితేనేం,? అందులో ఏం తప్పుందో ఆమెకు అర్థంకాలేదు.

తర్వాత ఈశ్వరరావు విషయం బయటపెట్టాడు. వాళ్లకు మంచి లక్షణంకాదట! అమ్మాయికి తోబుట్టువులుంటే సలక్షణంగా బాగుంటుందట!! ఇదే సారాంశం.

ఇన్నాళ్ళూ లేని దిగులు ఇవాళ రుక్మిణికి పట్టుకుంది. సుశీల పెళ్ళి చేయలేమేమో అని....

ఇదివరకు భర్తకు ధైర్యం చెప్పేది తను.

కానీ ఇలా, నలభై, యాభై సంబంధాలు చూశాక ఇప్పుడు ఎందుకో నీరుగారి పోతోంది ఆమె మనసు. ఇలాగే కాలం గడుస్తూపోతే, సుశీల వయస్సు పైబడితే?... ఈ ఆలోచన రాగానే రుక్మిణికి గుండెల్లో పన్నని నొప్పి బయలుదేరింది.


* * *

ఆరోజు ఆదివారం. రాఘవయ్య ఇంట్లోలేడు. కాలింగ్ బెల్ విని పత్రిక చదువుకుంటున్న సుశీల లేచి వెళ్ళి తలుపు తీసింది.

ఎవరో కారులో వచ్చినట్టున్నారు. బహుశ కొండకు వెళ్ళివస్తున్నట్టుంది. చిన్న బోడిగుండ్లు మూడున్నాయి. పెదవాళ్ళు ఇద్దరు బోడి తలల వాళ్ళు కనిపించారు. అందులో ఒకతను సుశీలను చూసి, "మంచినీళ్ళిస్తారాండీ?" అని అడిగాడు. వాళ్ళు కొండనుండి వస్తున్నారట. కారు ట్రబులిచ్చిందట!

సుశీల 'లోపలికిరండి' అని ఆహ్వానించింది రుక్మిణి 'ఎవరో' అంటూ వచ్చి చూచింది. రాత్రి సమయం. అసలే రోజులు బాగా లేవు. అందరూ ఘరానా వాళ్ళలాగే వుంటారు. దొంగలను కనిపెట్టడం కష్టం – అనుకుంటూ అనుమానిస్తూ వాళ్లను హాల్లోకి రానివ్వకుండా, వరండాలోనే కుర్చీలు తెచ్చివేసి





కూర్చొమంది. ఎందుకైనా మంచిదని బీరువా తాళాలు దాచింది.

సుశీల ఇచ్చిన చల్లని నీళ్ళు త్రాగి "అబ్బ ఇప్పుడు ప్రాణం తెరిపిన పడింది" అన్నది అందులో ఒకావిడ. ముఖంమీద చల్లని నీరు చిలకరించుకుంటూ.

వాళ్ళు మద్రాసునుండి తిరుపతికి వచ్చారు పిల్లలకు మొక్కుబళ్ళు తీర్చుకోవడానికి పక్కవీధిలో వెళ్ళి నీళ్ళడిగితే వాళ్ళు తలుపుకూడా తియ్యలేదట!

"అవునండీ, ఈ మధ్య చాలా దొంగతనాలు జరుగుతున్నాయి. అంచేత తలుపులు తాళాలు వేసేస్తున్నారు రాత్రింబగళ్ళు" అన్నది రుక్మిణి.

పసిబిడ్డ గుక్కపట్టి ఏడుస్తొంటే ఫానుక్రింద చాపవేసి పడుకో బెట్టింది సుశీల.

ఘటన

వేణ్ణీళ్ళు పెట్టి గ్లూకోజ్ కలిపి ఇచ్చింది. పాలు వెచ్చబెట్టి చక్కెర కలిపి ఇచ్చింది. రుక్మిణికి, రాఘవయ్య ఇంట్లోలేడని భయంగానే వున్నా, మనుషులు మంచివాళ్ళలాగానే కనిపిస్తున్నారు, దొంగలుకారని నిర్ధారణకు వచ్చింది.

ఈలోగా కారు రిపేరు చేసుకుని, కృతజ్ఞతలు తెలుపుతూ వాళ్ళు వెళ్ళిపోయారు. మరుసటిదినం పేపర్లో వచ్చిన వార్త విని, ఉలికి పడింది రుక్మిణి.

తిరుత్తణిలో, ఇలాగే, ఎవరో కారులో వచ్చి, ఇంటి యజమానిని చంపి ఇంట్లో వున్నదంతా దోచుకు పోయారట!

అది చూచి రాఘవయ్య బాగా కేకలేశాడు, 'ఎవరినంటే వాళ్లను, అలా ఇంట్లోకి రానిస్తారు?' అంటూ--

* * *

అవాళ పోస్ట్‌మాన్ ఉత్తరం ఇవ్వగానే, అంతకు నాలుగు రోజుల క్రితం సుశీలను చూచి వెళ్ళిన వాళ్ళు 'సారీ, జాతకాలు కలవలేదు-" అంటూ వ్రాసిన ఉత్తరమే అని యధాలాపంగా చింపాడు రాఘవయ్య. చదివాడు. ఒక్కక్షణం అర్థం కాలేదు. ఆనందంతో గుండె ఆగిపోతుందనిపిచింది.

రుక్మిణిని పిలిచి ఉత్తరం చదివాడు.

"అయ్యా, రామవయ్యగారూ!

ఒకరోజు రాత్రివేళ, మీ ఇంటికి వచ్చి, మీ ఆతిథ్యం స్వీకరించాం. దానికి కృతజ్ఞత. మీ కనిపించవచ్చు. మంచినీళ్లకు ఇంత పెద్ద కృతజ్ఞత ఎందుకని? సామాన్యంగా, పెళ్ళిచూపులంటే, అంతకు ముందు మెక్కి వచ్చిన వారికి బలవంతంచేసి స్వీట్లు వగైరా పెట్టడం, వాళ్ళు వాటిని వృధాచేయడం... ఇలాగా వుంటాయి. కానీ, మేము ఆరోజు కొండనుండి వచ్చాం. చల్లని నీళ్ళకొసం తపించి పోయాం. ఇంకొక పది నిముషాల్లో హోటల్‌కు వెళ్ళిపోయే వాళ్లం. కానీ కారు ట్రబులిచ్చింది. అది ఎందుకు కదలలేదో ఇప్పుడర్థమైంది. మా తమ్ముడికి కాబోయే భార్య అక్కడుందని దానికెలా తెలిసిందో మరి? మీ ఇంటికి రావడం, మీ అమ్మాయిని చూడటం, ఎవర్ని మెచ్చుకొని మా తమ్ముడు మీ అమ్మాయిని చూడగానే ముగ్ధుడవడం... అంతా విచిత్రంగా జరిగిపోయింది. ఆమె సౌజన్యం మమ్మల్ని ఆకట్టుకుంది. మీ కభ్యంతరం లేకపోతే మీ అమ్మాయిని మా తమ్ముడికిచ్చి వివాహం చేయండి. మా వివరాలు మీకు మూర్తిగారు చెబుతారు. వాస్తవానికి మీ అమ్మాయిని చూడటానికి బహుశా మేము వచ్చే నెలలో తిరుపతికి వచ్చేవారం. కానీ అకస్మాత్తుగా ఇలా ఆ ఏడు కొండలవాడు కుదిర్చిన పెళ్ళి చూపులతో సంబంధం కుదరటం మాకు ఆనందదాయకం. మీ అంగికారంతో త్వరలోనే మీనుండి ఉత్తరం ఆశిస్తున్నాను. భవదీయుడు.

కె. వెంకటేశ్వరావు

విషయం తెలిసిన రుక్మిణి ఆనందానికి అవధులులేవు.

"ఎంత విచిత్రంగా వుంద కథలాగా? ఇంత అకస్మాత్తుగా కుదురుతుందని అనుకున్నామా? వెంటనే మూర్తిగారింటికి వెళ్ళి ఆయనతో విషయమంతా చెప్పండి-" అంటూ తొందర చేసింది. అప్పుడే మూర్తి అక్కడికి వచ్చాడు. ఆయన చేతిలోనూ ఉత్తరం వుంది. వెంకటేశ్వరరావు కుటుంబాన్ని గూర్చిన వివరాలన్నీ చెప్పాడు.

"చూశావా రాఘవయ్యా! ఆరోజు సుశీలను కేకలేశావా? ఎవరో అపరిచితులువస్తే ఇంట్లోకి ఎందుకు రానిచ్చావు. దొంగలేమో? అని. ఇప్పుడు చూడు" అన్నాడు మూర్తి మరి, నాకేం తెలుసు? ఆ వచ్చినవాడు మా అమ్మాయి మనసు దొంగలించాడని-" ఆనందంగా చిన్నపిల్లవాడిలా నవ్వుతూ మాట్లాడుతున్న రాఘవయ్యను చూచి ఫోటోలో వున్న ఏడుకొండలవాడు నవ్వేడు. □

కలవని ఆశలతీరాలు, మమతల పద్మవ్యూహాలు! కొందరి అనురాగాలు కురవని



• నైజాం: శ్రీనివాసా ఫిలింస్; • సీడెడ్: వి.యం.సి;



సీరియల్

సంకెళ్ళెవరికి?

డాక్టర్ కొత్త రవీంద్రబాబు

(గత సంచిక తరువాయి)

టూరిస్టు బస్సు వచ్చి ఆగింది. అందులోంచి చాలామంది దిగారు. పదిమంది పైన అమెరికన్లున్నారు.

గైడ్ కమ్‌కండక్టరు వాళ్ళను తీసుకు వెళుతూంటే అమెరికన్లు "సామాను ఇక్కడ వుంచేయవచ్చా?" అని అడిగారతన్ని.

"ఓ! వుంచొచ్చు! డ్రైవర్ ఇక్కడే వుంటాడు" అంటూ టిక్కెట్లమ్మే చోటుకు వెళ్ళాడు.

టికెట్లు కొనుక్కొని వచ్చాక టూరిస్టులను తీసుకుని గేటులోంచి లోపలకు వెళ్ళాడు గైడ్.

డ్రైవర్ బస్సులోంచి నెమ్మదిగా దిగాడు. వళ్ళు విరుచుకుంటూ టీ కొట్టుదగ్గరకు వెళ్ళి సిగరెట్ వెలిగించుకొని చాయ్ ఆర్డరిచ్చాడు.

రూప ఆరుముగానికి సైగచేసింది! అతను బస్సు చుట్టూ తిరిగివచ్చి తలవూపాడు.

చుట్టుప్రక్కల చెట్లనిండా కోతులున్నాయి. ఒక కోతివచ్చి డ్రైవర్ తింటున్న బన్ లాక్కుని మళ్ళా చెట్టుపైకి వెళ్ళిపోయింది.

"అరె! ఎంత పనిచేసింది" అంటూ నవ్వుకుంటూ టీ తాగసాగాడు డ్రైవర్. అక్కడవున్న నలుగురైదుగురూ డ్రైవర్ చుట్టూ చేరారు.

"ఈ కోతుల బెడద పెద్దదిగా వుంది. ఇళ్ళల్లో సామానుంచనివ్వవు. టూరిస్టుల దగ్గర నుంచి ఫలహారం కొట్టేస్తాయి" ఒకతను చెపుతుంటే,

"అవును. నిండా అల్లరి చేస్తున్నాయి" అన్నాడు షాపువాడు.

వాళ్ళిలా మాట్లాడుకునే లోపల రూప అవతలి వైపు నుండి బస్సెక్కి లోపలకువెళ్ళి ఒక చిన్న సూట్‌కేస్ తీసుకుని చెట్ల అవతల పెట్టివచ్చింది.

గంటసేపట్లో టూరిస్టులు తిరిగివచ్చారు. సూట్‌కేస్ పోయిందని అమెరికన్ అమ్మాయి కండక్టరుతో చెప్పింది.

కండక్టరు డ్రైవర్ని అడిగాడు "సూట్‌కేస్ పోయిందంటున్నది. ఎవరయినా బస్సులోకి వెళ్ళారా మేం లేనప్పుడు?" అని.

జరిగినకథ –7: ఐ. పి. ఎస్. సెలక్షన్ పరీక్షల్లో ఫస్టురాంకు తెచ్చుకున్న రూప చెంగల్పట్టు ఎ. ఎస్. పి.గా చేరింది. చింటూ ఆచూకి తెలుసుకోవడం కోసం సెటిల్‌మెంటు గ్రామం నుండి తీసుకువచ్చిన ఆమెను పోలీసులు ఎన్ని చిత్రహింసలు పెట్టినా స్పృహ కోల్పోయిందే కానీ చింటూ ఆచూకి తెలుపలేదు. ఆస్పత్రిలో ఉన్న ఆమెను ముసలమ్మ వేషంలో వచ్చి చింటూ విడిపించుకు వెళ్ళాడు. మెడికల్ ఆఫీసరు గారి అంబాసిడర్ కారుని తీసుకు వెళ్ళిన చింటూ ఆ కారుని మద్రాసు హైవేలో వేడన్‌తాంగళ్‌కు ఆరు మైళ్ళ దూరంలో వదిలి వేసాడు. వేడన్‌తాంగళ్‌లోని బర్డ్ శాంక్చువరి చూడాలని ఉందని తంగవేలుతో చెప్పి వేడన్‌తాంగళ్‌కి వెళుతుంది రూప. మార్గ మధ్యంలో కాయకష్టం చేసుకునే కూలి మనిషి వేషం ధరించింది. దారిలో తారస పడిన ఆరుముగానికి తాను టైగర్ రామస్వామి ముఠాకు మహారాణినని చెపుతుంది. ఆరుముగం, రూప వేడన్‌తాంగళ్ చేరుతారు.

"లేదే! అసలు నరసంచారమేలేదు! ఎలా పోయిందబ్బా? ఆ! ఇందాక కోతుల గుంపొకటి వొచ్చిపడింది. చిన్న సూట్‌కేస్ అయితే యీడ్చుకు వెళ్ళి వుంటాయి!"

వాళ్ళ సంభాషణ వింటున్న అమెరికన్ యువతి "వాట్" అని అడిగింది.

గైడ్ ఇంగ్లీషులో చెప్పాడు "మంకీ హేస్ టేకెన్ యువర్ సూట్‌కేస్" అని.

అతని మాటలు పూర్తిగాక ముందే ఒకకోతి టూరిస్ట్ చేతిలో కళ్ళజోడు లాక్కుని చెట్లలోకి వెళ్ళిపోయింది.

బస్సులో వాళ్ళంతా పగలబడి నవ్వారు. కళ్ళజోడు పోయినతను ముందు తత్తరపోయినా తర్వాత అందరితో పాటు తనూ నవ్వాడు.

సూట్‌కేస్ పోయిన యువతికూడా సూట్‌కేస్ పోయిన విషయం మర్చిపోయి చెట్లమిదకు పోయిన కోతులవంక చూస్తూ నవ్వసాగింది.

కండక్టర్ వెళ్ళి చుట్టుపక్కలవున్న చెట్ల దగ్గర చూసివచ్చి "సూట్‌కేస్ కనపడలా! నీళ్ళల్లో పడవేసినయ్యో? పొలాలలోకి తీసుకు వెళ్ళినయ్యో" అన్నాడు.

అతని మాటలు వినగానే పక్కున పడిపడి నవ్వారు అమెరికన్లు. ఇక చేసేదేమిలేదని బస్సు పోనివ్వమన్నాడు గైడ్. బస్సు వెళ్ళిపోయింది.

జీన్సు; స్లాకు ధరించి కండ్లకు గాగుల్స్ పెట్టుకు వచ్చింది రూప.

ఆమెవంక రెప్ప ఆర్పకుండా చూడసాగాడు ఆరుముగం, ఇంతకుముందు ఆమె చేతి దెబ్బలు మర్చిపోయి.

"వారెవా! చిలుక్"

టీకొట్లో పనిచేసే అతను. సిగరెట్ షాపతనువచ్చి చేరారు ఆరుముగం పక్కన. ఒకడు ఆమెకేసి చూసి కన్నుగిలికాడు.

"నిప్పురవ్వని ముట్టుకుంటే కాలుతుంది గురూ" ఆరుముగం మాటలకు మరలా కొంచెం వెనక్కు తగ్గారు వాళ్ళు.

టూరిస్ట్ బస్‌వచ్చి ఆగింది. అంతా కాలేజి స్టూడెంట్సు. వాళ్ళ దగ్గరకు వెళ్ళి ఆరుముగం "గైడ్ కావాలా?" అని అడిగాడు. అతనివంక ఎగాదిగా చూచి వూరుకున్నారు స్టూడెంట్లు.

"నేనుకాదుసార్! అదుగో ఆమె గైడ్" అంటూ రూపవంక చూపాడు.

అంగికారంగా ఈసారి వెంటనే తలవూపారు! రూప వాళ్ళందరనూ తనవెంట తీసుకుని వెళుతూ "మైడియర్ ఫ్రెండ్స్ ఐవిల్ టేక్‌యు నౌరౌండ్ దబర్డ్ సాంక్చువరి!దిస్‌వస్ వన్స్ అపాన్ ఎటైమ్ ఫ్రీక్వెంట్లీ విజిటెడ్ బై హంటర్స్ విత్‌బౌస్ అండ్ ఏరోస్."

చక్కటి ఇంగ్లీషులో మాట్లాడుతున్న రూపచుట్టూ బెల్లంచుట్టూ ఈగల్లా ముసురుకుంటూ ఆమె చెప్పే మాటలు వినసాగారు మంత్రముగ్ధుల్లా.

రూప రూపం వేషం చూసి 'సిలుక్'లా వుందే అనుకుంటూ చుట్టూరా చేరారు వారు; ఆటపట్టిద్దాం అనుకుంటూ! కాని వారి ప్రశ్నలన్నింటికి ఎంతో నేర్పుగా వోర్పుగా సమాధానాలు చెబుతూ వాళ్ళకా అవకాశం యివ్వలేదామె.

వాచ్ టవర్ నుండి టెలిస్కోప్‌లో చూపిస్తూ "సీదట్ స్పూన్ బిల్" అంటూ ఒక స్టూడెంటుకు పక్షిని చూపిస్తున్న రూపకు శాంక్చువరికి దూరంగా పొలాలాల మధ్య చిన్న పెంకుటిల్లు కనబడింది.

ఈసారి టెలిస్కోప్ పెంకుటింటివైపు ఫోకస్ చేసింది. ఇంజన్‌షెడ్డులా వుంది.

ఫిల్టర్‌పాయింట్ నుండి ఇంజను నీళ్ళు తోదుతున్నది. నీళ్ళు కాలువగుండా వరిచేలోకి వెలుతున్నవి. ఉలిక్కిపడింది రూప. పెంకుటింటి వాకిట్లోంచి బయటకు వచ్చాడో యువకుడు. అతని ఆకారం అంతా చింటూలా వుంది.

"వాట్ యీజ్‌దట్‌బర్డ్ "స్టూడెంట్ ప్రశ్నకు

తెప్పరిల్లుకుని "దటీజ్ ఎబ్రాహ్మినిక్‌రక్" అంది రూప.

బర్డ్ శాంక్చువరి చుట్టూరా చూపించి స్టూడెంట్సును చివరకు గేట్ దగ్గర వదిలివేసింది రూప.

నిశ్శబ్దంగా బస్‌లో ఎక్కి కూర్చున్నారు స్టూడెంట్స్. బస్ కదిలి కొంత దూరం పోయాకగాని వాళ్ళు మాట్లాడుకోడం మొదలెట్టలేదు

"ఎన్ని పక్షులో ?" అన్నాడొకతను.

"బట్ వుయ్‌హావ్ సీన్‌ది స్ట్రేంజెస్ట్‌బర్డ్" అన్నాడు ఇంకో అతను అతని మాటలకు పక్కున నవ్వారంతా!

నవ్వులాగిపోయి అంతా మరలా మామూలు మూడ్‌లోకి వచ్చేటప్పటికి బస్సు మద్రాసు వెళ్ళే మార్గంలో చాలా దూరం వచ్చేసింది.

అరడజన్‌మంది ఒకేసారి "అరె నా పర్స్‌పోయింది" అంటూ గోలగా అరవసాగారు. లెక్చరర్ "ఏమిటి ఇంతమంది పర్సులు పోగొట్టుకున్నారా" అన్నాడు ఆశ్చర్యంగా.

చివరకు పర్సుపోయిన వాళ్ళలో వొకతను "మనమంతా సిలుక్‌వంక చూస్తూ వళ్ళు మరచివున్నప్పుడు ఎవడో దొంగ మనజేబులు కత్తిరించి వుంటాడు" అన్నాడు.

అంతా పక్కున నవ్వారు పర్సులుపోయిన వన్న సంగతి మర్చిపోయి!

చీకటి పడిపోతుండే చెట్టుకింద జేరారు రూప, ఆరుముగం.

ఒక్కో పర్సులోనూ వున్న డబ్బు కాస్తా తీసుకుని కాళీ పర్సులు విసిరేయసాగింది రూప. అవి ఏరి తెచ్చి తనముందు పెట్టుకున్నాడు ఆరుముగం.

మూడువందల నలభైడబ్బూ, నాలుగు దువ్వెనలూ, పాంటు షర్టు, కెమేరా బైనాక్యులర్స్ దొరికాయి సూట్‌కేస్‌ల్లోనూ, పర్సులలోనూ కలిసి... డబ్బు తన జేబులో వుంచుకుని సూట్‌కేస్ ఆరుముగానికి యిచ్చింది రూప.





వంకెళ్ళ వరకి?

"చీకటి పడిపోతున్నది! రాత్రికి ఎక్కడ పడుకోవాలో?"

"నేను తీసుకుని వెళతాగా!"

"ఎక్కడకు"

"చూస్తూ వుండు"

"పిచ్చివేషాలేయవుగదా"

"ఇంక జన్మలో నా!"

పొలాలగట్ల వెంట తీసుకు వెళ్ళసాగాడు ఆరుముగం. మెట్ట వరి ఈనీ పాలు పోసుకుంటున్నవి.

పెంకుటింటి దగ్గరకు తీసుకుని వెళ్ళాడు ఆరుముగం. తెల్ల వెంట్రుకల వృద్ధుడు బయటకు వచ్చాడు ఆరుముగం కేకలు విని.

"ఈ అమ్మాయి రాత్రికి ఇక్కడ పడుకుంటుంది నాగు బాబాయి" అన్నాడు ఆరుముగం.

ఆరుముగం వంక, అమ్మాయి వంక మార్చి మార్చి చూసి "ఇక్కడా! చోటులేదే!" అన్నాడు వృద్ధుడు.

"ఈమె చుట్టాలే! చింటూ రాగానె వెంటనే గాలో పలకు తీసుకుని వెళ్ళు."

ఏమనుకున్నాడో ఏమో "ఛమేలి! ఈ అమ్మాయిని తీసుకుని వెళ్ళు" అంటూ చిన్నగా కేకవేసాడు వృద్ధుడు.

లోపల నుండి వచ్చిన ఆమెను చూస్తూనే ఆశ్చర్యపోయింది రూప. హాస్పటల్ నుండి తప్పించుకుని వచ్చినామె యీమె అనుకుని క్షణం అలాగే చూసిందామెవంక. చూపు మరల్చుకుంటూ "కొంచెం గాలిపట్ట పడుతున్నది! అంతే! అంతకుమించి పోలీసుల దెబ్బలు యీమెను ఏమీ చేసినట్లు లేవ" అనుకుంది మనసులో రూప.

"చక్కటి అమ్మాయి. చింటూకు జోడి సరిపోతుంది" అనుకుంది ఛమేలి.

పెంకుటింట్లో ముందువైపుగా వంటిను వున్నది. వెనుకవైపుగా రెండు గదులు. ఒకదానిలో స్టౌవ్ మీద సినిమావేసి ఆమ్లెట్ వేసి యిచ్చింది రూపకు. ఆమ్లెట్ తినేలోపల వేడిగా టీచేసి యిచ్చింది. కడుపులోకి ఆహారం పడగానే రూపకు హుషారువచ్చింది.

ఆరుముగం ముసలాయనతో "టైగర్ మంచి మనిషి. ఎరచేపలు టైగర్‌ను బాగా కరిచాయట. అందుకనే యిలా వచ్చింది." అన్నాడు.

"నమ్మొచ్చంటావా? సన్యాసి రకంగ ముగదా!"

"అబ్బే! జాతి ముత్యం! మూస్తుండగానే ఆరుగురు ఎప్పుడెంప్పు జేబులు కొట్టింది! టైగర్ ఇలాకాలో మనిషి! ఎవ్వరైనా ముట్టుకుంటే మక్కెలిరగ్గొడుతుంది! టైగర్ దగ్గర బాగా తయారయినట్లు వుంది."

"చింటూ వచ్చాడంటే దీనితల్లో జేజే కూడా కొంగ దాగా హాయిగుండే!"

"చింటూ ఎక్కడకు వెళ్ళాడు?"

"పనిమీద వెళ్ళాడు. తెల్లారేలోపల వస్తాడు. పొద్దునవచ్చి కలుసుకో"

కొంచెం అన్నం ముక్క మీద ఆమ్లెట్ వుంచితెచ్చి ఆరుముగానికిచ్చింది ఛమేలి!

ఆరుముగం ఆమ్లెట్ తిని వెళ్ళిపోయాడు.

"స్నానం చేస్తావా?" ఛమేలి అడిగితే తలూపింది రూప.

వేన్నీళ్ళ స్నానంచేసి టవలు చుట్టుకు రాగానే లుంగీ షర్టు తీసి యిచ్చింది ఛమేలి. క్షణం తటపటాయించి రూప 'అవి చింటూవే అయివుంటాయి'

"ఫర్వాలేదు! వేసుకో! చింటూ బహుశ యీ రాత్రికి రాడు" అంది ఛమేలి.

పువ్వుల లుంగీ కట్టుకుని టెర్లిన్ షర్టు తొడుక్కుంది రూప.

అన్నం రొయ్యల పులుసు పింగాణీ ప్లేటులో పెట్టి తీసుకొని వచ్చింది ఛమేలి.

మావేరు జన్మలో అంత ఆకలివేసి ఎరుగదు. ఒక్క ఉదుటున ప్లేటు కాళీ చేసింది. మళ్ళీ అన్నం పులుసూ వడ్డించింది ఛమేలి.

భోంచేసాక కాసేపుండి "ఆ మంచం పాల్చుకు పడుకో" అంది రూపతో.

నులక మంచం; నార్లకట్ట కొబ్బరితాడుతో అల్లారు. వాల్చుకుని పడుకోగానే మొద్దు నిద్రవచ్చింది రూపకు!

నల్లరతా అలా వచ్చుగా వుందేమి? అనుకోసాగింది రూప. మూతి ఎర్రగా వున్నదేమిటి? అదేమిటి చిలకనై పోయాను. అవిగో పక్షులు మరదల మందలుగా వస్తున్నాయి. కాకులు, గద్దలూ, రాబందులూ, గుడ్లగూబలూ అన్నివచ్చి ఒకగోరువంక ముందు వాలాయి. చూస్తే ఆ గోరువంకతో పోటు కన్నంటక పెరుడుగా వుంది!

గోర్వంక కాసేపు పక్షుల మందతో ఏదో మాట్లాడింది. ఆ మాటలేమి అర్థం కాలేదు రూపకు.

పక్షులన్నీ ఎటునేటు ఎగిరిపోయాయి. గోరువంకవచ్చి చిలుక పక్కగా వాలింది! కువకువ లాడుతూ ఏదో రూపతో చెప్పసాగింది.

"చిలుకా గోరింకా

కులకే పకాపకా",

రూప మనసు సంతోషంతో పొంగిపోయింది. గోరువంక మరి మరి దగ్గరకు రాసాగింది.

పెద్ద శబ్దం! తుపాకి పేల్చిన శబ్దం అది!

పక్షులన్నీ ఆరుస్తూ చెల్లా చెదరై పోసాగాయి. గోరువంక చెల్లాచెదరైన పక్షుల వంక చూస్తూ చిలుక సంగతి మర్చిపోసాగింది. బాధతో భయంతో అటూ యిటూ తిరుగసాగింది. పక్షులన్నీ వచ్చి చుట్టూ జేరాయి. గోలుగోలున ఏడుస్తూ అంగలార్పులు చేస్తున్న స్త్రీలలా వున్నాయవి. గోరువంక చిలుకను వెంటమీద గట్టిగా పొడిచింది. చిలుక మనసు గిలగిలలాడిపోయింది. ఏమి చెయ్యనూ తోచక గిరాగిరా తిరుగసాగింది.

ధైర్యం కూడదీసుకుని చిలుక (రూప) రివ్వున పైకెగిరింది. అల్లంత దూరాన వేటగాడు తుపాకిని పక్షులవైపు గురి చేస్తున్నాడు.

చిలుక అమిత వేగంతో ఎగురుకుంటూ వెళ్ళి వేటగాడి ముఖాన వాలింది. అతని కళ్ళకున్న జోడు ఆ అదురుకు కింద పడిపోయింది. ఆశ్చర్యంతో వేటగాడు చిలుకవంక చూసేలోపల అతని చేతిలో తుపాకి జారి కింద తుప్పల్లో పడిపోయింది. కళ్ళజోడు లేనిదే అతనికేమీ కనపడదు లాగుంది. చుట్టూతా తడుముకోసాగాడు!


జరిగిన విషయం చూసిన పక్షులు కిలకిలలాడి సంతోషంతో రెక్కలు కొట్టుకుంటూ గోరువంక చుట్టూ తిరుగసాగాయి.

ఏమి ఆశ్చర్యం! గోరువంక చుట్టూ తిరుగుతున్నది పావురాలు, గువ్వలు, నెమళ్ళు!


కువకువలాడుతూ పావురాలూ, గువ్వలూ గుండ్రంగా తిరుగుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. ఆనందాతిశయంతో నెమళ్ళు నృత్యం చేస్తున్నాయి.

గోరువంక సంతోషాతిశయంతో కేరుతూ చిలక పక్కన జేరింది. దగ్గరగా వచ్చి ముక్కుతో చిలుక రెక్కలు సవరించసాగింది.

మెలకువ వచ్చింది రూపకు! వళ్ళంతా చెమటలు కమ్మి వున్నది. బెడ్‌లైట్ వెలుగుల్లో ఏదో ఆకారం లోనెక్కు వచ్చినట్లుంటే టప్పున కళ్ళు మూసుకుంది రూప.




శ్వాసలో తాజాదనం కోసం లవంగం నమలడం సాంప్రదాయికంగా వస్తున్న ఆచారం



చైనా దేశంలో రాజ దర్బారులకు వెళ్లే ప్రజలు, అధికారులు, రాజ దర్శనానికి వెళ్లే ముందుగా, తమ శ్వాసలో తాజాదనము, సువాసన రావడానికని లవంగం నమిలేవారట. అదే లవంగం ప్రస్తుతం ప్రామిస్ టూత్‌పేస్టులో అత్యంత ప్రధానమైన దినుసు. ప్రామిస్‌తో పళ్లు తోముకున్నారంటే, చైనా రాజ దర్బారులకు వెళ్లే ప్రజలు, అధికారులకు లాగానే మీ శ్వాస కూడా తాజాదనము, సువాసన నిండి ఉంటుంది. ఇది లవంగ నూనె అద్భుత గుణమన్నమాట. ప్రామిస్‌లోని ప్రత్యేక ఫార్ములా కారణంగా ఇది. నోటిలోనూ శ్వాసలోనూ దుర్వాసన కలిగించే సూక్ష్మజీవులను కూల్చివేసి, మీ శ్వాసలో తాజాదనం నింపివేస్తుంది.

ఇంతేగాక, లవంగ నూనెలోని మరొక సుగుణమేమిటంటే, ఇది మీ పళ్లలో మూలమూలలా చేరి, మీ పళ్లకు హాని చేస్తున్న సూక్ష్మజీవులను తరిమికొట్టుంది. వీటిను నుండి విముక్తి పొందిన మీ పళ్లు ఆరోగ్యవంతంగానూ, దృఢంగానూ, మెరిసిపోతూనూ ఉంటాయి. మీ శ్వాసలో తాజాదనము, సువాసనా నిండిపోతాయి. అంటే ఇప్పుడు మీరు కూడా పూర్తి ఆత్మవిశ్వాసంతో ఏ రాజ దర్శనానికైనా వెళ్లవచ్చు. ఏ రాణి దర్శనానికైనా వెళ్లవచ్చు!

లవంగ—
ప్రామిస్ టూత్‌పేస్టులోని
అద్వితీయ పదార్థం





Promise

లవంగ నూనెతో అద్భుత సృష్టి–ప్రామిస్ టూత్‌పేస్టు

3 బల్సారా—
టూత్‌పేస్ట్ విశేషజ్ఞులు

CHAITRA • B BLS 852 TEL

ఆరుముగం తీసుకువచ్చాడు

వాడు తీసుకురాగానే సరో ఎందుకు లోపలకు రానిచ్చావు? ఆచూకీ తీసుకుని ఎఱ్ఱ చీమల కందజేస్తుందేమో?"

'నమ్మకంగా చెప్పాడు టైగర్ రామస్వామి ఇలాకాలో మనిషట' టైగర్‌ని పోలీసులు పట్టుకొంటే మురా చెల్లాచెదరయింది ఈ అమ్మాయి యీవైపుగా వస్తే తీసుకువచ్చాడు ఆరుముగం '

కోపంగా ఏదో అనబోయిన చింటూ పరీక్షగా తదేక ధ్యానంతో నులకమంచంమీద తన లుంగి కట్టుకుని పడుకున్న అమ్మాయి వంక చూస్తూ వుండడం చూసి ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ అవతలకు వెళ్ళింది ఛమేలి'

నిద్రపోతుంటే రూప కట్టుకున్న లుంగి మోకాళ్ళ వరకు తొలగిపోయి వున్నది నిగనిగ మెరుస్తున్న ఆమె దేహం టర్కిన్ షర్టులోంచి మెరిసిపోతున్నది బెడ్‌లైట్ వెలుగులో!

బాగానే వుంది పిల్ల' టైగర్ మనిషని చెప్పింది అమ్మ' ఇక్కడ కెందుకు వచ్చిందో?

స్వల్పంగా విచ్చుకున్న నోరు లేత గులాబి మొగ్గలా వున్నది. గాలికి ముంగురులు నుదుటిమీద అటూ యిటూ కదులాడసాగాయి. నెమ్మదిగా మంచంమీద కూర్చుని నుదుటిమీద పడ్డ ముంగురులు సవరించసాగాడు చింటూ

అలా రూప దగ్గరగా కూర్చుంటే ఆమెవద్ద నుండి వస్తున్న ఒక విధమైన సువాసన అతనిలో ఏదో కోర్కెలు రేపసాగింది. అంతకుముందుగా తల్లితో ముక్కు ముఖం తెలియని పిల్లను ఎందుకు జేరనిచ్చావు అన్నప్పుడు అతని మనసులో కలిగిన అనుమానాలు ఇప్పుడు లేవు.

యవ్వనంలో వున్న యువతికి అంత దగ్గరలో కూర్చుని వున్నప్పుడు. ఆమె పీలుస్తూ వదుల్తున్న గాలి తాకిడి ముఖం మీదకు వస్తూ వింత అనుభూతి కల్గిస్తున్నప్పుడు ఏ యువకుడికయినా కలిగే వికారాలే చింటూకూ కలిగాయి అతను బొత్తిగా స్త్రీ సుఖం ఎరుగని అమాయకుడు గాడు

కొన్ని సంవత్సరాలుగా దొంగిలించిన డబ్బు జల్సాగా ఖర్చు చేస్తూ ఆ విధమైన సుఖం పొందుతూనే వున్నాడు. అంతా దొంగలూ దోపిడిదార్లూ వుంటే వాళ్ళ మురాలో అతని పొందుకోరే మగువలకు కొదువ లేదు. వలచి వచ్చిన అవకాశాలనే కాకుండా అవసరమయినప్పుడు చొరవ చూపి మదవతులను ఎలా లొంగ దీసుకుని దగ్గరకు జేర్చుకోవాలో అతనికి బాగా తెలుసు' ఆడదాన్ని ఎలా లొంగదీసుకోవాలో అన్న విషయంలో ఎవరయినా అతని వద్ద పాఠాలు నేర్చుకోవాల్సిందే' ఆడదాని విషయంలో మొదటగా మగవాడు ఎంత నిగ్రహం ప్రదర్శించితే అంత ప్రయోజనం అని అతనికి తెలియక పోలేదు'

ఇంత మందిని రుచి చూసి ఎవరికీ లొంబడ కుండా వుంటూ వచ్చాడు చింటూ యింతవరకు అందుకే తన నిగ్రహ శక్తి మీద అంతులేని విశ్వాసం అతనికి' పాపం వడివేలు! బిజిలీ తన్ను మోసం చేసి చింటూతో వుంటున్నది తెలియగానే మనిషి విపరీతమైన మానసోద్రేకానికి లోనయి తల్లడిల్లి దాదాపుగా పిచ్చివాడయి పోయాడు'

కాని నులక మంచంమీద తన లుంగి చొక్కా వేసుకుని నిద్రపోతున్న యువతిని చూస్తున్నకొద్దీ తనను తాను నిగ్రహించుకోవటం ఎంత కష్టమో అర్థమవసాగింది చింటూకు

బయట నుండి మాటలు వినపడ సాగాయి. నాన్న అమ్మతో చెబుతున్నాడు. పిల్ల చిరత పులిలాటిది దారిలో ఆరుముగం మీద చేయివేస్తే స్ప్రింగ్ కత్తి దూచి పొడవ బోయిందట' అంత లావు మగాడూ నీళ్ళు గారిపోయాడట ఆరుగురు స్టూడెంట్ కుర్రాళ్ళ మనిషర్సులు అలాగ్గా 'కొట్టేసిందట' అమెరికా అమ్మాయి సూట్‌కేస్ కొట్టేసి అవతల దాచిందట చింటూ దగ్గర వుండాల్సిన పిల్ల అనుకున్నాడట ఆరుముగం' ఎంతయినా టైగర్ ఇలాకాలో మనిషి!'


పిల్లను చూస్తే ముచ్చటగా వుంది

నువ్వు మాత్రం ముచ్చటగా లేవూ? నీ కోసం గాదూ నేను ఇల్లూ వాకిలీ, చుట్టాలూ పక్కాలూ అన్నీ వదులుకుని ఇంత దూరం వచ్చింది!"

చాల్లే సరసం' వూరుకో చింటూ వింటాడు."

మనసునూ శరీరాన్ని అతికష్టం మీద నిగ్రహించుకుని లేచి అవతలకు వెళ్ళాడు చింటూ' .

(ఇంకావుంది)



కె. కె., ఖుర్దారోడ్

మా అక్క వయస్సు 30 సంవత్సరములు నుదుట మధ్య తల నెప్పి ఎక్కువగా, వస్తుంది ఆ సమయంలో వాంతులు అవుతాయి ఈ తలనెప్పి రాకుండా వుండాలంటే ఏమి చెయ్యాలి?

పై లక్షణాలు మైగ్రెయిన్ రకపు తలనెప్పిని సూచిస్తున్నాయి.

ఇలా రావటానికి ఎన్నో కారణాలు ఉన్నాయని శాస్త్రజ్ఞుల అభిప్రాయం. కాని ఇది అని ఒక కారణం అంటూ చెప్పటం కష్టం. ఒక్కో వ్యక్తిలో ఒక్కో కారణంగాని కారణాల సమ్మిళితంగాని ఉండవచ్చును న్యూరాలజీ డిపార్టుమెంటులలో వైద్యులు కొన్ని పరీక్షలు చేసి మందులను వాడటం జరుగుతుంది చాలా సందర్భాలలో ఏ ప్రత్యేక మందులూ వాడకుండానే రోగం చాలా సం.ల పాటు రాకుండా ఉండటం ఈ రోగ ప్రత్యేకత

ఎస్. ఎమ్., భీమవరం

నా కుమార్తె వయస్సు 10 సంవత్సరములు. తెల్ల వెంట్రుకలు వస్తున్నవి వీటికి చికిత్స ఏమిటి?

తెల్ల వెంట్రుకలకి ప్రత్యేక చికిత్స లేదు.

పి. ఎస్. ఆర్. ఆర్., విశాఖపట్నం


నేను రెండు సంవత్సరముల నుండి తలనెప్పితో బాధపడుచున్నాను కళ్ల డాక్టరుకి చూపిస్తే జోడు వ్రాసి ఇచ్చినారు కళ్ల జోడు వాడినా ప్రయోజనము కనిపించలేదు 2 సం ల క్రితం నా తల వెనుక చిన్న బొప్పి బయలుదేరి అది వెనుక నుండి ముందుకి గాడివలె పెరుగుతున్నది అది అంగుళం వెడల్పున 3 అంగుళాల పొడవుతో లోతుగా వున్నది ఆ బొప్పి దగ్గర మంటగా వుంటుంది వికారము,, కళ్ళు తిరుగుట కూడా వున్నది

మీరు వెంటనే మెడికల్ కాలేజీలోని న్యూరాలజీ లేక న్యూరో సర్జరీ డిపార్టుమెంటులో పరీక్షింప చేసుకోవటం చాలా ముఖ్యం.

జి. ఎమ్., మడకశిర

నాకు పళ్ళు చాలా ఎత్తుగా వుంటాయి పన్నుకి పన్నుకి సందు కూడా వున్నది దీనికి ప్లాస్టిక్ సర్జరీతో నివారించవచ్చునా? ఇది ఏ వూళ్లల్లో సాధ్యము దీనికి ఖర్చు ఎంతవుతుంది?

దీనికి ప్లాస్టిక్ సర్జరీ అవసరంలేదు. నిపుణులైన దంత వైద్యులకి చూపించి క్లిప్పుగాని, వైరుగాని వేయించండి. దంత వైద్యులు ప్రస్తుతం అన్ని పట్టణాలలోను ప్రాక్టీసు చేస్తున్నారు. ఖర్చు అనేది వాడబడే విధానం మీద, రోగికి ఉన్న లోపం మీద, వైద్యుని మీద ఆధారపడి ఉంటుంది. □


కొత్తది


Super Soft
Conditioner
Anti-Dandruff Shampoo
All In One

మహర్షి

కెప్టెన్ షేక్ మహాలక్ష్మి

జీవనగమనంలో ఎందరెందరితోనో పరిచయం ఏర్పడుతుంది. కొందర్ని మరుక్షణంలో మర్చిపోతాం. కాని మరికొందరి పరిచయం సాన్నిహిత్యంగా మారి అత్యంత ఆత్మీయతకు దారి తీస్తుంది.

పై వానిలో రెండవ కోవకు చెందిందే రఘుతో నా బాంధవ్యం. ఇద్దరం ఒకే కాలేజిలో లెక్చరర్లం కావడం మా స్నేహానికి మరికొంత దోహదం చేసింది. నేను రఘు కంటె వయస్సులో నాలుగేళ్ళు పెద్ద.

ఒక ఆదివారం ఉదయం పది గంటల ప్రాంతంలో "మాష్టారూ! మీకు ఇంట్లో ఏదైనా పనుందా! అనడిగాడు రఘు వచ్చి.

"ఏం!" అన్నట్లు చూశాను.

"స్కూటరుమీద ఎక్కండి. ఆశ్రమం దగ్గరకు వెళ్ళి వద్దాం!" అన్నాడు.

ఆశ్చర్యంగా అతని ముఖంలోకి చూశాను.

రఘు నా ముఖ కవళికలు గ్రహించాడు.

"ముందు చొక్కా వేసుకు రండి! వివరాలు మీకే తెలుస్తాయి!" అన్నాడు.

చదువుతున్న రామాయణం లోన అలమరలో పెట్టి వచ్చాను.

స్కూటర్ స్టార్ట్ చేసి "వెనుక కూర్చోండి!" అన్నాడు ప్రశాంతంగ.

ప్రకృతి శోభ పర్చుకున్న ప్రశాంత వాతావరణంలోని ఒక లతా వితానం క్రింద చిన్న కుటీరం ముందు ఆగింది స్కూటరు.

లోపల నుండి కర్ర సహాయంతో ఒగుడాకులాగ గెంతుకుంటూ ఒక ముసలమ్మ బయటికి వచ్చింది. వృద్ధాప్యం కారణంగ పూర్తిగ వంగిపోయింది. జీవన అనుభవాలకు ఫలితంగా తల పూర్తిగ పండి మేరు శిఖరాగ్రంలాగ ధవళ కాంతితో మెరుస్తోంది.

మమ్మల్ని చూడగానే "రండయ్యా! రండి!" అంటూ బోసి నోటితో సాదరంగ ఆహ్వానించింది.

తాటి ఆకుల చాపలు రెండు పరిచింది. కూర్చున్నాం.

చుట్టూ కలియ చూశాను. ఆవు పేడతో అలికి చక్కగ ముగ్గులు పెట్టి వుంది. ఆగ్నేయంలో యజ్ఞకుండంలాగ ఒక చిన్న పొయ్యి ఉంది. అరడజను ఎయిర్ కండిషన్లు పెట్టినంత హాయిగా ఉందక్కడ. వివిధ పుష్ప సుగంధ పరిమళాలు నాసాపుటాలను జాగృతం చేస్తూ ఆహ్లాదాన్ని కలుగ చేస్తున్నాయి.

"ఆశ్రమాల్లో మహర్షుల తాపసిక శక్తి పుష్ప పరిమళాల రూపంలో వ్యక్తమౌతుందంటారు! ఇదేనేమో!" అనిపించింది నాకు.

"మంచి తీర్థం తీసుకో నాయనా!" అన్న మాటలతో నా ఆలోచనా సరళిలో నుండి తేరుకొని, గ్లాసు అందుకొని తాగాను. దివ్యంగ ఉంది.

"ఏమిటిది! చాల రుచిగా ఉందే!" అన్నాను.

"వట్టివేళ్ళు, సుగంధ పాల, తులసి, చెరకు, అల్లం, అతి మధురం, జీలకర్ర కొంచెంగా నూరి నీళ్ళలో కలిపి వడపోసి నిమ్మకాయ రసం, ఆవు పాలు, తేనె కలిపి త్రాగుతుంటాను. ఇది సర్వ తాపాలకు ఉపశమనం!" అంది.

"మరి భోజనం?" కుతూహలంగా అడిగాను.

"పెద్దగా ఆకలివేయదు. ఎప్పుడయినా అవసరమనిపిస్తే కాస్త ఉడకేసుకు తింటాను... సహజంగ అంత అవసరం రాదు... ఆశ్రమంలో సంవత్సరం పొడవునా రకరకాల పండ్లు కాస్తుంటాయి. వాటితోనే జీవనం నడుస్తుంది... అయ్యో మాటల్లోనే మరిచాను నాయనా! అంటూ ఒక తాటాకు బుట్టనూ ఎదురుగ్గా పెట్టి, తనూ కూర్చుంది.

జామ, సపోట, మామిడి ఒకొక్క పండుతీసి కొంగుతో తుడిచి మా చేతుల్లో పెట్టసాగింది. బాగ రుచిగా ఉంటం మూలాన కొంచెం ఎక్కువగనే తిన్నాం.

"ఇక చాలమ్మా!" అన్నాడు రఘు.

ముసలమ్మ ముఖంలో తృప్తి, ఆనందం తొంగిచూశాయి.

"ఈ అబ్బాయి!" అని నావైపు చూసింది.

"చెప్పటం మర్చానమ్మా! అప్పుడప్పుడు నీతో మాస్టరుగారని చెపుతుంటానే... ఆయన! మా కాలేజీలోనే పనిచేస్తున్నారు." అన్నాడు రఘు.

"నా కెందుకో ఈ రోజు చాల ఆనందంగ ఉంది బాబూ! ఇప్పుడే శబరి ఘట్టం చదివాను. రామలక్ష్మణులలాగ మీ రొచ్చారు. అంది.

"మేము రామలక్ష్మణుల మవటం వేరే విషయం... కాని నువ్వు మాత్రం శబరివేనమ్మా!" అన్నాను నేను.

స్మిత భావంతో నా వైపు చూసింది.

రఘు వాచివైపు చూసి "పన్నెండు కావస్తుందమ్మా! వస్తాము. డబ్బేమైనా కావాల్నా?" అన్నాడు.

"ప్రస్తుతం డబ్బులు వద్దు కాని, ఎండ బాగ కాస్తుంది. పొద్దు వాటాలాక వెళ్ళకూడదూ!" అంది.

"కాదమ్మా వెళ్తాం... వేరే పనులు కూడ ఉంటాయి కదా!" అన్నాడు రఘు.

"అయితే ఒక్క క్షణం ఆగండి!" అంటూ పొయ్యి రాజేసి, అరగంట తిరక్కుండ మా ముందు చెరోగ్లాసు పాయసంలాంటి పదార్థం ఉంచింది.

"ఏమిటిది?" అన్నాను.

"తమిదజావ! తాగండి! ఆకలికి, ఎండకూ రెండింటికి ఉపశమనం" అంది.

మధ్యాహ్నం రెండుగంటలయ్యేసరికి ఇల్లు చేరాము.

మార్గంలో రఘును నా భావనా 'శబరి' వివరాలడిగాను. అతను సరి అయిన సమాధానం ఇవ్వకుండ మాట దాటవేశాడు. చెప్పక పోవటానికి బహుశ ఏదైనా బలీయమైన కారణం ఉండవచ్చు ననుకొని సరిపెట్టుకున్నాను.

ఆనెలలో మరి రెండుసార్లు ఆమె దగ్గరకు వెళ్ళి వచ్చాము. తర్వాత వారం – పదిరోజులకు ఒకసారి వెళ్ళి ఆమె బాగోగులు విచారించి, ఆమెనుండి అతిథి సత్కార ఆశీర్వచనాలు పొందడం మావంతు అయింది. అన్నిటికంటె ఆమె నాలో వేసిన 'శబరి' ముద్ర చాల మహత్తరమైంది.

సందర్భం వచ్చినప్పుడల్లా రఘును ఆమెను గురించి అడిగాను. కాని ఫలితం శూన్యం. పోనీ, ఆమెనే అడుగుదామనుకుంటే బావుండదనిపించింది. అసలు అలాంటి కుతూహలం చూపెట్టడం సభ్యత, సంస్కారం కాదనిపించింది.

రఘుకు ఇతరులకు సహాయం చేయటం పరిపాటి. ఉదాహరణకు నేను చాలసార్లు డబ్బుకు కటకటలాడుతుంటాను. అతను తన తంటాలు తానుపడి ఆర్థికంగ అప్పు రూపంలో నన్ను ఆదుకున్న సందర్భాలు కొల్లలు. బహుశ ఈ ముసలమ్మ దూరపు బంధువో లేక అనాథో అయిఉంటుందని ఊహించాను. రఘు ఆపద్ధర్మంగ ఆమెను ఆదుకుంటున్నాడేమో! ఆ తర్వాత రఘును మరెన్నడూ ఆమె వివరాలకై ప్రశ్నించలేదు.

ఈ విధంగా నాలుగునెలలు – నాలుగు సంవత్సరాలు గడిచాయి.

ఆరోజు మకర సంక్రాంతి బ్రహ్మముహూర్తంలోనే లేచి గోదావరికి వెళ్లాను. స్నానం చేశాను. సంధ్యావందనం, ధ్యానం అయ్యాయి. మకర సంక్రమణం ఆరుగంటలకే కనుక, ఎనిమిదయ్యే సరికల్లా పితృదేవతలకు పిండప్రదానం చేశాను.

పూర్వం బ్రాహ్మణులకు సువర్ణ, రజిత, తామ్రాది వివిధ దానాలు చేసేవారు. అగ్రహారాలు యిచ్చేవారు. అనేక కారణాలవలన వాని స్థాయి పడిపోయింది. నేను స్వయంపాకం మాత్రం ఇచ్చుకోగలిగాను. మొత్తంమీద ఒక కూష్మాండం సంపాయించి దానం చేశాను. ఆ పుడమి వేలుపు మహదానంద పడ్డాడు.

ఇంటికి వచ్చి వసారాలో కూర్చున్నాను... ఏవేవో ఊహలు, భావనలు మదిలో మెదులుతున్నాయి. 'ఆత్మశక్తి' 'సూర్యశక్తి'కి ప్రతీక అనిపించింది. సూర్యుడు సంవత్సర కాలంలో పన్నెండు రాసులలో తిరుగుతూ, అన్ని రాసులను ప్రభావితం చేస్తుంటాడు. కాని ఆత్మ వివిధ యోనుల్లో జన్మించి, ఆ ఉపాధినే సేవిస్తుంది. ఏమిటి ఈ విపరీతం?

అయితే ఉపాధి లక్షణాలను పాటిస్తూ, ఆత్మోద్ధీప్తి కలిగి ఉండటంవల్లనే వాల్మీకి మహర్షి అయ్యాడనిపించింది.

హృషీకానాం నియమనాత్
ఋషిరిత్యభి ధీయతే!

అన్న ఆర్యవాక్కు నా స్మృతిపథంలో మెదిలింది.

మాస్టారూ!" అన్న పిలుపుతో నా భావనా ప్రవాహానికి అంతరాయం కలిగింది.

"రండి, కూర్చోండి!" అంటూ, రఘు ముఖంలోకి చూసి, ఏమిటి విశేషం!" అన్నాను.

"ఆశ్రమందాక వెళ్ళాలి.. త్వరగా..." సంక్షిప్తంగ అన్నాడు.

ఒక్క నిముషం!" అని లోపలికి వెళ్ళాను. నేను చొక్కా తొడుక్కునే లోపల మా ఆవిడ ఒక చిన్న క్యారేజిలో పులిహోర, క్షీరాన్నం, గారెలు పెట్టి నా చేతికిచ్చింది

రఘు కనీసం కూర్చోకుండ అలాగే నిల్చున్నాడు నా చేతిలో క్యారియర్ చూసి "ఏమిటది?" అన్నాడు.

చెప్పాను.

దయచేసి ఇప్పుడేం వద్దు. మనం త్వరగా వెళ్ళాలి!" అంటూ నా చేతిలోంచి క్యారియర్ అందుకొని వరండాలో టీపాయ్ మీదపెట్టి స్కూటర్ స్టార్ట్ చేశాడు.

అరగంట వ్యవధిలో ఆశ్రయం చేరాం. కుటీరం ముందు అరటులతో, గడ్డితో తయారు చేయబడిన శయ్యపై 'శబరి' భౌతికకాయం పరుండబెట్టి ఉంది.

ఆమె మరణించలేదు! నా సందేహం. నాడి చూశాను, స్పందన లేదు!" తాపసికుల శరీరాలు ప్రాణం అనంతవాయువులో లీనమైపోయాక కూడ కొంతకాలం వరకు సజీవంగ ఉన్నట్లుంటాయి అంటారు! ఇదేనేమో!" అనుకున్నాను.

రఘు, నేను ఆమె పాదాలకు నమస్కరించాము.

రఘు ముఖంలోకి చూశాను.

ప్రశాంతంగ ఉన్నాడు.

'అంత్యక్రియలు..."

"నేను చేస్తాను!" అన్నాడు నామాటలు నొక్కుతూ.

సంధ్యా సమయంలో ఆకాశమంతా తామ్రవర్ణం దాల్చింది. సూర్యుడు పశ్చిమ దిశలో జారిపోతున్న అగ్నిబాండంలా ఉన్నాడు.

పావన గోదావరి తీరంలో రఘు 'శబరి' చితికి నిప్పంటించాడు. అగ్నిదేవుడు సప్తజిహ్వలలో ఆమె భౌతికకాయం లీనమైంది.

నేను, రఘు చితికి తూర్పు దిశలో నిల్చున్నాము. చితిజ్వాలలనుండి ఒక వ్యక్తావ్యక్త స్వరూపం బయలుదేరింది.

అలాగే చూస్తూ నిల్చున్నాము. పశ్చిమంగ ప్రయాణించి అస్తమించబోతున్న భాను బింబంలో లీనమైపోయింది. నా నోటినుండి అప్రయత్నంగ,

మన్మనాభవ మద్భక్తో
మద్యాజీ మాం నమస్కురు!
మామే వైష్యసి సత్యంతే
ప్రతి జానే ప్రియోసిమే!!

భగవద్వాణి వెడలింది.

రాత్రి పదకొండు గంటలకు రాజమండ్రి మార్గం పట్టాము. మధ్యలో స్కూటరు ఆపి రోడ్డు ప్రక్కన కూర్చొని రఘు వెక్కి - వెక్కి ఏడవసాగాడు.

"అరే! ఏమయిండి రఘు ఎందుకి ఏడుపు" ఓదార్చబోయాను.

"వద్దు మాస్టారూ! నన్ను ఆపవద్దు! తృప్తిగా, తనివితీరా ఏడవనీయండి!" అన్నాడు రఘు.

నిజమే! సముద్ర గర్భంలోంచి బడబాగ్నిలో ఘర్షణ ఏర్పడినప్పుడు, కల్లోలితమై పెల్లుబికి తుఫాను వస్తుంది. తర్వాత కొంతకాలంలోనే సాగరంలో తిరిగి ప్రశాంతత ఏర్పడుతుంది. మానవ హృదయం కూడ అంతే! నవ్వు, ఏడుపు సుఖదుఃఖాల బహిర్ రూపాలు. వాటిని అణచటానికి ప్రయత్నిస్తే,



మానసిక చాంచల్యమేర్పడుతుంది.

ఏమాత్రం మాట్లాడకుండ రఘు ప్రక్కనే కూర్చున్నాను. నా చేతిని తన ఒళ్ళోకి లాక్కున్నాడు రఘు. రెండో చేత్తో నేనతని వీపు నిమిరాను.

"మీరు 'శబరి'గా ఊహించిన ముసలమ్మ నాకు దూరపు బంధువు కాదు, లేక 'అనాథ' కాదు మాస్టారూ! స్వయాన మా అమ్మ! లక్షల ఆస్తి ఉండి కూడ ఆమెను ఇంట్లో ఉంచి సేవ చేయలేకపోయాను" అన్నాడు.

నేనేమి మాట్లాడలేదు.

"నా భార్య చదువుకుంది. అన్ని విధాల ఉత్తమ ఇల్లాలు..... కాని పదేళ్ళ క్రిందట మా వివాహమయిన క్రొత్తలో అత్తా కోడళ్ళ మధ్య మాట పట్టింపు వచ్చింది. దానికి పెద్ద కారణమంటూ కూడ ఏమి లేదు. వెంటనే మా ఆవిడ వేరే కాపురం కోసం పట్టుబట్టింది. విచిత్రమేమిటంటే ఆ రోజుల్లోనే నాకు ఉద్యోగం వచ్చింది. కనుక ఇంటి నుండి తరలి వచ్చాం. అప్పటితో ఆ వ్యవహారం సమసిపోయిందనుకున్నాను. కాని అలా జరుగలేదు.

ఉద్యోగికి దూర భూమి లేదన్నట్లు ఊళ్ళ వెంట తిరగాల్సి వచ్చింది. ఇంటి దగ్గర వ్యవసాయం వగైరా మా అమ్మ చూస్తుండేది.

మేము శ్రీకాకుళంలో ఉన్నప్పుడు ఒకసారి మా అమ్మ వచ్చింది. కాని పెద్ద డిగ్రీలు సంపాయించిన నా భార్య లోపల కాలు పెట్టనీయలేదు. నాలోని నరనరాలు పౌరుషంతో బిగుసుకున్నాయి. కాని మా అమ్మ నా చేయి పట్టుకొని ఇంటి బయటికి నడిచింది.

"చూడు రఘు! నా జీవితంలో చివరి మలుపులో ఉన్నాను. నా కారణంగ నీ కాపురంలో కలతలు రానీయవద్దు. నా కోడలుది మంచి హృదయం. కాని పట్టింపు గల మనిషి. కారణాలు ఏమయినప్పటికి నా పట్ల ఆమెకు ఏవగింపు కలిగింది. నేను కూడ కొంతవరకు కారణం కావచ్చు! నా వలన మీ కాపురంలో చిచ్చు రగులకూడదు..... పంతాలు, పట్టింపులకుపోతే చెడేది నీ కాపురం అనే విషయం మరువకు.... అప్పుడు సమాజం నిన్ను నవ్వులపాలు చేస్తుంది. అమ్మాయిని ఏదైనా అన్నావంటే, ఏదో ఒక అఘాయిత్యానికి పాల్పడవచ్చు! ఎన్నటికి తొందర పడకు.... వస్తాను బాబు!" అంటూ నా కళ్ళ వెంట కారుతున్న నీళ్ళు తుడిచి వెను తిరిగింది. నా మాతృమూర్తికి నా ఇంట్లో కనీసం ఒక గ్లాసెడు మంచి నీళ్ళు ఇవ్వలేకపోయాను.

తర్వాత అప్పుడప్పుడూ మా స్వగ్రామం వెళుతుండేవాడిని. మా అమ్మ ముఖంలో ఏ విధమైన అసంతృప్తి కానవచ్చేదికాదు. ప్రశాంతంగ ఉండేది. నే నెప్పుడయినా మా ఆవిడ ప్రవర్తించిన తీరు ప్రస్తావించినా, మా అమ్మ మాట మార్చి నా మనసులోని బాధను దూరం చేసేది.

సుమారు ఇరవై లక్షల రూపాయిల ఆస్తికి వారసుడ్ని. నాలుగు సంవత్సరాల నాడు ఆస్తి వివరాలు. బ్యాంక్ బ్యాలెన్స్ అన్నీ నాకప్పగించి,

"నువ్వు ఏడాద బిడ్డగ ఉన్నప్పుడు మీ నాయన కాలం చేశాడు. నా బాధ్యత చాతనయినంతవరకు తీర్చాను..... పెద్దదాన్నవుతున్నాను నాయనా! ఏ క్షణం ఎలా ఉంటుందో..... నాలుగు జిల్లాల దూరంలో ఉంటున్నావు..... అక్కడ దగ్గరలో ఏదైనా ఆశ్రమం ఉంటే చూడు!" అంది నిర్లిప్తంగ.

"నా భార్య కాదంటే, తనే వేరే ఇంట్లో ఉంటుంది. నువ్వు నాతో పాటే ఉండమ్మా!" అన్నాను నేను.

"అంతమాట అనవద్దు నాయనా! ఒక చెట్టు మోడు బారిందని, పుష్ప - ఫలములతో అలరారే మరొక పచ్చని చెట్టును నరకటానికి ప్రయత్నించకూడదు. ఈ మానసిక ఘర్షణలతో నీ మనసు పాడు చేసుకోవద్దు..... ఒక్కగా ఒక్క బిడ్డవు. నువ్వు పచ్చగా ఉండటమే నాకు కావలసింది. ఈ సూట్‌కేస్‌లో నా నగలన్నీ భద్రపరచాను. అమ్మాయికి ఇవ్వు!" అంటూ ఒక వంద సవర్సుల బంగారం ఇచ్చింది.

ఆ రాత్రికే రాజమండ్రి చేరాను. తెల్లవార్లూ మా ఆవిడకు నగలు అలంకరించుకోవడంతోనే సరిపోయింది. లక్షా అరవై వేల రూపాయిల బ్యాలెన్సు కల బ్యాంక్ పాస్ బుక్ ఇచ్చాను. పొలం కౌలు కిచ్చామన్న విషయం, దానిపై ఏడాదికి ఇరవై వేలు ఆదాయం వస్తుందని చెప్పాను.... చివరగా మా అమ్మ పెద్దదయిందని, ఇక్కడకు తీసుకు వస్తానన్నాను.... అంతే వెళ్ళి ముసుగుతన్ని పడుకుంది.

మా అమ్మను బలవంతాన ఇక్కడ తెచ్చిపెడితే, నా భార్య ఎప్పుడు ఏ అఘాయిత్యానికి పాల్పడుతుందోనని భయపడ్డాను. ఏదైనా జరగరానిది జరిగితే..... అప్పుడు బాధపడి చేయగలిగిందేమి లేదు. పిల్లలు అనాధలౌతారు. సమాజం దృష్టిలో కూడ నేను దోషిని కాక తప్పదు...... అందుకే అన్ని ఘర్షణలను దిగమింగాను. చివరకు మా అమ్మను ఈ ఆశ్రమంలో తెచ్చిపెట్టాను.

మా అమ్మ చదువుకోలేదు. కాని చదువుకున్న నా భార్య మనసుని చదవగల్గిన శక్తి నా మాతృమూర్తికుంది. విద్యావంతురాలనుకుంటున్న నా భార్య మా అమ్మ హృదయం తెలుసుకోలేక పోయింది.... నా జనని జ్ఞాపకార్థం మా గ్రామంలో హైస్కూలు భవనానికి లక్ష రూపాయలు విరాళం ఇద్దామనుకుంటున్నాను.

ఇక వెళ్దామా, మాష్టారూ చాల పొద్దు పోయింది!" అన్నాడు రఘు.

ఇల్లు చేరేసరికి తెల్లవారుఝామయింది. స్నానం, సంధ్యావందనం, దేవతార్చన కానిచ్చాను.

వసారాలో కూర్చున్నాను. మంచు తెరలను ఛేదించుకుంటూ హిరణ్యగర్భుడు పైకి వస్తున్నాడు.

మానవుడు జీవితంలో ఎన్నో ఘర్షణలకు లోనవుతాడు. విభిన్న వ్యతిరేక పరిస్థితుల్లో కూడ ఎవ్వరినీ నొప్పించక, అన్ని బాధల్ని దిగమ్రింగి ప్రశాంత జీవనం గడిపేవాడు మహర్షి. ఆ లక్షణాలన్నీ అన్ని విధాల జీర్ణించుకున్న రఘు తప్పకుండ 'మహర్షి' అనిపించింది. □

అవీ ఇవీ అన్నీ

శ్రీ జి. కె. రెడ్డికి శ్రీ రాజా–లక్ష్మీ అవార్డు

1986 సంవత్సరానికి శ్రీ రాజా – లక్ష్మీ ఫౌండేషన్ అవార్డును ప్రముఖ జర్నలిస్టు శ్రీ జి. కె. రెడ్డికి



ప్రకటించారు. ఈ అవార్డు క్రింద రు. 15 వేలు నగదు, ప్రశంసా పత్రం నవంబరు 19 న మద్రాసులో జరిగే ఒక ఉత్సవంలో బహూకరిస్తారు. శ్రీ జి. కె. రెడ్డి ప్రస్తుతం 'ది హిందూ' పత్రికకు న్యూఢిల్లీలో చీఫ్ రిప్రజంటేటివ్‌గా ఉన్నారు.

1923 సెప్టెంబరు 8న నెల్లూరు జిల్లాలోని కొత్తూరులో జన్మించిన శ్రీ రెడ్డి నెల్లూరు వి. ఆర్. కాలేజీ, అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో విద్య నభ్యసించారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆయనకు డి. లిట్ పట్టా ప్రదానం చేసింది.


విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్‌లో వరద బాధితుల సహాయార్థం నిధులని సమకూర్చటానికి రాష్ట్రంలో ఎక్కడైనా ఉచితంగా ఇంద్రజాల ప్రదర్శనలని ఇవ్వటానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆం.ప్ర. మాజిక్ అకాడెమీ అధ్యక్షుడు, భారత్ మాజిక్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి, బాలానందం మాజిక్ అండ్ హిప్నాటిజం స్కూల్ డైరెక్టర్ శ్రీ బి. వి. పట్టాభిరామ్ రాష్ట్రంలోని సాంస్కృతిక సంస్థల నిర్వాహకులకి విజ్ఞప్తి చేస్తున్నారు. తమ ప్రదర్శనల ద్వారా వచ్చిన మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి జమ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు సాంస్కృతిక కార్యక్రమాలని ఏర్పాటు చేస్తే తాము ఉచితంగా ప్రదర్శనలని ఇవ్వటానికి తమ సహచర ఇంద్రజాలికులతో సహా సిద్ధంగా ఉన్నామని పూర్తి వివరాలతో శ్రీ బి. వి. పట్టాభిరామ్, మెజీషియన్ అండ్ హిప్నాటిస్ట్, బి 2 ఎఫ్3, విజయనగర్ కాలనీ, హైదరాబాద్ – 500457 అనే చిరునామాని సంప్రదించవచ్చుని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. □

వ్యక్తిగతం



శ్రీమతి భానూ వైద్య ఇటీవల పూణేలో తీవ్రవాదుల తుపాకి గుళ్లకి బలైన జనరల్ అరుణ్ వైద్య సతీమణి. ఉన్నత విద్యావంతురాలైన ఈమె సోదరుడు శ్రీ ఆర్. డి. ప్రధాన్ కేంద్ర దేశీయాంగ శాఖలో కార్యదర్శిగా పని చేసి పదవీ విరమణ చేశారు. శ్రీమతి వైద్య అన్ని విధాలా భర్తకి చేదోడు వాదోడుగా ఉండే వారు. తీవ్రవాదుల తుపాకి కాల్పులలో ఈమె కూడా బాగా గాయపడ్డారు కాని ప్రాణాపాయంనించి బయటపడ్డారు. సైనికోద్యోగుల భార్యల సంఘం ద్వారా ఈమె జవాన్లకి, వారి కుటుంబాలకి ఎంతో సేవచేశారు. మిగతా జనరల్‌లలాగే శ్రీ వైద్యకికూడా పదవీ విరమణ తర్వాత తగిన పదవి చూపించి ఉంటే ఈ దారుణం జరిగి ఉండేది కాదని కొందరు అంటున్నారు. రాజకీయమైన విధాన నిర్ణయాలని అమలు జరపటంలో జనరల్ వైద్య క్రమశిక్షణగల సైనికునిగా తమ పాత్రని నిర్వహించారు. అదే ఆయన ప్రాణానికి ముప్పుతెచ్చింది. శ్రీమతి వైద్యకి తగిన పదవిని ఇవ్వటం ఒక విధంగా ప్రభుత్వం ఆయన ఋణం తీర్చుకున్నట్లే అవుతుంది..... □



లెబనాన్‌లో హామీ బందీలుగా ఉన్న అమెరికన్‌లలో ఒకరైన ఫాదర్ లారెన్స్ మార్టిన్ జెన్కో (51)ని ఇటీవల ఇస్లామిక్ జహాద్ విడుదల చేసింది. 1985 జనవరిలో షియా తెగకి చెందిన ముస్లిమ్ తీవ్ర వాద వర్గం వారు అపహరించుకు పోయారు. ఆయన గుండె జబ్బుతో బాధపడుతున్నారని, ఆరోగ్యం క్షీణిస్తున్నందువల్ల ఆయనని విడిచి పెడుతున్నామని వారు ప్రకటించారు. కాని ఆయన పరిస్థితి సాధారణంగానే ఉన్నది. బహుశ సిరియా అధ్యక్షుడు అసాద్ వొత్తిడివల్లనే అది జరిగి ఉండవచ్చు. గత సంవత్సరం మరో అమెరికన్ రెవరెండ్ బెంజమిన్ వెయిర్‌ని ఇస్లామిక్ జహాద్ విడుదల చేసింది. కాని అమెరికన్ దౌత్యవేత్త బక్లీని టునీషియాలోని పాలస్తీనా విమోచన సంస్థ కేంద్ర కార్యాలయంపై ఇజ్రాయిల్ విమానదాడికి ప్రతీకారంగా చంపి వేసినట్లు ప్రకటించింది కానీ అది ఇంకా ధృవీకరింప బడలేదు. ఏప్రిల్‌లో లిబియాపై అమెరికా దాడికి ప్రతీకారంగా మరో అమెరికన్ హామీబందీ పీటర్ కిల్‌బర్న్‌ని, ఇద్దరు బ్రిటన్‌లని చంపివేశారు. ఫాదర్ లారెన్స్ మార్టిన్ జెన్కోని 564 రోజుల నిర్బంధం తర్వాత విడుదల చేసారు... □

వారఫలం

12-9-1986 శుక్రవారం మొదలు 18-9-1986 గురువారం వరకు

★ **మేషం :** మీ ఎత్తులు సాగుటకు ఇంకా సమయం రాలేదు. భారీ వ్యాపారమందు అనుకూలం. విద్యావిషయంగా పెంపు. పత్రికా ప్రకటనదారులకు, గ్రంథ విక్రేతలకు, కళారంగానుభవం గలవారికి అనుకూలం. స్త్రీలకు : శుభ వ్యవహారాలు, పనుల హడావుడి, కొందరకు ఆరోగ్య లోపం.

★ **వృషభం :** కటుంబరీత్యా మీరు నిర్వహించవలసిన కార్యములందు అప్రమత్తత తగదు. అలా చేస్తే అనర్థదాయకం. కుటుంబ సభ్యుల వలన యిబ్బందిపడగలరు. సుఖశాంతులు లోపించవచ్చు. గమనించాలి. ఏ విధంగానైన నాల్గు రూకలు ఆర్జించే పద్ధతి చూడండి. స్త్రీలకు : లావాదేవీలందు మేలు. ఉద్యోగమందు పెంపు, సుఖానందం.

★ **మిథునం :** ఆస్తి అంతో యింతో కొంటారు. స్థిరాస్థియందు పెంపు చేకూరుతుంది. ఉద్యోగ యత్నాలు సానుకూలం కాగలవు. రాజకీయంగా ఎలాంటి పెంపులేదు. ముందుగా గ్రహిస్తే మంచిదేగా! ఈ వారంలో బంధువుల సందడి. స్త్రీలకు : నూత్న విధాన ఆదాయం, ఆనందం.

★ **కర్కాటకం :** సంఘం నుండి తీవ్రమైన ప్రతికూలత సంభవం కొందరకు. కొందరకు డబ్బు ఖర్చు అధికం. బంధువుల నుండి కొన్ని చిక్కులు. 'కోర్టు' వ్యవహారాలలో లేనిపోని యిబ్బందు లుంటాయి. మిత్రుల నుండి ఏదో మేలు జరుగుతుంది. స్త్రీలకు : వృత్తి పెంపు, ధనాదాయం, ప్రయాణ లాభం.

★ **సింహం :** దూర ప్రాంతాలకు కొందరు ప్రయాణించి లాభాలు పొందుతారు. కొందరు ఈ రాశి జాతకులకు ఉద్యోగరీత్యా యిబ్బంది కలుగవచ్చు. ఆరోగ్యమందు అంతరాయాలు, వైద్యాలయాల చుట్టు తిరగటం. కొందరు 'కోర్టు'లకు ప్రదక్షిణించాలి. ఇలాంటి విషయాలు ముందుగా తెలిసికొనటం మేలేగా! స్త్రీలకు : నూత్న రీత్యా ఆదాయం. ఉద్యోగమందు పెంపు, ఒకవేళ 'ప్రమోషన్' రావచ్చు.

★ **కన్య :** అన్నివిధాలా మేలైన వారం. ఏమిటి దీని అర్థం? డబ్బు అందుతుంది. సుఖశాంతు లుంటాయి. ఆయా వ్యవస్థలలో పెట్టిన డబ్బురీత్యా ఆదాయం; అభిమానుల ఆదరణ, వ్యాపార లాభం, సుఖశాంతులు, శనిగ్రహాశిస్సుల వలన, నల్లని వస్తు విక్రేతలకు లాభం. ఇంట శుభ ప్రస్తావనలు, స్త్రీలకు : చేసే యత్నం సానుకూలం. ప్రయాణానుకూలం. విద్యా విషయంలో పెంపు 'సీట్లు' కొందరకు ఆశించినరీతి లభిస్తాయి.

★ **తుల :** ఇంట జరుగుతుందనుకొన్న శుభం జరుగుటకు అవకాశంలేదు. వ్యవహారరీత్యా అనుకూలంగాదు. భారీ వ్యాపారంలో యిబ్బంది లుంటాయి. అనుభవంతో ఎంత ప్రాకులాడినా ఒకానొక విషయంలో మీ ఆటలు సాగవు. స్త్రీలకు : వారాంతం శుభం. స్వల్పాదాయం, ఆనందం.

★ **వృశ్చికం :** శుభకార్యాలు వాయిదా పడుతాయి.కాలం కలసి రాలేదు. వారఫలం అనుకూలంగాదు. రాశియందు స్థితుడైన 'శని' బాగా పట్టి చూస్తున్నాడు. బాగా యిబ్బందికరమైన రోజులు. అధిక శ్రమ, వ్యయం, ముందుగా తెలిసికొనుటకే వారఫలం చూడాలి. స్త్రీలకు : ఉద్యోగరీత్యా శ్రమ. ఆదాయమందు లోపం. చాలదా!

★ **ధనుస్సు :** ఆదాయమున్నది. అంతకు అంత ఖర్చున్నది. అప్రయత్నాదాయమున్నది. నలుగురిలో ప్రతిష్ఠకు అవకాశం, ఇంటికి వచ్చే వారి సందడి అధికం. వారి కొరకై శ్రమించాలి. మరి, ఏదో ఉన్నప్పుడే గదా! బంధుమిత్రవర్గ సందడి. స్త్రీలకు : కళారంగాన ప్రతిభా వికాసం. ధనాదాయం, వృత్తిరీత్యా మేలు.

★ **మకరం :** దూర దేశాలకు పోవాలని కొందరి యత్నం. కొందరు విదేశ ప్రయాణాలకు సిద్ధమవుతారు. 'శని' గ్రహ ప్రభావితులు ఈ రాశివారు, వ్యాపారం చేసేలాగైతే అనుకూలం. ఉద్యోగ యత్నాలు సుముఖంగా నెరవేరతాయి. స్త్రీలకు : నగలు తయారు చేయించుకొనుటకై కొందరి యత్నం. శుభకార్య హడావుడి కొందరకు.

★ **కుంభం :** నూతన వ్యక్తుల పరిచయం లాభదాయకం. వ్యాపార సంబంధంగా మేలున్నది. క్రొత్త వ్యవహారాలు తటస్థించటం, అందు మూలాన లాభించటం, అధిక వ్యయం ఏర్పడే పరిస్థితులుంటటం వార విశేషం. ముందుగా తెలిసికొంటే మేలేగా! స్త్రీలకు : ఆదరణ, అనుకూలం, ఆదాయం, ఆనందం.

★ **మీనం :** ఆదాయంగల వారం. నూతనోత్సాహం వెల్లివిరుస్తుంది. సుఖశాంతులుంటాయి. ఉద్యోగమందు పై అంతస్తుకు పోయే మార్గమున్నది. ఒకానొకతగాదా విషయంలో ఎంత పోరినా మీకే అపకారం జరుగుతుంది. గ్రహించండి. స్త్రీలకు : నూతనోద్యోగావకాశాలు కొందరకు, గృహ మార్పు కొందరకు చెప్పదగిన వారం. గ్రహస్థారుగా!

- విద్వాన్ కోట సత్య రంగయ్య శాస్త్రి


సర్ఫ్ కొనడంలో మరింత వివేకం ఉంది
"తెలిసే చెప్తున్నా. సర్ఫ్ కొనడంలో ఉన్నంత వివేకం మరి దేనిలోనూ లేదు. దీని పవర్ ప్యాక్డ్ ఫార్ములా సామాన్యం కాదు— ఉప్పొంగే శక్తి! మీ డబ్బుకి మించిన విలువ ఇస్తుంది!"
డబ్బుకి మించిన విలువా? అసలే సర్ఫ్ ఖరీదైనది కూడా కదా?
"చూడండి! దీని వల్ల ఎంత ఎక్కువ ప్రయోజనమో గ్రహించారా మీరు? కేవలం సర్ఫ్ మాత్రమే నా బట్టల్ని అతి తెల్లగా ఉతుకుతుంది, పైగా వాటిని సంరక్షిస్తుంది. అంచేత అవి కొత్త వాటిలానే కనిపిస్తాంటాయి. అంటే ఎప్పటికప్పుడు అదా— లెక్క కట్టి చూసుకోండి. సర్ఫ్. డబ్బుకి మించిన విలువ ఇస్తుందని అందుకే అన్నాను నేను".
సరే లలితగారూ, కాని అందుకు సర్ఫ్‌లో ఉన్నది ఏమిటి?
"ఎంతో ఉంది! ఒక కిలో మామూలు రకం పొడరు ఎంత ఉంటుందో, అంత పొడరు ½ కిలో సర్ఫ్ ప్యాకెట్‌లో ఉంటుంది. అంటే ఒక కిలో మామూలు రకం పొడరు ఉతికేటన్ని బట్టల్ని అర కిలో సర్ఫ్ ఉతుకుతుందన్నమాట. చూశారా, సర్ఫ్ నుంచి మీరు ఎంత విలువ పొందుతున్నారో?"
ఒక కిలో మామూలు రకం పొడరు
½ కిలో సర్ఫ్
అంటే, ఒక విధంగా, సర్ఫ్ తన ధర తిరిగి చెల్లిస్తుందన్నమాట!
"ఒక విధంగా ఏమిటి, ఎన్నో విధాలుగా! మనకు లాభమే లాభం. చౌక రకంవి కొనడంలోనూ మంచి నాణ్యమైనది కొనడంలోనూ ఎంతో తేడా ఉంది. అందుకే అంటాన్నేను, సర్ఫ్ కొనడంలో మరింత వివేకం ఉందని."
POWER PACKED
Surf
హిందూస్థాన్ లివర్ వారి విశిష్ట ఉత్పత్తులు
INTAS SU 351 2720 TL

హైదరాబాద్ నోట్‌బుక్

పత్రికా రచయితలకు సన్మానం :

ఆంధ్రపితామహ శ్రీ మాడపాటి హనుమంతరావు గారు ఆంధ్ర వైతాళికులలో ఒకరు. ఆయన వివిధ రంగాలలో సేవ చేసి తెలుగు వారిని మేల్కొల్పిన వారు. ఆయనతో పాటు పని చేసిన వారు పలువురు ఉన్నారు. హనుమంతరావు శతజయంత్యుత్సవ సంఘం హనుమంతరావుగారి వివిధ 'సేవలను, ప్రతిభను ప్రజలకు వివరించే వివిధ కార్యక్రమాలను ఈ సంవత్సరమంతా నిర్వహిస్తున్నది. ఆ కార్యక్రమంలో భాగంగా హనుమంతరావు గారితో కలిసి పని చేసిన పత్రికా రచయితలను ఆగస్టు 14వ తేదీ సాయంకాలం శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో సన్మానించింది. సన్మానితులు శ్రీయుతులు సి. ఎస్. నాయుడు, తిరుమల రామచంద్ర, రాంభట్ల కృష్ణమూర్తి, సిహెచ్. ఆచార్య, వి. హెచ్. దేశాయి, బి. నాగేశ్వరరావు. శ్రీ సి. ఎస్. నాయుడు గొప్పవీరుడు. పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో నిరంకుశ పరిపాలనలో సాగిన అకృత్యాలను, ఘోరాలను బయట పత్రికలకు పంపిన వారి పేరు బయటికి పొక్కకుండా పంపేవారు. వార్తలను సేకరించడంలోను, పత్రికలకు అందజేయడంలోను ఎన్నో ప్రమాదాలకు గురి అయ్యారు. రెండు మూడు సార్లు దుండగులు ఈయనను చంపడానికి కూడ ప్రయత్నించారు. చావబాదారు. అయినా ఈయన జంకలేదు. తెలంగాణా నుంచి వెలువడిన తొలి తెలుగు పత్రికలు నీలగిరి, తెలుగు పత్రికలకు వార్తలు పంపడంతో ఈయన పత్రికారచనా జీవితం ప్రారంభమయింది. గొల్కొండ పత్రిక, హైదరాబాద్ బులెటిన్, బోంబే క్రానికల్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ట్రిబ్యూన్, డెయిలీ న్యూస్, తెలంగాణ పత్రికలలో పెక్కు హోదాలలో పని చేశారు. మాడపాటి వారి మార్గదర్శకత్వంలో గ్రంథాలయోద్యమంలోను, ఆంధ్ర మహాసభలలోను పాల్గొన్నారు. 1930 నుంచి అన్ని ఆంధ్ర మహాసభలలోను పాల్గొని వార్తా విశేషాలను పత్రికలకు అందజేశారు. హైదరాబాద్ రాష్ట్రంలోని పలువురు ప్రముఖ ప్రజా నాయకులతో ఈయనకు సంబంధం వుండేది. ఈయన కొంత కాలం సికిందరాబాద్ పురపాలక సంఘం సభ్యులుగా వున్నారు. ఆ హోదాలో పౌరసమస్యలపై హనుమంతరావుగారితో చర్చలు జరిపేవారు. వయస్సు 78 సంవత్సరాలు. శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి పట్టాలు పొందకపోయినా, తెలుగు, సంస్కృతం, ఇంగ్లీషు భాషలలో పాండిత్యం సంపాదించిన ప్రతిభాశాలి. ఉర్దూ, ఫారసీలలోను ఈయనకు మంచి ప్రవేశం వుంది. తెలంగాణాలో వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్నారు. 1943 లో శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయానికి సహాయ కార్యదర్శిగా ఎన్నిక కావడంతో ఈయనకు మాడపాటి వారితో సన్నిహితంగా పని చేసే భాగ్యం కలిగింది. మాడపాటి వారి సలహాతో ఆంధ్ర మహాసభ కార్యకర్తగా పని చేసి, హైదరాబాద్ రాష్ట్రంలో ఆంధ్రోద్యమ వ్యాప్తికి కృషి చేశారు. ఆంధ్ర సారస్వత స్థాపనకు తోడ్పడ్డారు. వేమనాంధ్ర భాషానిలయం, తదితర గ్రంథాలయాల అభివృద్ధికి తోడ్పడ్డారు. పత్రికా రచయితగా ఈయన జీవితం మీజాన్ దినపత్రికతో ప్రారంభమయింది. పిదప తెలుగుదేశం సందేశం, ప్రజాశక్తి, విశాలాంధ్ర, ఈనాడు వంటి ప్రసిద్ధ పత్రికలలో పని చేసి వాటిని ప్రజారంజకం చేయడంలో ప్రముఖ పాత్ర వహించారు. రాంభట్ల తెలుగులో తొలి రాజకీయ వ్యంగ్య చిత్రకారులు కావడం ఈయన కీర్తి కిరీటానికి మరో కలికితురాయి. అడివి బాపిరాజు గారితో పాటు శ్రీలంకకు వెళ్లి సిగిరియా చిత్రాలను నకలు చేసుకొని వచ్చిన వారిలో ఈయన ఒకరు. వామపక్ష రాజకీయాలను అభిమానించే ఈయన అనేక అంశాలపై సాధికారంగా ప్రసంగించగల మంచి వక్త. రష్యా మొదలైన విదేశాలలో పర్యటించారు. సి. హెచ్. ఆచార్యగా ప్రసిద్ధులైన శ్రీ ముదుంబై చెల్లపిళ్ల ఆచార్యులు హైదరాబాద్ రాష్ట్ర స్వాతంత్ర్యోద్యమంలోను, గ్రంథాలయోద్యమంలోను పాల్గొన్న ఆదర్శవాది. 1946 లో మాడపాటి వారి షష్టిపూర్త్యుత్సవంలో కవితాహారం సమర్పించి ప్రశంసలు పొందారు. తెలంగాణా ఆంధ్ర విద్యార్థి సంఘం పక్షాన ఆయనకు సన్మాన పత్రం సమర్పించారు. ఈ విధంగా మాడపాటి వారికి సన్నిహితులై ఆయన స్థాపించిన పరోపకారిణీ బాలికా పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. బాలసరస్వతీ గ్రంథాలయం కార్యదర్శిగా, శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం, వేమనాంధ్ర భాషానిలయం కార్యవర్గ సభ్యులుగా గ్రంథాలయోద్యమ వికాసానికి తోడ్పడ్డారు. ఈయన 1946లో మాడపాటి వారి సలహాపై తెలంగాణా పత్రికలో చేరడం ద్వారా పత్రికా ప్రపంచంలో ప్రవేశించారు. సురవరం ప్రతాపరెడ్డిగారి గోల్కొండ పత్రికలో ఇరవైయేళ్లు, ఆంధ్రభూమిలో దాదాపు ఇరవైయేళ్లు పని చేశారు. ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభలలోను కొంత కాలం పని చేశారు. హైదరాబాద్ వీక్లీ, నవ్యాంధ్ర, తెలుగువాణి, బాలబంధు, జనత పత్రికలకు సంపాదకత్వం వహించారు. శ్రీ ఆచార్య జ్యోతిశ్శాస్త్రంలోను సిద్ధహస్తులు. శ్రీ వి. హెచ్. దేశాయి పూర్తి పేరు వెంకట్‌రావ్ హనుమంత్‌రావ్ దేశాయి. ఈయన స్వాతంత్ర్య సమరయోధుడు. పత్రికా రచయిత, సంఘ సేవకుడు. గ్రంథకర్త. స్వామి రామానందతీర్థ నాయకత్వంలో హైదరాబాద్ రాష్ట్ర స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని కారాగారశిక్ష అనుభవించారు. జెయిలులో వున్నప్పుడు డెమోక్రాట్ అనే వ్రాత పత్రిక నడిపారు. గ్రంథాలయోద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. బ్లిట్జ్, ది పీపుల్స్ జర్నల్, ది ఫోరమ్ పత్రికలకు ప్రత్యేక విలేకరిగా, స్వామి రామానందతీర్థ సంపాదకత్వంలో వెలువడిన ది విజన్ అంగ్లవారపత్రిక సహాయ సంపాదకుడుగా, ఆంధ్ర కో అపరేటివ్ పత్రిక సంపాదకుడుగా, కేంద్ర సహకార యూనియన్ ప్రజాసంబంధాధికారిగా, వివిధ ప్రత్యేక సంచికల

ఆంధ్రపితామహ మాడపాటి హనుమంతరావు శతజయంతి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా నగరంలోని కొందరు ప్రముఖ పత్రికా రచయితలను రాష్ట్ర విధానసభ స్పీకరు శ్రీ జి. నారాయణరావు ఆగస్టు 14న సన్మానించినప్పటి చిత్రం. ఎడమనుంచి కుడికి– శ్రీయుతులు ఎం. ఎల్. నరసింహారావు (శతజయంత్యుత్సవ సంఘ కార్యదర్శి), అవ్వా సత్యనారాయణరావు (ఉత్సవ సంఘాధ్యక్షులు), సి. హెచ్. ఆచార్య, రాంభట్ల కృష్ణమూర్తి, పొత్తూరి వేంకటేశ్వరరావు, బి. నాగేశ్వరరావు, జి. నారాయణరావు (స్పీకరు), తిరుమల రామచంద్ర, సి. ఎస్. నాయుడు, అక్కిరాజు జనార్దనరావు (ఉత్సవ సంఘ సహాయ కార్యదర్శి).



సంపాదకులుగా వున్నారు. కర్ణాటక సాహిత్యమందిర్ కార్యదర్శిగా, సాహిత్య నికేతన్, నాట్యకళా నికేతన్ ఉపాధ్యక్షుడుగా ఉన్నారు. ప్రస్తుతం భారతీయ విద్యాభవన్ వారి కాలేజ్ ఆఫ్ కమ్యూనికేషన్ అండ్ మేనేజ్‌మెంట్‌కు ప్రిన్సిపాలుగా వున్నారు. అఖిల భారత స్వాతంత్ర్య సమరయోధుల సంఘం కార్యవర్గ సభ్యులు. శ్రీ బి. నాగేశ్వరరావు హైదరాబాద్ నగరంలోని ప్రముఖ పత్రికా రచయిత. ఈయన మార్గదర్శకత్వంతో ఎందరో పత్రికా రచయితలుగా పేరు పొందారు. వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులుగా పాత్రికేయుల ఉద్యమానికి కొత్త రూపును, ఊపును ఇచ్చి, వారి హక్కుల సాధనకు పోరాడుతున్న కార్యదక్షులు. విద్యార్థి దశనుంచే గ్రంథాలయోద్యమం, గాంధీజీ నిర్మాణ కార్యక్రమం మున్నగు వానిలో పాల్గొన్నారు. విద్యార్థి నాయకులుగా జాతీయోద్యమంలో పాల్గొన్న ఫలితంగా పాఠశాల నుంచి బహిష్కృతులయ్యారు. ఈయనకు ఆంధ్రాంగ్లాలలో సమాన ప్రతిభ వుంది. బండారు చంద్రమౌళీశ్వరరావు గారి

ప్రగతి వార పత్రికతో ప్రారంభమైన ఈయన పాత్రికేయ జీవితం మహోజ్జ్వలంగా కొనసాగుతున్నది. ఈయన తెలుగుదేశం, హైదరాబాద్ బులెటిన్, ఆంధ్ర జనత, డెక్కన్ క్రానికల్, ఆంధ్రపత్రిక మున్నగు ప్రముఖ పత్రికలలో పని చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం పౌర సంబంధాధికారిగా కొంత కాలం వున్నారు. జర్నలిజంలో అధ్యాపకత్వాన్ని చేపట్టారు. మాడపాటివారు అభిమానించిన ప్రముఖ పత్రికా రచయితలలో ఈయన ఒకరు. శ్రీ తిరుమల రామచంద్ర స్వాతంత్ర సమరయోధులు, ఐదు దశాబ్దాలుగా పత్రికా రచనారంగంలో వున్నవారు. ఈ సన్మాన సభకు ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ పొత్తూరి వేంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ విధాన సభ స్పీకరు శ్రీ జి. నారాయణరావు ముఖ్య అతిథిగా విచ్చేసి, పత్రికా రచయితలకు కాశ్మీర్ శాలువలు కప్పి, మెమెంటోలు బహూకరించి సన్మానించారు. ప్రారంభంలో మాడపాటి వారి శత జయంత్యుత్సవ సంఘం కార్యదర్శి, శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు స్వాగతం చెప్పారు. అధ్యక్షులు శ్రీ పొత్తూరి వేంకటేశ్వరరావు ప్రసంగిస్తూ ఉత్సవ సంఘం ఈ సత్కార్యం చేస్తున్నందుకు ప్రశంసించారు. భాషా నిలయం అధ్యక్షులు శ్రీ అవ్వా సత్యనారాయణరావు ఉత్సవ సంఘం ఈ ఏడాది పొడువునా నిర్వహించిన, నిర్వహించ దలచిన కార్యక్రమాలు వివరించారు. సహాయ కార్యదర్శి శ్రీ అక్కిరాజు జనార్దనరావు సన్మానితులను గురించిన ప్రశస్తి పత్రాలు చదివారు. శ్రీ అవ్వా సత్యనారాయణరావు శ్రీ వేంకటేశ్వరరావును, స్పీకర్ శ్రీ నారాయణరావును శాలువలతో సత్కరించారు. సన్మానానంతరం శ్రీ నారాయణరావు ప్రసంగిస్తూ, ప్రజలకు వివిధ విషయాలు తెలియజేయడంలో, ప్రజాస్వామ్య ప్రభుత్వ లక్ష్యాలను, కార్యక్రమాలను విశదీకరించడంలో పత్రికా రచయితల బాధ్యత విశిష్టమైన దన్నారు. ఉదాహరణకు ప్రస్తుత సమస్య అయిన రిజర్వేషన్ల హెచ్చింపులోని ఔచిత్యాన్ని పత్రికా రచయితలు ప్రజలకు వివరించాలని కోరారు. ప త్రికా రచయితలపై దౌర్జన్యాలను నిరసించారు. అక్కిరాజు జనార్దనరావు వందన సమర్పణతో సభ సమాప్తమైంది.

ఉపశ్రుతి:–

ఒక సభలో కొందరు ప్రముఖులు కలుసుకొన్నారు. అన్నా, తెలీకడుగుతాను, పత్రికల వారంటే ఏమిటి? పత్రికలలో పని చేసేవారా, పత్రికల యజమానులా?– అనడిగారు కాళోజీ కవి. రెండూ కాదు. పత్రి అంటే జ్ఞానపత్రి– (గంజాయి). అది కలవారు పత్రి కలవారు– అన్నారు శ్రీ రాంభట్ల. స్వామి, పత్రికలవారు బీర్బలులు శ్వేతాశ్వారూఢులు మాత్రమే అనుకున్నాను. జ్ఞానపత్రికా ప్రియులు కూడానా? అని జిజ్ఞాసించారు ఇంకొకరు. భ్రష్టస్యకావాగతిః– అన్నారు మిత్రులు శ్రీ ఆంజనేయశాస్త్రి.

– తిరుమల రామచంద్ర

నగ్నసత్యం


నాకు నీకు తెలియనిది
మనలో లేనిది
ఎవరు సృష్టించినా
పచ్చి అబద్ధమే అవుతుంది
ఎందరికో మనస్తాపాన్ని కలిగిస్తుంది?

నీకు తెలిసింది
నీలోనే వుంటుంది
కాని నీకు తెలియకుండా మరొకరి వూహల్ని చేరితే
వింత వదంతిగా మారుతుంది
వేడి నిట్టూర్పులు – సృష్టిస్తుంది!

నువ్వు నేర్చుకుంది
నీకే మిగులుతుంది
కాని నువ్వు వివరంగా మరొకరికి భోదిస్తే
మనోహరమైన విజ్ఞానంగా మారుతుంది
మరెందరికో జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది!?

నాకు నీకు తెలిసింది
మంచైనా చెడైనా
గుండె నిబ్బరంతో బట్టబయలు చేసినప్పుడే
మానవత్వానికి విలువ వుంటుంది
నగ్నసత్యం కలకాలం వర్ధిల్ల గలుగుతుంది???

- డా. గంధం సాయి రమేష్



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna; Phones :- Business : 61247, 61248, Editorial: 75667

సరికొత్త బొమ్మల సీరియల్!



మొదటి సంవత్సరాంతానికే 25% డివిడెండ్ ఇస్తున్న కంపెనీ

త్వరలో 6,00,000 ఈక్విటీ షేర్లు పబ్లిక్‌కు విడుదల

షేర్లలో లక్ష రూపాయల పెట్టుబడి మూడేళ్ళకే ఆరు లక్షలు కావడం ఆశ్చర్యం కదూ!

భారత దేశంలో అధిక లాభాలనార్జిస్తున్న 10 పెద్ద కంపెనీల షేర్లలో పెట్టిన పెట్టుబడి మూడేళ్ళకే ఆరురెట్లు పెరగడం ఆశ్చర్యంకాదు.

అంత పెరుగుదల ఉన్న ఈ క్రింది 10 పెద్ద కంపెనీలలో పెట్టుబడి పెడుతూ సరికొత్త **"పోలిక్"** ఇన్వెస్ట్‌మెంట్ కాన్సెప్ట్ సీక్వెన్షియల్ ఫ్లో ఆఫ్ రిటర్న్స్ అనే ఇన్వెస్ట్‌మెంట్ పద్ధతి ద్వారా అంతకుమించిన లాభాలనార్జించటానికి అవకాశమున్న కంపెనీ మేకా ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్.

మేకాఇన్వెస్ట్‌మెంట్స్ షేర్లు కొనడంతో మీరుపెట్టే ప్రతి రు॥ 10 పెట్టుబడిద్వారా 10 పెద్ద కంపెనీలలోని షేరు హోల్డర్లు పొందే ప్రతి లాభాన్ని మీరూ పొందగలరు. షేర్ మార్కెట్ లో ఎంతో ప్రఖ్యాతి గడించిన శ్రీ మేకా బాపిరాజుగారు, వారి మేకా ఇన్వెస్ట్‌మెంట్స్ కంపెనీ షేర్లు ఇవ్వడంద్వారా ఈ అవకాశాన్ని మీకందరికీ కలిగిస్తున్నారు.

గత మూడు సం॥లలో ఈ పది కంపెనీల పెరుగుదలను ఈక్రింది పట్టిక ద్వారా గమనించండి

STATEMENT SHOWING THE APPRECIATION BETWEEN THE PERIOD 1983 & 1986.

	Name of the Company	Number of Shares	Price 1983	Total Cost	Number of Shares	Price as on 20 6 86	Market Value	Appreciation in 3 years	% of Appreciation for 3 years	%appreciation per annum
1	Asian Paints	100	30	3000	160 (3 5)	253	40 480	37,480	1 249	416
2	Bajaj Auto	10	770	7700	20 (1 1)	3200	64 000	56,300	731	243
3	Colgate	100	83	8300	200 (1 1)	270	54 000	45 700	550	183
4	Food Specialities	100	54	5400	100	309	30 900	25 500	472	157
5	Spic	100	15	1500	200 (1 1)	85	17 000	15,500	1 033	344
6	Hind Cocao	100	29	2900	140 (2 5)	154	21 560	18,660	643	214
7	G S F C	10	423	4230	125 (1 4)	175	21 875	17 645	417	139
8	Reliance	100	100	10000	100	356	35 600	25 600	256	85
9	L & T	100	50	5000	160 (3 5)	135	21 600	16 600	332	110
10	Tata Steel	10	260	2600	10	1445	14 450	11 850	456	152

మేకా ఇన్వెస్ట్‌మెంట్స్ కంపెనీ ప్రత్యేకతలు:

1. 25% డివిడెండ్లను మొదటి సంవత్సరాంతానికే షేరుహోల్డర్లకు పంచుతున్న కంపెనీ.
2. భారతదేశంలో మొట్ట మొదటిసారిగా కార్పొరేట్ రంగంలోనికి ప్రవేశిస్తూ అండర్ రైటర్స్ లేకుండా పెట్టుబడి మార్కెట్‌కు వస్తున్న కంపెనీ.
3. [illegible]ందికిపైగా కన్సల్టెంట్స్‌ను ప్రోత్సహించి వారి పూర్తి సహకారంతో వస్తున్న కంపెనీ.

అప్లికేషన్ల కొరకు మరియు ఇతర వివరములకు:

మేకా ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: యెర్నేని మ్యాన్షన్, గాంధీనగర్, విజయవాడ-520 003, ఫోన్: 77514

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: "ట్రస్ట్ హౌస్," రోడ్ నెం. 11, బంజారా హిల్స్, హైదరాబాదు-500 034, ఫోన్ · 221376.

MEKA PUBS

Regd. No. H/KI-41 ANDHRA SACHITRA VARA PATRIKA
12-18, September, '86

